జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | శుక్రవారం 30 మే 2025 | సంపుటి : 15 | సంచిక : 260 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




# కడప.. టీడీపీ అడ్డా

## ఒక్కో ఇటుక పేరుస్తూ రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం

- కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేవుని గడపలో తొలి మహానాడు సూపర్ హిట్ అయింది
- అది నిరూపించేందుకే ఇక్కడ మహానాడు నిర్వహించాం
- రాయలసీమ అభివృద్ధికీ బ్లూప్రింట్
- మనం కలిసికట్టుగా ఉంటే వైకాపా అడ్రస్ గల్లంతు
- పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చడం నా జీవిత ఆశయం
- సంపద సృష్టించడం తెలిసిన పార్టీ తెలుగుదేశం పార్టీ.

తెదేపా అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు

3




## బంగ్లాదేశ్‌లో ఎన్నికలు?

- డిసెంబర్ కల్లా దేశంలో ఎన్నికలు నిర్వహించాలని పలు పార్టీలు డిమాండ్
- ముహమ్మద్ యూనస్ సారథ్యంలోని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వంపై స్థానికంగా ఒత్తిడి



## మోదీ జీ.. ఎవరి సత్తా ఏంటో ఎన్నికల్లో చూస్కుందాం

- రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఎవరి పక్షాన ఉన్నారో అనేది తెలుస్తుందని మోదీకి సవాల్
- పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ



## బెంగాల్‌లో నిర్మమత సర్కార్

- మోదీ మండిపాటు
- ప్రస్తుతం రాష్ట్రం వరుస సంక్షోభాలతో సతమతమవుతోంది
- ముర్షిదాబాద్, మాల్దాలో చోటుచేసుకున్న ఘర్షణలు ఆమె ప్రభుత్వ క్రూరత్వం, ఉదాసీనతకు నిదర్శనం

### పౌరుషాల గడ్డపై పసుపు జెండా

# రెపరెపలాడుతోంది

- దేవుని కడపలో మహానాడు నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నా
- 2024లో మాస్ విక్టరీ మనందరం చూశాం
- 94 శాతం స్ట్రైక్ రేట్‌తో చరిత్రను తిరగరాశాం
- ఇది తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నాటు దెబ్బ.
- తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్



**కడప**

దేవుని కడపలో మహానాడు నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నానని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ అన్నారు. మహానాడు బహిరంగ సభలో తన ప్రసంగంతో పార్టీ శ్రేణుల్లో ఉత్తేజం నింపారు. "తిరుమల తొలి గడప.. దేవుని కడప. దేవుని కడప, ఒంటిమిట్ట, అమీన్‌పీర్ దర్గా ఉన్న - మిగతా3లో

## గ్రేడ్ 2 మున్సిపాలిటీలుగా గిద్దలూరు, ఎర్రగుంట్ల



- నరసరావుపేట, ఎమ్మిగనూరు మున్సిపాలిటీలను గ్రేడ్ 1 మున్సిపాలిటీలు
- రాష్ట్రంలో పలు నగర పంచాయతీలు, మున్సిపాలిటీల స్థాయిని పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

## రేషన్ డీలర్లూ.. నమ్మకాన్ని నిలబెట్టండి

- జూన్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ
- కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలి: డీలర్లకు మంత్రి నాదెండ్ల సూచన
- ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెట్టాలని రేషన్ డీలర్లకు పిలుపు
- దివ్యాంగులు, వృద్ధులకు వారి ఇంటివద్దే రేషన్ అందజేత



## చిరునామా కనుగొనడంలో ఇబ్బందులకు ఇక చెక్!



ఆధార్ తరహాలో యూనిక్ నంబర్ కేటాయింపు 'డిజిటల్ అడ్రస్ సిస్టమ్' తేనున్న కేంద్ర ప్రభుత్వం

# 'టీడీపీ మహానాడు అట్టర్ ఫ్లాప్'

- వైఎస్ జగన్‌ను విమర్శించడానికే మహానాడు పరిమితం
- ఏడాది పాలనలో ప్రజలకు ఏం చేశారో చెప్పుకోలేకపోయారు
- రాయలసీమ గురించి మాట్లాడే అర్హతే చంద్రబాబుకు లేదు
- రాయలసీమ ప్రాజెక్టులకు చంద్రబాబు హయాంలో గ్రహణం
- వైఎస్ఆర్, వైఎస్ జగన్ పాలనలోనే ప్రాజెక్ట్‌లకు మోక్షం
- ఎన్నికల హామీలను అమలు చేయలేని అసమర్థ పాలన చంద్రబాబుది
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి




**తాడేపల్లి**

కడపలో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన మహానాడు అట్టర్ ఫ్లాప్‌గా మిగిలిపోయిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ చీఫ్‌విప్ గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్ జగన్‌ను విమర్శించడానికే మహానాడు పరిమితమైందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రజలకు ఏం మంచి చేశారో చెప్పుకోలేని అసమర్థ ముఖ్యమంత్రి చంద్రబాబు అని ధ్వజమెత్తారు. గత అయిదేళ్ళ పాలనలో చెప్పిన ప్రతి హామీని నెరవేర్చిన విశ్వసనీయత వైఎస్ జగన్‌దేనని అన్నారు. రాయలసీమను అన్ని విధాలుగా దగా చేసిన చంద్రబాబుకు సీమ పేరు చెప్పే అర్హతే లేదని ధ్వజమెత్తారు. మహానాడు పేరుతో కోట్ల రూపాయల చందాలను మాత్రం దండుకున్నారని అన్నారు. ఇంకా ఆయనేమన్నారంటే... కడప నగరంలో తెలుగుదేశం అట్టహాసంగా నిర్వహించిన మహానాడు తమను తాము పొగుడుకునేందుకు, వైయస్ఆర్సీపీ పాలనను విమర్శిం చేందుకే అన్నట్లుగా నిర్వహించారు. ఏడాది కాలంలో ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లో - మిగతా3లో

### కాంట్రాక్టులపై సంతకాలు చేస్తారు..

## డెలివరీలు జరగవు




- మన దళాలు.. పరిశ్రమ మధ్య విశ్వాసం పెరగాల్సిన అవసరం ఉంది.
- వాయుసేన చీఫ్ అసంతృప్తి

# బంగ్లాదేశ్‌లో ఎన్నికలు?

**న్యూ ఢిల్లీ :** పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో నిరసనలు కొనసాగుతున్నాయి. ముహమ్మద్ యూనస్ సారథ్యంలోని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వంపై స్థానికంగా ఒత్తిడి పెంచింది. డిసెంబర్ కల్లా దేశంలో ఎన్నికలు నిర్వహించాలని పలు పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో వేలాది మంది యువజనులు, బీఎన్‌పీ కార్యకర్తలు దేశ వ్యాప్తంగా నిరసన చేపడుతున్నారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్ ఎన్నికలపై ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ స్పందించారు. ఈ ఏడాది డిసెంబర్ నుంచి వచ్చే ఏడాది (2026) జూన్ మధ్య ఎప్పుడైనా ఎన్నికలు జరగొచ్చని చెప్పారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న యూనస్.. టోక్యోలో నిర్వహించిన ఓ పబ్లిక్ ర్యాలీలో ఈ మేరకు ప్రకటన చేశారు. కొన్ని సంస్కరణలు చేపడుతున్నట్లు చెప్పారు. సంస్కరణల అమలు తీరును బట్టి ఈ ఏడాది డిసెంబర్ నుంచి వచ్చే ఏడాది జూన్ మధ్యలో ఎన్నికలను నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. గతేడాది బంగ్లాలో రాజకీయ అస్థిరత నెలకొన్న విషయం తెలిసిందే. ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మొదలైన విద్యార్థుల ఉద్యమం హింసాత్మకంగా మారింది. వేలాది మంది నిరసనకారులు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ప్రజా ఉద్యమానికి జడసి ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేసి దేశం వీడారు. దీంతో రంగంలోకి దిగిన ఆర్మీ దేశాన్ని తమ చేతుల్లోకి తీసుకుంది. ఆ తర్వాత బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ చీఫ్ అడ్వయిజర్‌గా నోబెల్ బహుమతి గ్రహీత మహమ్మద్ యూనస్ బాధ్యతలు చేపట్టారు. గతేడాది ఆగస్టు 8న ఆయన తాత్కాలిక ప్రభుత్వాధినేతగా ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ దేశంలో మళ్లీ రాజకీయ సంక్షోభం రాజుకుంటున్నది. తన పదవికి రాజీనామా చేస్తానని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మొహమ్మద్



యూనస్ హెచ్చరించినట్లు వార్తలు వెలువడ్డాయి. ఆర్మీ చీఫ్‌కి వ్యతిరేకంగా మరో ఉద్యమాన్ని నిర్వహించాలన్న ఆలోచనతోనే యూనస్ రాజీనామా బెదిరింపులు చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ప్రస్తుత రాజకీయ వాతావరణం, నిరసనల మధ్య తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించలేకపోతున్న కారణంగానే రాజీనామా చేయాలని యూనస్ యోచిస్తున్నట్లు విద్యార్థులు ఏర్పాటు చేసుకున్న నేషనల్ సిటిజన్ పార్టీ(ఎన్‌సీపీ) కన్వీనర్, విద్యార్థి ఉద్యమ నాయకులలో ఒకరైన నహీద్ ఇస్లామ్ బీబీసీకి తెలిపారు. డిసెంబర్ కల్లా దేశంలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది యువజనులు, బీఎన్‌పీ కార్యకర్తలు బుధవారం ఢాకాలో ప్రదర్శన నిర్వహించారు. డిసెంబర్ కల్లా జా తీయ ఎన్నికలు జరగాలని, వెంటనే ఇందుకు సన్నాహాలు ప్రారంభించాలని బీఎన్‌పీ తాత్కాలిక చైర్మన్ తారీఖ్ రెహ్మాన్ డిమాండు చేశారు. లండన్ నుంచి వర్చువల్‌గా ఆయన ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించారు. యూనస్ ఆశీస్సులతో కొత్తగా విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పడిన నేషనల్ సిటిజెన్ పార్టీకి వ్యతిరేకంగా తమ బలాన్ని ప్రదర్శిస్తూ వేలాది మంది విద్యార్థులు నేటి ర్యాలీలో పాల్గొన్నారు.

# 'మోదీ జీ.. ఎవరి సత్తా ఏంటో ఎన్నికల్లో చూస్కుందాం'

**కోల్‌కతా:** ప్రధాని నరేంద్ర మోదీ పశ్చిమబెంగాల్ పర్యటనలో మమతా బెనర్జీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. మమతా బెనర్జీ ప్రభుత్వం ఒక అవినీతి ప్రభుత్వమని, హింసాత్మక ప్రభుత్వమని ప్రధాని మోదీ ఘాటుగా విమర్శలు గుప్పించారు. ప్రస్తుతం పశ్చిమబెంగాల్ ప్రజలు.. మమతా బెనర్జీ ప్రభుత్వం అరాచకాలపై కన్నీళ్లు పెట్టుకుంటున్నారంటూ మోదీ వ్యాఖ్యానించారు. పశ్చిమ బెంగాల్ లో ప్రభుత్వాన్ని మార్చాల్సిన సమయం ఆసన్నమైందని కూడా ప్రజల భావనగా ఉందని మోదీ తెలిపారు. దీనికి సీఎం మమతా బెనర్జీ తనదైన శైలిలో జవాబిచ్చారు. తాను ప్రధాని మోదీ తరహాలో వ్యాఖ్యానించలేనంటూనే వచ్చే ఎన్నికల్లో ఎవరి సత్తా ఏమిటో తెలుస్తుందన్నారు. రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఎవరి పక్షాన ఉన్నారో అనేది తేలుతుందని మోదీకి సవాల్ విసిరారు. మోదీ వ్యాఖ్యలపై కౌంటర్ రిప్లై ఇచ్చిన మమతా.. ' ఎన్నికలు రానివ్వండి. చూద్దాం.. ఎవరి సత్తా ఏమిటో తేలుతుంది. ప్రజలు ఎవరు పక్షాన ఉన్నారో చూద్దాం. మా వెంట, మా పార్టీ వెంట రాష్ట్ర ప్రజలు ఉన్నారని నేను బలంగా నమ్ముతున్నా. ఎవరి సత్తా ఏమిటో ఎన్నికల్లో చూస్కుందాం' అని మోదీకి మమతా సవాల్ విసిరారు. ఈరోజు(గురువారం) ప్రధాని మోదీ పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని అలీపుర్దార్ బహిరంగ సభలో మాట్లాడుతూ.. మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని తూర్పార బట్టారు. పశ్చిమ





బెంగాల్ ఎక్కడ చూసినా అవినీతి, అల్లర్లు, హింస ఇవే కనిపిస్తున్నాయంటూ విమర్శలు చేశారు. పశ్చిమ బెంగాల్ లో ఎన్నికలకు ఇంకా ఏడాది సమయం కూడా లేదు. వచ్చే ఏప్రిల్ నెలలో పశ్చిమ బెంగాల్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఈ తరుణంలో ప్రధాని మోదీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

# బెంగాల్‌లో 'నిర్మమత సర్కార్'

**ఇంటర్నెట్‌డెస్క్:** పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీని ఉద్దేశించి ప్రధాని నరేంద్రమోదీ తీవ్ర విమర్శలు చేశారు. ప్రస్తుతం రాష్ట్రం వరుస సంక్షోభాలతో సతమతమవుతోందని అన్నారు. ముర్షిదాబాద్, మాల్దాలో చోటుచేసుకున్న ఘర్షణలు ఆమె ప్రభుత్వ క్రూరత్వం, ఉదాసీనతకు నిదర్శనమని ధ్వజమెత్తారు. ప్రస్తుతం రాష్ట్రంలో 'నిర్మమత (దయలేని) ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. ఆ రాష్ట్రంలో నిర్వహించిన ర్యాలీలో ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఇటీవల మాల్దా, ముర్షిదాబాద్, సౌత్ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పలు ప్రధాన రహదారులు, రైల్వే ట్రాక్‌లను దిగ్బంధించారు. ఈ క్రమంలోనే పోలీసులపైనా ఆందోళనకారులు రాళ్లు రువ్వడంతో లాఠీఛార్జీకి దారితీసింది. ముర్షిదాబాద్ ప్రాంతంలో పోలీసు వాహనాలకు నిప్పు పెట్టడం వంటి ఘటనలతో అక్కడ విధ్వంసానికి దారితీసింది ఈ ఘర్షణలపై కలకత్తా హైకోర్టు నియమించిన నిజనిర్ధారణ కమిటీ ఇచ్చిన నివేదికతో ఇప్పటికే తృణమూల్ కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



వక్ఫ్‌చట్ట వ్యతిరేక నిరసనల ఫలితంగా చెలరేగిన మతపరమైన ఘర్షణలకు స్థానిక ఎమ్మెల్యే, నాయకులు కారణమని నివేదిక ప్రస్తావించింది. ఆ సమయంలో పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని ఎత్తిచూపింది. ఈ వ్యవహారం భాజపా చేతిలో అస్త్రంగా మారింది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికల జరగనున్న నేపథ్యంలో తాజా ర్యాలీలో మమత ప్రభుత్వాన్ని మోదీ ఎండగట్టారు. "రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ వ్యక్తులు కొన్ని ఇళ్లను గుర్తించి తగులబెడుతుంటే, పోలీసులు దానిని అడ్డుకోకుండా చూస్తూ ఉంటే.. అది ఎంతటి భయానక పరిస్థితో అర్థంచేసుకోండి. ఇక్కడి ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం లేదు. ప్రభుత్వాన్ని నడిపేది ఇలాగేనా..? బుజ్జగింపు రాజకీయాల పేరిట గూండాలకు స్వేచ్ఛనిచ్చారు. ఇక్కడ ప్రతి సమస్యకు కోర్టు జోక్యం చేసుకోవాల్సి వస్తుంది. లేకపోతే ఏదీ పరిష్కారం కాదు" అని మోదీ దుయ్యబట్టారు.

పాక్ గడ్డపై మూడుసార్లు దాడులు..

ఈ ర్యాలీలో ఆపరేషన్ సిందూర్ గురించి ప్రస్తావించారు. "ఆ ఆపరేషన్ ఇంకా పూర్తికాలేదని బెంగాల్ గడ్డ మీద నిలబడి, 140 కోట్ల మంది భారతీయుల తరఫున ప్రకటిస్తున్నాను. ఏప్రిల్ 22 జరిగిన పహల్గాం ఉగ్రదాడిపై బెంగాల్‌లో కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. సిందూరం శక్తి ఏంటో మన ఆర్మీ ఉగ్రవాదులకు రుచి చూపించింది. మనం వారి ఇంట్లోకి ప్రవేశించి, మూడుసార్లు దాడులు చేశామని పాకిస్థాన్ అర్థం చేసుకోవాలి" అని అన్నారు. 2016లో జరిగిన సర్జికల్ స్ట్రైక్స్, 2019లో జరిగిన బాలాకోట్ దాడులు, ఇప్పటి ఆపరేషన్ సిందూర్‌ను ఉద్దేశించి మోదీ పరోక్షంగా ప్రస్తావించారు.

# పాకిస్తాన్‌కు గూఢచర్యం.. ప్రభుత్వ ఉద్యోగి అరెస్ట్

ఢిల్లీ: భారత్‌లో విస్తరించిన పాకిస్తాన్ నిఘా సంస్థలకు సంబంధించిన సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే పాకిస్తాన్‌కు గూఢచర్యం చేస్తున్న పలువురిని అరెస్ట్ చేశారు. ఇక, తాజాగా మరో ప్రభుత్వ ఉద్యోగి గూఢచర్యం ఆరోపణలపై అరెస్టయ్యాడు. అతడి ఫోన్‌లో పాకిస్తాన్‌కు చెందిన పలు నంబర్లు ఉన్నట్టు అధికారులు గుర్తించారు. వివరాల ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన ప్రభుత్వ ఉద్యోగి సకూర్ ఖాన్ మగళియార్ గూఢచర్యం ఆరోపణలపై అరెస్టయ్యాడు. సకూర్ ఖాన్ స్టేట్ ఎంప్లాయ్‌మెంట్ ఆఫీస్‌లో పనిచేస్తున్నాడు. తాజాగా సకూర్ ఖాన్‌ను సీఐడీ, ఇంటెలిజెన్స్ బృందాలు అదుపులోకి తీసుకొన్నాయి. ఈ సందర్భంగా ఎస్పీ సుధీర్ చౌధ్రీ మాట్లాడుతూ.. సకూర్‌ఖాన్‌పై గత కొన్ని వారాలుగా దర్యాప్తు బృందాలు నిఘా పెట్టాయి. అతడికి పాక్ దౌత్య కార్యాలయంతో సంబంధాలపై కూడా సందేహాలున్నాయి. సకూర్ అనుమానాస్పద కార్యకలాపాల గురించి ఉన్నత స్థాయి నుంచి సమాచారం అందింది. దీంతో వాటిని ప్రశ్నించి.. నిర్ధారించుకునేందుకు అరెస్ట్ చేసినట్టు తెలిపారు. ఇక, సకూర్ ఖాన్ ఫోన్‌లో పలు పాకిస్థానీ నంబర్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వాటి గురించి సంతృప్తికరమైన వివరణ మాత్రం అతడి నుంచి రావడం లేదని దర్యాప్తు బృందాలు చెబుతున్నాయి. పాక్‌ను దాదాపు ఏడుసార్లు సందర్శించినట్లు అతడు అంగీకరించాడు. ఇప్పటివరకు అతడి ఫోన్‌లో ఎటువంటి మిలిటరీ సమాచారం లేదని అధికారులు వెల్లడించారు. కాకపోతే కొన్ని ఫైల్స్‌ను అతడు డిలీట్ చేసినట్లు గుర్తించారు. ఇక ఖాన్‌కు ఉన్న రెండు బ్యాంకు ఖాతాలపై దృష్టిసారించారు. ఇదిలా ఉండగా.. సకూర్ ఖాన్ స్వస్థలం పాక్ సరిహద్దుల్లోని జైసల్మేర్ జిల్లా బరోడా గ్రామంలోని మంగళియార్ ధాని. ఇతడు గత రాష్ట్ర ప్రభుత్వంలో ఓ మంత్రికి వ్యక్తిగత సహాయకుడిగా కూడా పనిచేయడం సంచలనంగా మారింది. సదరు మాజీ మంత్రిది కూడా ఇదే గ్రామం కావడం గమనార్హం. దర్యాప్తు వర్గాలు మాత్రం రాజకీయ లింక్‌లపై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు.

## చిరునామా కనుగొనడంలో ఇబ్బందులకు ఇక చెక్!



**న్యూఢిల్లీ :** మహానగరాల్లో కొత్తవారు ఏదైనా ఒక అడ్రస్ కనుగొనడమంటే కత్తి మీద సాము చేయడం వంటిదే. గూగుల్ మ్యాప్ సైతం కచ్చితత్వంతో మనం కోరుకున్న చిరునామాకు మనలను తీసుకెళ్లలేకపోతున్నది. కొన్నిసార్లు మనం వెళ్లదలచుకున్న ప్రదేశాన్ని సమీపంలోని బండగుర్తు (ల్యాండ్‌మార్క్) ఆధారంగా కనుగొనాల్సి వస్తుంది. ఈ సమస్యలన్నింటికీ చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం దేశంలోని ప్రతి ఇంటికి (చిరునామాకు) ఆధార్ తరహాలో ఓ ప్రత్యేకమైన డిజిటల్ గుర్తింపు నంబర్ ఇవ్వనున్నట్టు తెలిసింది. దీంతో ప్రతి భారతీయుడి నివాసానికి అధికారికమైన ఓ ప్రత్యేక గుర్తింపు నంబర్ (డిజిపిన్ నంబర్) లభించనుంది. తాను నివసిస్తున్న ప్రదేశానికి భవిష్యత్తులో ఇదే ఐడీ ప్రూఫ్‌గా మారనుంది. నివాసాలను, ప్రదేశాలను కచ్చితంగా, వేగంగా కనుగొనే లక్ష్యంగా ఈ ప్రత్యేక డిజిటల్ ఐడీ నంబర్ పంపిణీకి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్టు ఓ ఆంగ్ల పత్రిక వార్తా కథనాన్ని ప్రచురించింది. ప్రస్తుతమున్న భౌతిక చిరునామాలను డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ) వ్యవస్థలో అనుసంధానం చేయడానికి కేంద్రం సన్నాహాలు చేస్తున్నది. ప్రస్తుతం దేశంలో అడ్రస్‌ల డాటాను నిర్వహించేందుకు ఓ ప్రామాణికమైన వ్యవస్థ అందుబాటులో లేదు. దీంతో ఈ పరిస్థితిని ఆసరా చేసుకొని చాలామంది తప్పుడు అడ్రస్‌లతో మోసాలకు పాల్పడేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఈ చిరునామాల డాటాకు సంబంధించి దేశంలో స్పష్టమైన నియమ నిబంధనలు అమలులో లేకపోవడంతో పలు ప్రైవేటు కంపెనీలు పౌరుల వద్ద వారి వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి, వారి అనుమతి లేకుండానే ఇతరులతో పంచుకుంటున్నాయి. ప్రభుత్వం అమలుచేయనున్న కొత్త డిజిటల్ ఐడీలతో ఈ అక్రమాలన్నింటికీ అడ్డుకట్టవేయవచ్చని ఆ పత్రిక కథనం వివరించింది. డిజిటల్ ఐడీలతో పౌరుల వ్యక్తిగత వివరాలు వారి నియంత్రణలో ఉండిపోతాయి. ఎవరైనా ఆ వివరాలను పొందాలంటే ఇకపై సదరు వ్యక్తి అనుమతి ద్వారానే సాధ్యం కానుంది.

## కాంట్రాక్టులపై సంతకాలు చేస్తారు.. డెలివరీలు జరగవు




**ఇంటర్నెట్‌డెస్క్:** రక్షణ రంగంలోని ప్రధాన కాంట్రాక్టులపై సంతకాలు జరుగుతాయి కానీ.. డెలివరీలు మాత్రం మొదలుకావని వాయుసేన అధిపతి ఎయిర్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఐఐ వార్షిక సమావేశంలో ఆయన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమక్షంలోనే ఈ వ్యాఖ్యలు చేశారు. "చాలా సార్లు కాంట్రాక్టులపై సంతకాలు జరుగుతాయి.. కానీ, సిస్టమ్స్ (ఆయుధాలు) మాత్రం ఎప్పటికీ అందవు. టైమ్‌లైన్ ప్రధాన సమస్య. సకాలంలో పూర్తయిన ఒక్క ప్రాజెక్టు కూడా నాకు గుర్తుకురావడంలేదు. మనం చేయలేని పనికి ఎందుకు వాగ్దానాలు చేయడం? తేజస్ ఎంకే1 చాలా ఆలస్యమైంది. ఇక తేజస్ ఎంకే2 ప్రొటోటైప్ కూడా అందుబాటులోకి రాలేదు. ఇక ఆమ్కా ఫైటర్‌కు సంబంధించి ఇప్పటి వరకు నమూనా విమానం కూడా రాలేదు. మన దళాలు.. పరిశ్రమ మధ్య విశ్వాసం పెరగాల్సిన అవసరం ఉంది. పారదర్శకత చాలా అవసరం. మనం ఒక్కసారి దేనికైనా కట్టుబడితే.. దానిని అందించి తీరాల్సిందే. మేకిన్ ఇండియా కోసం వాయుసేన శక్తివంచన లేకుండా కృషి చేస్తోంది. మనం ఈ రోజు సంసిద్ధంగా ఉంటేనే.. భవిష్యత్తుకు సన్నద్ధం కాగలము. రానున్న పదేళ్లలో.. మన పరిశ్రమలు ఉత్పత్తిని గణనీయంగా పెంచగలవు. కానీ, ప్రస్తుతానికి మనం త్వరగా చర్యలు తీసుకోవడం అవసరం. దళాలను శక్తిమంతం చేసుకొంటేనే యుద్ధాలు గెలుస్తాం" అని పేర్కొన్నారు.

**యుద్ధ రంగం వేగంగా మారిపోతోంది!**

యుద్ధ రంగంలో వేగంగా మారిపోతున్న సాంకేతికతలను అందిపుచ్చుకోవాలని ఎయిర్ మార్షల్ ఏపీ సింగ్ సూచించారు. "మన నౌకాదళాధిపతి చెప్పినట్లు యుద్ధ రంగం వేగంగా మారిపోతోంది. ప్రతి రోజు సరికొత్త టెక్నాలజీలు అందుబాటులోకి వస్తున్నట్లు చూస్తున్నాం. ఆపరేషన్ సిందూర్‌తో.. మనం ఎక్కడ ఉన్నాం.. భవిష్యత్తుకు ఏం కావాలనే దానిపై స్పష్టమైన అవగాహన వచ్చింది. మనం చేయాల్సింది చాలా ఉంది. ఆమ్కా ప్రాజెక్టును ప్రైవేటు సెక్టార్ కోసం కూడా క్లియర్ చేశారు. ఇది చాలా పెద్ద నిర్ణయం. మన ప్రైవేటు రంగంపై దేశానికి ఆ స్థాయిలో విశ్వాసం ఉంది. భవిష్యత్తులో భారీ మార్పులకు ఇది బాటలు పరుస్తుంది" అని పేర్కొన్నారు. ఈ ఏడాది జనవరిలో కూడా వాయుసేనాధిపతి తేజస్ డెలివరీలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "తయారీ సంస్థలు ఉత్పత్తి వేగం పెంచడానికి అత్యాధునిక వ్యవస్థలపై పెట్టుబడులు పెట్టాలి. వారి మానవ వనరుల నైపుణ్యాలకు మెరుగులు దిద్దాలి. తేజస్ తొలి ఎయిర్ క్రాఫ్ట్ 2001లోనే గాల్లోకి ఎగిరింది. 2016 నుంచి ఇప్పటి వరకు తొలి 40 విమానాల డెలివరీ కూడా పూర్తికాలేదు" అని నాడు ఆయన వ్యాఖ్యానించడం సంచలనం సృష్టించింది.

## 'ఇంకా ఎక్కువే చేయగలం' పాక్‌కు రాజ్‌నాథ్ హెచ్చరిక



**న్యూఢిల్లీ:** 'చేయాలనుకుంటే మనం ఇంకా ఎక్కువే చేయగలం. అయితే ప్రపంచానికి సంయమనం అనే సందేశాన్ని అందించాలనే ఉద్దేశంతోనే వెనుకకు తగ్గాం. ఒక ఉదాహరణగా నిలిచాం' అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మరోమారు పాకిస్తాన్‌ను హెచ్చరించారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్తాన్ రెచ్చగొట్టే చర్యలకు దిగినప్పటికీ, భారతదేశం సంయమనంలో మెలిగిందని, మన సైన్యం ప్రపంచం ఎదుట వ్యూహాత్మక సమన్వయాన్ని ప్రదర్శించాలని నిర్ణయించుకున్నదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈరోజు (గురువారం) న్యూఢిల్లీలో జరిగిన సీఐఐ వార్షిక సర్వసభ్య సమావేశంలో రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ భద్రత, స్వావలంబనలోని ద్వంద్వ లక్ష్యాలను నొక్కిచెప్పారు, భారతదేశ రక్షణ సంసిద్ధతను బలోపేతం చేయడంలో 'మేక్ ఇన్ ఇండియా' చొరవను ఆయన ప్రశంసించారు. తాము మొదట ఉగ్రవాద స్థావరాలను, ఆపై శత్రువుల సైనిక స్థావరాలను, వైమానిక స్థావరాలను ఎలా నాశనం చేశామనేది అందరూ చూశారన్నారు. మనం ఇంకా ఎక్కువ చేయగలిగినప్పటికీ సంయమనం పాటించామని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి భారతదేశం నుంచి వచ్చిన సైనిక ప్రతిస్పందన 'ఆపరేషన్ సిందూర్' ఒక కొలత కలిగిన నిర్ణయాత్మక దాడి రాజ్‌నాథ్ అన్నారు. భవిష్యత్‌లో పాక్‌తో ఎప్పుడు చర్చలు జరిగినా అవి ఉగ్రవాదం, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ గురించి మాత్రమే ఉంటాయి. పాకిస్తాన్‌తో మరే ఇతర అంశంపై చర్చ ఉండదని రాజ్‌నాథ్ ప్రకటించారు. పీఓకే ప్రజలు మన కుటుంబ సభ్యులు. భౌగోళికంగా, రాజకీయంగా మన నుండి వేరయిన మన సోదరులు, ఏదో ఒక రోజు వారు ఖచ్చితంగా భారత ప్రధాన స్రవంతిలోకి తిరిగి వస్తారని గట్టిగా నమ్ముతున్నామని రాజ్‌నాథ్ అన్నారు. దశాబ్దాలుగా విడిగా ఉంటున్నప్పటికీ, పీఓకే-భారత ప్రజల మధ్య భావోద్వేగ , సాంస్కృతిక బంధం బలంగా ఉందని రాజ్‌నాథ్ పేర్కొన్నారు.

# కడప.. టీడీపీ అడ్డా



**కడప:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేవుని గడపలో తొలి మహానాడు సూపర్ హిట్ అయిందని తెదేపా అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. మహానాడు బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ... కడప..తెలుగుదేశం పార్టీ అడ్డా అన్నారు. అది నిరూపించేందుకే ఇక్కడ మహానాడు నిర్వహించామన్నారు. " అన్ని దారులు కడపవైపే ఉన్నాయి.. పార్టీ శ్రేణులతో కడప దిగ్బంధమైంది. కడప గడపలో మార్పు కనిపిస్తోంది. అహంకారంతో విర్రవీగే వారికి ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారు. వైకాపాకు రాయలసీమలో 7 సీట్లు వస్తే.. కడప జిల్లాలోనే కూటమి 7 గెలిచింది. 2029 ఎన్నికల్లో ఉమ్మడి కడపలో పదికి పది స్థానాలు గెలవాలి. తెదేపా కార్యకర్తలే నా బలం, బలగం. మొన్నటి విజయం వెనుక కార్యకర్తల పోరాటం, త్యాగం, కష్టం ఉంది. గత పాలనలో హింసా రాజకీయాలు, కేసులు, అణచివేతలు రాజ్యమేలాయి. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిస్తామని తెదేపా, జనసేన, భాజపా కూటమి ఏర్పాటు చేసి ప్రజలముందుకొచ్చాం. 94 శాతం స్ట్రైక్ రేట్‌తో అదిరిపోయే విజయం సాధించాం. విధ్వంస రాష్ట్రం పునర్నిర్మాణానికి పనిచేస్తున్నాం. వైనాట్ గొడ్డలిపోట్లు అనేవి మన విధానం కాదు. ప్రతిక్షణం కష్టపడి పనిచేయడం మన విధానం. కష్టాలు చూసి బెదిరిపోలేదు.. సవాళ్లు చూసి పారిపోలేదు. క్లైమోర్ మైన్లకే భయపడలేదు.. సమస్యలకు భయపడతానా. ఇటుక, ఇటుక పేర్చుతూ విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం. పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చడం నా జీవిత ఆశయం. సంపద సృష్టించడం తెలిసిన పార్టీ తెలుగుదేశం పార్టీ. నా కష్టం నాకోసం కాదు.. నన్ను నమ్మిన జనం కోసం. మనం కలిసికట్టుగా ఉంటే.. వైకాపా అడ్రస్సే ఉండదు" అని చంద్రబాబు అన్నారు.

**రాయల సీమను రాష్ట్రానికి మణిహారంగా మారుస్తాం**

"ప్రజలకు అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందిస్తాం. జూన్ 12 నాటికి 500 సేవలు ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వస్తాయి. వాట్సప్‌లో హాయ్ అని పెడితే పనులు జరుగుతాయి. 2027 డిసెంబరు నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. దేశానికి ఉగ్రవాదుల వల్ల చాలా నష్టం. రాష్ట్రంలో ఆర్థిక ఉగ్రవాదుల వల్ల కూడా అంతే నష్టం. ఆర్థిక ఉగ్రవాదుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తాం. రాజకీయాల ముసుగులో ల్యాండ్, శాండ్, మైన్స్ దోచేశారు. డ్రగ్స్, గంజాయి అమ్మితే అదే చివరి రోజని హెచ్చరిస్తున్నా. ఆడబిడ్డల జోలికి వస్తే అవే వారికి అంతిమ గడియలు. గత పాలనలో భూతానికి పరిశ్రమలు వెనకడుగు వేశాయి. భూతాన్ని శాశ్వతంగా భూస్థాపితం చేస్తున్నామని హామీ ఇచ్చా. రాష్ట్రాన్ని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతాం. రాయలసీమను రతనాల సీమగా మార్చే బాధ్యత నాది. రాయల సీమను రాష్ట్రానికి మణిహారంగా మారుస్తాం. రాయలసీమ అభివృద్ధికి బ్లూప్రింట్ ఉంది. ఆరు నెలల్లో కడప హజ్‌హౌస్ పూర్తి చేస్తాం. కర్నూలుకు హైకోర్టు బెంచ్ తప్పకుండా వస్తుంది. జూన్ 12లోగా కడపలో రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభిస్తాం" అని సీఎం ప్రకటించారు.

# 'టీడీపీ మహానాడు అట్టర్ ఫ్లాప్'

-**మొదటిపేజీ తరువాయి**

వ్యక్తమవుతున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు చంద్రబాబు మహానాడు సాక్షిగా తంటాలు పడ్డారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు, పార్టీకి పెద్ద ఎత్తున ప్రచారం తీసుకురావడానికి కడపలో మహానాడు పేరుతో వందల కోట్ల రూపాయల సొమ్మును వెదజల్లారు. మహానాడులో గొప్ప రుచులతో కూడిన ఆహారాన్ని పెడుతున్నామంటూ ప్రచారం చేసుకున్నారు. కానీ మహానాడులో ప్రజలకు కోసం ఏం చేశారో, భవిష్యత్తులో ఏం చేయబోతున్నారో చర్చ లేకుండ మూడు రోజులు గడిపేశారు. కేవలం వైఎస్ జగన్ గారిని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు.

**ప్రజలను నమ్మించి మోసం చేశారు**

మహానాడులో మాట్లాడిన నేతలంతా వైఎస్ జగన్‌ను విమర్శించడమే లక్ష్యంగా చేసుకుని ప్రసంగాలు చేశారు. మహానాడులో పలువురు నాయకులు మాట్లాడిన భాష చూస్తే కనీసం వారికి ఇంగితజ్ఞానం కూడా లేదని అర్థమవుతోంది. వైఎస్ జగన్‌ను తిట్టడమే ఎజెండాగా పెట్టుకున్నారు. కూటమి ప్రభుత్వం మహిళలను నమ్మించి మోసం చేసింది. అమ్మ ఒడి, ఫీజురీయింబర్స్‌మెంట్, ఉచిత బస్సు, గ్యాస్ సిలెండర్, చేయూత, ఆసరా, డ్వాక్రా మహిళలకు సున్నావడ్డీ రుణాలు ఇలా ఏ ఒక్క పథకాన్ని అమలు చేయలేకపోయారు.

మరోవైపు ఏడాది కాలంలోనే ఏకంగా రూ.1.49 లక్షల కోట్ల అప్పులు తీసుకువచ్చి రికార్డు సృష్టించారు. ఈ సొమ్మంతా దేనికి ఖర్చు చేశారో చెప్పే పరిస్థితి లేదు. వైఎస్ జగన్ గారి ఏడాది పాలనలో ఆఖరి మూడు నెలలు కరోనా ఉంది. అంతకు ముందు రెండు నెలల పాటు కూడా దాని ప్రభావం ఉంది. మిగిలిన ఏడు నెలల్లో జగన్ గారు ప్రజలకు ఎంతో మేలు చేశారు. మహిళలకు డ్వాక్రారుణమాఫీ, పెన్షన్లు పెంచారు, చేయూత, అమ్మ ఒడి ఇలా అనేక పథకాలను అమలులోకి తీసుకువచ్చారు. వైఎస్ జగన్ నేతృత్వంలోని ప్రభుత్వంలో ప్రజలు గుర్తుంచుకోదగ్గ పాలనను అందించారు. కానీ కూటమి ఏడాది పాలనలో ఏం చేశారని వారిని గుర్తు చేసుకోవాలో అర్థం కావడం లేదని ప్రజలు అంటున్నారు.

**వైఎస్ జగన్ పాలనను స్ఫూర్తిగా తీసుకోవాలి**

వైఎస్ జగన్ ప్రభుత్వంలో తొలి ఏడాదిలోనే లక్షా నలభై వేల ప్రభుత్వ ఉద్యోగాలు, వాలంటీర్ల వ్యవస్థ తెచ్చారు. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ స్కూళ్ళను అభివృద్ది చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నాడు-నేడు నిలిచిపోయింది. ఇంగ్లీష్ మీడియం లేకుండా చేశారు. విద్యాదీవెన, వసతి దీవెనలు బకాయిలు పెట్టారు. ఏడాది పూర్తియినా డీఎస్సీనీ పూర్తి చేయలేకపోయారు. ఇచ్చిన ఏ హామీలను కూడా అమలు చేయలేకపోయారు. నిరుద్యోగులకు ఇస్తామన్న భృతి ఏమయ్యింది? ప్రతిసారీ రాయలసీమ డిక్లరేషన్ అంటూ మాట్లాడుతున్నారే తప్ప, ఈ ప్రాంతానికి ఏం చేశారో చంద్రబాబు చెప్పాలి. గాలేరీ-నగరీ, హంద్రీనీవాకు చంద్రబాబు ఏం చేశారు? ఆనాడు ఎన్టీఆర్ పునాది వేస్తే, చంద్రబాబు హయాంలో కేవలం అయిదు టీఎంసీలకే వాటిని పరిమితం చేశారు. రాయలసీమలో పోతిరెడ్డిపాడు, కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, యూనివర్సిటీలు వైయస్ఆర్, వైఎస్ జగన్ హయాంలోనే వచ్చాయి. కర్నూలు రాజధానిని వదులుకున్నందుకు ఈ ప్రాంతానికి హైకోర్ట్ వస్తుందని భావిస్తే, దానికి కూడా ఆటంకాలు కల్పించారు. సత్యవేడు, శ్రీసిటీ, కొపర్తి పారిశ్రామికవాడలను తీసుకువచ్చింది ఎవరో ప్రజలకు తెలుసు.

**రాయలసీమకు ద్రోహం చేసింది చంద్రబాబే**

తాజాగా బనకచర్ల అంటూ చంద్రబాబు కొత్త పాటపాడుతున్నారు. చిత్తశుద్ధి ఉంటే రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలి. అలాగే గాలేరు-నగరి నుంచి హంద్రీనీవాకు అనుసంధానం చేసే కాలువ పనులను పూర్తి చేయాలి. పోతిరెడ్డిపాడు వంటి ప్రాజెక్ట్ లేకపోతే రాయలసీమ పరిస్తితి ఏమిటని ఆలోచిస్తేనే భయం వేస్తోంది. పోలవరం-బనకచర్ల అంటూ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు. గండికోట ప్రాజెక్ట్‌లో కనీసం 13 క్యూసెక్కుల నీటిని నిల్వ చేయలేకపోయారు. వైఎస్సార్ దానిని నిర్మిస్తే, చంద్రబాబు నిర్వీర్యం చేశారు. అదే గండికోట రిజర్వాయర్‌లో వైఎస్ జగన్ ముందుచూపుతో తీసుకున్న చర్యల కారణంగా 27 టీఎంసీలను నిలబెట్టారు. సీమలోని అనేక ప్రాజెక్ట్‌ల్లో నీటి నిల్వలను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఎప్పటి నుంచో నంద్యాల, తిరుపతి జిల్లా కావాలని ప్రజలు పోరాటాలు చేస్తే, వైఎస్ జగన్ ఎటువంటి పోరాటాలు లేకుండానే కొత్తగా సీమకు నాలుగు కొత్త జిల్లాలను తీసుకువచ్చారు. ఉత్తరాంధ్రలో కిడ్నీ బాధితులను ఆదుకునేందుకు రీసెర్చ్ సెంటర్, శుద్ధి చేసిన జలాలను తీసుకువచ్చారు. కొత్తగా పదిహేడు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రారంభించారు. చంద్రబాబు హయాంలో ఒక్క కొత్త మెడికల్ కాలేజీ అయినా తీసుకువచ్చారా? చంద్రబాబు హయాంలోనే సీమలో ఫ్యాక్షన్ సంస్కృతి పెరిగింది. వైయస్ఆర్ హయాంలో ఫ్యాక్షన్ తో సంబంధం లేని వ్యక్తులను ఎంపిక చేసుకుని సీట్లు ఇచ్చారు. విద్యారంగాన్ని అభివృద్ది చేశారు. నేడు వివిధ ప్రాంతాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారంటే దానికి కారణం ఫీజురీయింబర్స్‌మెంట్. వైయస్ఆర్ పేరు చెబితే 108, 104 ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్ ఇలా అనేక పథకాలు గుర్తుకు వస్తాయి. కానీ చంద్రబాబు మాత్రం ప్రజలకు ఏం చేయకుండానే, తనకున్న ఎల్లో మీడియా బలంతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారు. ఇటువంటి జిమ్మిక్కులు చేయడం తెలియని వైఎస్ జగన్ మాత్రం ప్రజలకు చేసిన మంచిని మాత్రమే నమ్ముకున్నారు. అందుకే ఆయన ఎక్కడకు వెళ్ళినా ప్రజలు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు.

**రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారు**

పులివెందుల ప్రభుత్వ మెడికల్ కాలేజీని తీసుకువచ్చి, సీట్లను భర్తీ చేసుకునే సమయంలో మాకు అక్కరలేదని చంద్రబాబు మోకాలడ్డారు. పులివెందులకు చెందిన నాయకులు ఇటువంటి దుర్మార్గాలపై ఆలోచన చేయాలి. చంద్రబాబు తన సొంత పుస్తకంలో ప్రాజెక్ట్‌ల నిర్మాణం దండుగ అని రాసుకున్నారు. అటువంటి చంద్రబాబు పోలవరంను నిర్మిస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. పోలవరంను కేంద్రమే నిర్మిస్తానంటే, కమీషన్ల కోసం తానే చేపడతానంటూ, పోలవరంను నాశనం చేశారు. పోలవరంతో పాటు అనేక ప్రాజెక్ట్‌లను చంద్రబాబు నిర్వీర్యం చేశారు. చంద్రబాబు ఏడాది పాలనలో రాజకీయకక్షలను పెంచిపోషించారు. పల్నాడులో పట్టపగలు హత్యలు, తెనాలిలో దళిత, మైనార్టీ యువకులపై పోలీసుల దాష్టీకం ఇవ్వనీ ప్రజాస్వామిక స్ఫూర్తితోనే చేస్తున్నారా? కేవలం తెలుగుదేశం వారికే పథకాలు అందించాలి, పని చేయాలంటూ ఒక సీఎంగా ఉండి ఎలా పిలుపునిచ్చారు? దీనినే పరిపాలన అంటారా? గతంలో రూ.2.70 లక్షల కోట్లు డీబీటీ ద్వారా ప్రజలకు పథకాల సొమ్మును చేరువ చేశాం. దానిలో తెలుగుదేశం పార్టీకి చెందిన వారు కూడా ఉన్నారు. కానీ చంద్రబాబు తన పాలనలోవైఎస్సార్‌సీపీ వారికి ఎటువంటి పథకాలు అందకూడదని మాట్లాడటంను ఎలా చూడాలి. నరేంద్రమోదీ గురించి గత అయిదేళ్ళ కిందట ఎంత దారుణంగా మాట్లాడాడో చంద్రబాబు మరిచిపోయారు. ఈరోజు మహానాడులో ఎన్టీఆర్ పేరును జపిస్తున్న చంద్రబాబు అధికారం కోసం ఆయన జీవించి ఉన్నప్పుడు ఎలా వ్యవహరించారో ప్రజలు మరిచిపోలేదు. బ్రాహ్మిణీ స్టీల్‌ను నిర్మించాలని వైయస్ఆర్ అనుకుంటే, చంద్రబాబు దానిని దారుణంగా అడ్డుకున్నారు. అలాంటి చంద్రబాబు రాయలసీమ గురించి మాట్లాడుతున్నారు.

**గొప్పలు చెప్పుకోవడంలో ఘనుడు చంద్రబాబు**

హైదరాబాద్‌ను తానే నిర్మించానంటూ చంద్రబాబు నిస్సిగ్గుగా గొప్పలు చెప్పుకుంటారు. ఏడాది పాలనలో చంద్రబాబు ఘోరంగా విఫలమయ్యారు. శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయి. హత్యారాజకీయాలు పెరిగిపోయాయి. మహానాడు మొదలయ్యే రోజున వైఎస్సార్‌జిల్లా పేరును మార్పిస్తూ జీఓ తెప్పించుకున్నారు. మీలాగా మేం ఏనాడు ఆలోచించలేదు. ఎన్టీఆర్ పేరుతో జిల్లాను ఏర్పాటు చేశాం. హెల్త్ యూనివర్సిటీకి స్వతాహాగా ఒక డాక్టర్, సీఎంగా వైద్య, ఆరోగ్యరంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిన వైఎస్సార్ పేరు పెడితే సహించలేకపోయారు. ఈ రోజు కడపలో వైఎస్సార్ విగ్రహాలను అవమానించారు. చంద్రబాబు రాజధాని నిర్మాణం పేరుతో మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల ముసుగులో కమీషన్లు దండుకుంటున్నారు. రివర్స్ టెండరింగ్ ద్వారా ప్రజాధనం దుర్వినియోగం కాకూడదని వైఎస్ జగన్ భావిస్తే, దానిని కూడా తొలగించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చినట్లయితేనే ప్రజలు మిమ్మల్ని నమ్ముతారు. మహానాడు పేరుతో కోట్ల రూపాయలు చందాలు వసూలు చేసుకోవడం, ప్రభుత్వ అధికారులను మహానాడు సేవలో పనిచేయించుకున్నారు. వైఎస్ జగన్ ఒక్క సమావేశం పెడితే, మహానాడుకు మించి జనం స్వచ్ఛందంగా వస్తారు' అని గడికోట స్పష్టం చేశారు.

# బెజవాడ నుంచి లూప్ లైన్ లోకి ట్రైన్లు

**విజయవాడ :** భారతదేశంలోని అతిపెద్ద రైల్వే జంక్షన్ లలో ఒకటి. హౌరా- చెన్నై, న్యూ ఢిల్లీ -చెన్నై, విజయవాడ -నిడదవోలు (లూప్ ) వంటి కీలక మైన రైల్వే లైను ఈ స్టేషన్ గుండా వెళ్తాయి. 10 ప్లాట్ ఫామ్ లు,24 ట్రాకులు తో రద్దీగా ఉండే ఈ రైల్వే స్టేషన్ నుండి ప్రారంభమయ్యే రైళ్లన్నీ ఇతర స్టేషనులకు తరలి వెళ్ళిపోతున్నాయి. ప్రస్తుతం కేవలం 6 ఎక్స్ప్రెస్ రైళ్లు మాత్రమే విజయవాడ నుంచి (అంటే ఆరిజన్ స్టేషన్ విజయవాడ గా) నడుస్తున్నాయి. ప్రస్తుతం విజయవాడ స్టేషన్ నుంచి బయలుదేరే ఎక్స్ప్రెస్ రైళ్లు 6 మాత్రమే ఉన్నాయి. అవి 3 సిస్టర్స్ గా పిలుచుకునే

1) ట్రైన్ నెంబర్ 12713- విజయవాడ- కాచిగూడ- శాతవాహన ఎక్స్ ప్రెస్

2) ట్రైన్ నెంబర్ 12711- విజయవాడ- చెన్నై - పినాకిని ఎక్స్ ప్రెస్

3) ట్రైన్ నెంబర్ 12718- విజయవాడ- విశాఖపట్నం- రత్నాచల్ ఎక్స్ ప్రెస్

ఈ మూడు సూపర్ ఫాస్ట్ రైళ్లను త్రీ సిస్టర్స్ గా పిలుస్తారు. ఈ మూడూ ఉదయం 6 గంటల ప్రాంతంలో విజయవాడ స్టేషన్ నుండి బయలుదేరి మళ్లీ సాయంత్రానికి విజయవాడ చేరుకుంటాయి.అవి ట్రైన్ నెంబర్ 12707/12708 చెన్నై-విజయవాడ- చెన్నై జన శతాబ్ది ఎక్స్ప్రెస్. ఇది మంగళవారం మినహా మిగిలిన 6 రోజులూ ప్రయాణిస్తుంది. విజయవాడలో మధ్యాహ్నం 3:30 గంటలకు ఈ ట్రైన్ బయలుదేరుతుంది.2) 12743/12744- గూడూరు- విజయవాడ- గూడూరు- విక్రమసింహపురి అమరావతి ఎక్స్ ప్రెస్. ఈ ట్రైన్ ప్రతిరోజు విజయవాడలో 6 గంటలకు బయలుదేరుతుంది. 3) 12796/12795 లింగంపల్లి- విజయవాడ- లింగంపల్లి ఎంప్లాయిస్ స్పెషల్. ఈరైలు ప్రతిరోజు సాయంత్రం 5:30 కి విజయవాడలో బయలుదేరి లింగంపల్లి వెళుతుంది. ఓవరాల్ గా విజయవాడకు ప్రస్తుతం మిగిలిన ఆరు ఇంటర్సిటీ రైళ్లు ఇవి మాత్రమే. ఇంతకుముందు విజయవాడ నుంచి బయలుదేరి వెళ్లే ధర్మవరం రైళ్లను ఇప్పుడు మచిలీపట్నం నుంచి ఒకటి, నరసాపురం మరొకటి గా మార్చేశారు. అలాగే విజయవాడ హౌరా మధ్య తిరిగే హమ్ సఫర్ ఎక్స్ ప్రెస్ ను తిరుపతి కి తీసుకుపోయారు. ఉత్తరాంధ్ర ప్రజలకు అందుబాటులో ఉండే ముఖ్యమైన విజయవాడ రాయగడ ప్యాసింజర్ ను ఎక్స్ప్రెస్ గా ప్రమోట్ చేసి దానిని గుంటూరు రాయగడగా మార్చేశారు. ప్రస్తుతం విజయవాడ నుంచి చెన్నై వెళుతున్న వందేభారత్ ను కూడా నరసాపురం నుంచి నడిపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి అన్న ప్రచారం బలంగా వినిపిస్తోంది. అదే కనుక జరిగితే అతి ముఖ్యమైన విజయవాడ రైల్వే స్టేషన్ ఆరిజన్ స్టేషన్గా ఉండే ఆరు ఇంటర్సిటీ ఎక్స్ప్రెస్ లు కొన్ని ప్యాసింజర్ రైళ్లు మాత్రమే మిగులుతాయి.విజయవాడ స్టేషన్ కి అతి ముఖ్యమైన సమస్య స్థలం లేకపోవడం. ఎప్పుడో 1888లో కట్టిన ఈ రైల్వే స్టేషన్ కు గతంలో ఏడు ప్లాట్ ఫామ్ లు ఉండేవి. ప్రస్తుతం వన్ టౌన్ సైడు మరో మూడు ప్లాట్ ఫామ్ లు పెంచి మొత్తానికి 10 చేశారు. ప్రస్తుతం ఈ స్టేషన్ ఔఊ 1 క్యాటగిరి లో ఉంది. అంటే కనీసం లక్ష మంది ప్రయాణికులు రోజు ఈ స్టేషన్ నుంచి రాకపోకలు సాగిస్తుంటారు.

## గ్రేడ్ 2 మున్సిపాలిటీలుగా గిద్దలూరు, ఎర్రగుంట్ల

అమరావతి: రాష్ట్రంలో పలు నగర పంచాయతీలు, మున్సిపాలిటీల స్థాయిని పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నగర పంచాయతీలుగా ఉన్న గిద్దలూరు, ఎర్రగుంట్లను గ్రేడ్ 2 మున్సిపాలిటీలుగా.. నరసరావుపేట, ఎమ్మిగనూరు మున్సిపాలిటీలను గ్రేడ్ 1 మున్సిపాలిటీలుగా స్థాయి పెంచుతూ ఆదేశాలు జారీ అయ్యాయి. తక్షణమే ఈ మార్పులు అమల్లోకి వస్తాయని పేర్కొంటూ పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్ నోటిఫికేషన్లను జారీ చేశారు.

## పౌరుషాల గడ్డపై పసుపు జెండా రెపరెపలాడుతోంది

-**మొదటిపేజీ తరువాయి**

పుణ్యభూమి. పౌరుషం, ఆత్మీయత, మహిళలను గౌరవించడం నేర్చుకోవాల్సిన గడ్డ ఇది. మాస్ జాతర మహానాడు అదిరిపోయింది. పౌరుషాల గడ్డపై పసుపు జెండా రెప రెపలాడుతోంది. 2024లో మాస్ విక్టరీ మనందరం చూశాం.94 శాతం స్ట్రైక్ రేట్‌తో చరిత్రను తిరగరాశాం. ఇది తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నాటు దెబ్బ. జెండా పీకేస్తాం అన్నారు, పార్టీ లేకుండా చేస్తామన్నారు.. కానీ వారే అడ్రస్ లేకుండా పోయారు. వై నాట్ 175 అన్నారు.. ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు. మన బొమ్మలు పెట్టి బాక్సింగ్ చేశారు.. ప్రజలు ఇప్పుడు ఫుట్‌బాల్ అడుకునే పరిస్థితి. ఏ తప్పూ చేయని మన అధినేత చంద్రబాబును జైల్లో పెడితే.. ప్రజలు జగన్‌ను తాడేపల్లి ప్యాలెస్‌లో పెట్టి లాక్ చేశారు. మన నాయకులు ట్రెండ్ ఫాలో అవ్వరు.. ట్రెండ్ సెట్ చేస్తారు. అది సినిమా స్క్రీన్ అయినా..పొలిటికల్ స్క్రీన్ అయినా.. ఆయన ఒక లెజెండ్. ఎన్టీఆర్ అంటే మూడు అక్షరా లు కాదు..ఒక ప్రభంజనం. ఆయనే రాముడు, కృష్ణుడు, అర్జునుడు, భీముడు, కర్ణుడు"

**సీబీఎన్ అంటే ప్రజలందరికీ ధైర్యం**

" సీబీఎన్ అంటే ప్రజలందరికీ ధైర్యం. అభివృద్ధి వికేంద్రీకరణ అనేది మన అజెండా. గత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల ప్రదేశ్‌గా మార్చింది. కొత్త పరిశ్రమలు తీసుకురాకపోగా..పక్క రాష్ట్రానికి పంపారు. ప్రమాదకర మద్యంతో 30వేల మందిని పొట్టన పెట్టుకున్నారు. గత ప్రభుత్వం మద్యం ద్వారా రూ.వేల కోట్లు లూటీ చేసింది. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు కూటమి ఏర్పడింది. ప్రజలు కూటమిని ఆశీర్వదిస్తే ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ప్రతి హామీ నిలబెట్టుకుంటున్నాం" అని తన ప్రసంగంలో పేర్కొన్నారు.

## రేషన్ డీలర్లూ.. నమ్మకాన్ని నిలబెట్టండి

రాష్ట్రంలో జూన్ 1వ తేదీ నుంచి రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీని తిరిగి ప్రారంభించనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేసిందని, రేషన్ డీలర్లు ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెట్టి, కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరుకులు పంపిణీ చేయాలని ఆయన కోరారు. జూన్ 1న పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు చెప్పారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న సన్నాహాలను పరిశీలించేందుకు మంత్రి నాదెండ్ల మనోహర్ గురువారం విజయవాడలో పర్యటించారు. మధురానగర్‌లోని 218వ నంబర్ రేషన్ దుకాణంలో నిర్వహించిన ట్రయల్ రన్‌ను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం విజయవాడ సబ్‌కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో పౌరసరఫరాల శాఖ ఏర్పాటు చేసిన చౌకధరల దుకాణాల ఈ-పాస్, వెయింగ్ మెషీన్ల సేవా శిబిరాన్ని పౌరసరఫరాల కమిషనర్ సౌరభ్ గౌర్‌తో కలిసి మంత్రి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విజయవాడ డివిజన్ రేషన్ డీలర్లతో మంత్రి మనోహర్ మాట్లాడుతూ, ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అందుకే రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీని మళ్లీ చేపడుతున్నట్లు తెలిపారు. దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు వారి ఇళ్ల వద్దకే రేషన్ సరుకులు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. "గతంలో రేషన్ డీలర్లు కార్డుదారుల కుటుంబాలకు పెద్ద దిక్కుగా ఉండి సేవలు అందించారు. ఇప్పుడు కూడా అదే స్ఫూర్తితో, మనసుపెట్టి పనిచేసి కార్డుదారులకు గౌరవంగా సేవలు అందించాలి," అని మంత్రి సూచించారు. ప్రతినెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు, ఆదివారాల్లో కూడా రేషన్ దుకాణాలు తెరిచి ఉంచి సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఐదో తేదీలోపే దివ్యాంగులు, వయోవృద్ధులకు ఇంటివద్దకే సరుకులు చేరేలా డీలర్లు చొరవ చూపాలని కోరారు. వాట్సాప్ గ్రూపుల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందించడం ద్వారా కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడవచ్చన్నారు. ఒకవేళ సాంకేతిక సమస్యలు తలెత్తినా, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సరుకుల పంపిణీ ఆగకుండా చూడాల్సిన బాధ్యత డీలర్లపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా రేషన్ డీలర్లు పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. రేషన్ దుకాణాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, సరైన తూకంతో సరుకులు పంపిణీ చేయాలని, ధరలు, స్టాక్ వివరాల బోర్డులను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. ఈ-పాస్, వెయింగ్ మెషీన్ల మరమ్మతుల కోసం ఏర్పాటు చేస్తున్న సర్వీస్ క్యాంపులను సద్వినియోగం చేసుకుని, సరుకుల పంపిణీకి సర్వసన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, డీఎస్‌వో ఎ.పాపారావు, ఏఎస్‌వోలు, పౌరసరఫరాల శాఖ డీటీలు, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ టీమ్‌లో అంతా యువతరమే

**కడప :** నారా లోకేష్ కు పార్టీ పగ్గాలు అప్పగించాల్సిన సమయం ఇది అని సన్నిహితులు చెబుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో నారా లోకేష్ కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పదవి ఇస్తారని ప్రచారం జరుగుతోంది. అయితే లోకేష్ టీం లో ఎవరు అనేది ఇప్పుడు ప్రశ్న. చంద్రబాబు మాదిరిగానే నమ్మకస్తులైన బృందాన్ని లోకేష్ ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉంది. తెలుగుదేశం పార్టీలో లోకేష్ కు ప్రమోషన్ ఖాయమా? వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇస్తారా? టిడిపిలో సీనియర్లంతా ఇప్పుడు ముక్తకంఠంతో కోరుకుంటున్నది అదే. మహానాడు వేదికగా ప్రసంగిస్తున్న నేతలంతా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇదే మంచి సమయం అని చంద్రబాబుకు సూచిస్తున్నారు. తెలుగుదేశం పార్టీకి నాయకత్వ పరంగా ఎటువంటి లోటు లేదు. అపర చాణిక్యుడిగా పేరొందిన చంద్రబాబు ఉన్నారు. కానీ చంద్రబాబు వయసు 75 సంవత్సరాలు దృష్ట్యా.. నారా లోకేష్ కు పార్టీ పగ్గాలు అప్పగించాల్సిన సమయం ఇది అని సన్నిహితులు చెబుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో నారా లోకేష్ కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పదవి ఇస్తారని ప్రచారం జరుగుతోంది. అయితే లోకేష్ టీం లో ఎవరు అనేది ఇప్పుడు ప్రశ్న. చంద్రబాబు మాదిరిగానే నమ్మకస్తులైన బృందాన్ని లోకేష్ ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉంది.వాస్తవానికి టిడిపి ఆవిర్భావ సమయంలో పార్టీలో చంద్రబాబు లేరు. 1983 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన చంద్రబాబు టిడిపి అభ్యర్థి చేతిలో ఓడిపోయారు. అక్కడకు కొద్ది రోజులకే తెలుగుదేశం పార్టీలో చేరారు. 1985 మధ్యంతర ఎన్నికల్లో టిడిపి తరఫున చంద్రబాబు పోటీ చేయలేదు. కానీ పార్టీలో చేరిన నాటి నుంచి తనదైన ముద్ర వేసుకున్నారు. పార్టీ వ్యవహారాలను చూసుకున్నారు. అదే చంద్రబాబు రాజకీయానికి ప్లస్ గా మారింది. చంద్రబాబు టీం లోకి పూసపాటి అశోక్ గజపతిరాజు, అయ్యన్నపాత్రుడు, కళా వెంకట్రావు, కింజరాపు ఎర్రం నాయుడు, యనమల రామకృష్ణుడు, కేఈ కృష్ణమూర్తి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నిమ్మకాయల చినరాజప్ప.. ఇలాంటి నేతలంతా చంద్రబాబు సన్నిహితులుగా ముద్రపడ్డారు. చంద్రబాబుతో పార్టీ వీరు రాజకీయంగా ఎదిగారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన ప్రతిసారి వీరికి ప్రాధాన్యత దక్కుతూనే ఉంది. మీరు కూడా చంద్రబాబు నాయకత్వాన్ని మరింత పెంచుకునేలా చేశారు.అయితే ఇప్పుడు లోకేష్ అటువంటి టీం ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉంది. మరో నాలుగు దశాబ్దాల పాటు టిడిపి ఉనికి చాటుకునేలా ప్రణాళికలు వేస్తున్నారు. అందులో భాగంగానే నారా లోకేష్ కు నాయకత్వ బాధ్యతలు అప్పగించాలన్న డిమాండ్ తెరపైకి వచ్చింది. అయితే చంద్రబాబుకు మాదిరిగా లోకేష్ కు సైతం వలయంగా ఉండే నాయకత్వం ఇప్పుడు అవసరం. ఇప్పటికే లోకేష్ టీం పటిష్ట దిశగా ఉంది. మొన్నటి ఎన్నికల్లో ఆ టీం పనిచేసింది. ఆ టీం కు చెందిన కొంతమంది ఎన్నికల్లో పోటీ చేసి చట్టసభలకు ఎన్నికయ్యారు కూడా. అయితే చంద్రబాబు సన్నిహిత నేతల వారసులు కూడా.. లోకేష్ టీంలో ఉండడం విశేషం.వాస్తవానికి శ్రీకాకుళం నుంచి చిత్తూరు జిల్లా వరకు తెలుగుదేశం పార్టీకి పటిష్ట నాయకత్వం ఉంది. అయితే రాష్ట్రస్థాయిలో పార్టీని నడపడం, సంక్షోభాలను ఎదుర్కోవడం, చిక్కుముడులను తప్పించడం, కార్యకర్తలకు మార్గదర్శక నిలవడం, అధినేతకు నమ్మకస్తులుగా ఉండేవారే ఈ టీంలో తప్పకుండా ఉంటారు.

సంపాదకీయం

# నేతల మాటలు.. రగిలిన మంటలు

బాధ్యతాయుతమైన వ్యక్తులు మాట్లాడే మాటలు, వ్యవహార శైలి సమాజంలో సామాన్య ప్రజానీకానికి ఆదర్శంగా ఉండాలి. రాజ్యాంగబద్ధమైన పదవులలో ఉన్న ఎంఎల్ఏలు, ఎంపిలు, మంత్రులు జాతి గౌరవాన్ని, దేశ సమగ్రతను పెంపొందించే విధం గా మాట్లాడాలి. దురదృష్టవశాత్తు నేడు దేశంలో ప్రజాప్రతినిధులు మాట్లాడే భాష రోజుకురోజుకూ దిగజారిపోతోంది. జాతి ఐక్యతకు పాటుపడుతామని ప్రమాణం చేసిన వారే జాతి సమగ్రతకు హాని కలిగించేలా మాట్లాడుతున్నారు. ఆపరేషన్ సిందూర్ విజయాన్ని పురస్కరించుకొని సైనికుల త్యాగాలను, సామర్థ్యాన్ని కీర్తిస్తూ వారికి అండగా ఉండాల్సిన రాజకీయ నాయకత్వం సైనికులను అవమానకరపు మాటలతో వేధిస్తోంది. కులాలను, మతాలను సైన్యానికి ఆపాదిస్తూ దిగజారుడు మాటలతో దేశపరువును మంటగలుపుతున్నారు. వారానికో ఎపిసోడ్ మాదిరిగా ప్రజా ప్రతినిధులు చేస్తోన్న అడ్డగోలు, రోత వ్యాఖ్యలతో ప్రజలు దిగ్భ్రాంతికి లోనవుతున్నారు. సైన్యాధికారిణి కల్నల్ సోఫియా ఖురేషిపై మధ్యప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి విజయ్ షా నిసిగ్గుగా చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా దేశప్రతిష్టను దిగజార్చాయి. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి మీడియాకు వివరాలు అందించిన కల్నల్ సోఫియా ఖురేషికి మతాన్ని ఆపాదిస్తూ ఉగ్రవాదుల సోదరిగా వర్ణించి దేశగౌరవానికి తలవంపులు తెచ్చాడు. మంత్రి విద్వేషపు మాటలపై మధ్యప్రదేశ్ ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు ప్రవర్తించింది. చివరకు ఆ రాష్ట్ర హైకోర్టు మంత్రి వ్యాఖ్యలను సుమోటాగా తీసుకుని కేసు పెట్టమని ఆజ్ఞాపించటంతో అతని నోటిదూల తీవ్రత తెలుస్తోంది. హైకోర్టు కేసు నుంచి విముక్తి కోసం విజయ్ షా సుప్రీం కోర్టు మెట్లెక్కితే క్షమాపణలు చెప్పమని ఆజ్ఞాపించింది. విజయ్ షా క్షమాపణ చెప్పిన విధానాన్ని కూడా సుప్రీం కోర్టు ఆక్షేపించింది. మనస్ఫూర్తిగా క్షమాపణలు చెప్పడానికి అభ్యంతరం ఏంటని నిలదీసింది. ముగ్గురు సభ్యులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయమని మధ్యప్రదేశ్ డిజిపిని ఆదేశించడంతో సిట్ ఏర్పాటు కాబడి మంత్రి వ్యాఖ్యలపై దర్యాప్తు చేస్తోంది. మంత్రి నోటి దురుసుతనంపై దేశంలోని వివిధ వర్గాల ప్రజలు, మేధావులు నిరసనను వ్యక్తం చేసినప్పటికీ మధ్యప్రదేశ్ ప్రభుత్వం అతనిని మంత్రివర్గం నుంచి తప్పించే ప్రయత్నం చేయలేదు. సుప్రీం కోర్టు ఈ వ్యవహారంలో పలు దఫాలుగా విజయ్ షా వ్యాఖ్యలపై అసహనాన్ని, ఆగ్రహాన్ని వ్యక్తం చేసినప్పటికీ భారతీయ జనతా పార్టీ కేంద్ర నాయకత్వం అతనిపై ఏ చర్యా తీసుకోకపోవడం దేశప్రజలను కలవరపెడుతోంది. ఉత్తరప్రదేశ్ సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు మాజీ ఎంపి రామ్ గోపాల్ యాదవ్ బిజెపి నాయకులకు తానేమి తక్కువ కాదన్నట్లు అవాకులు, చవాకులు పేలాడు. సైనికాధికారులకు కులం, మతం అంటగడుతూ విద్వేషాన్ని రాజేశాడు. కల్నల్ సోఫియా ఖురేషిని మత ప్రాతిపదికపై బిజెపి మంత్రి విమర్శలు చేశాడని తను పనికిమాలిన వ్యాఖ్యలు చేశాడు. కల్నల్ సోఫియా ఖురేషి తోపాటు మీడియా బ్రీఫింగ్‌లో పాల్గొన్న వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, వైమానిక దాడులను వివరించిన ఎయిర్ మార్షల్ ఎకె భారతి కులాలను ఎంచి అనుచితంగా మాట్లాడాడు. రాజకీయ నాయకులు ఓటు బ్యాంకును స్థిరం చేసుకోవడానికి దేశంలో కుల, మత, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టడం పరిపాటి. దేశ రక్షణకోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడి పనిచేసే సైనికుల మధ్య కులాల అడ్డుగోడలు కట్టడం సరైంది కాదనే ఇంగిత జ్ఞానం కూడా అతనికి లేకపోయింది. రేయింబవళ్లు కంటిమీద కునుకు లేకుండా సరిహద్దులో కాపలాకాస్తున్న సైన్యానికి కులాల, మతాల ముసుగు తొడగడంతో పొరుగు దేశాల ముందు దేశం పరువు మసకబారింది. మధ్యప్రదేశ్ మంత్రి మాట్లాడిన మాటల మంటలు చల్లారక ముందే ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జగదీష్ దేవ్డా ప్రజలపై, సైన్యంపై విషం చిమ్మాడు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైనందుకు ప్రజలు, సైన్యం ప్రధాని మోడీ కాళ్లకు మొక్కాలని అవమానించే రీతిలో మాట్లాడాడు. వాస్తవానికి ఇతరులకు గౌరవ మర్యాదలు ఇవ్వడంలో మోడీ ఎప్పుడు ముందుంటారు. ప్రధాని తనను కలవడానికి వచ్చే ప్రతిభావంతుల కాళ్లకు నమస్కారం చేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. మోడీకి ఇటువంటి నేపథ్యం ఉన్న పరిస్థితులలో దేశ ప్రజలు, సైన్యం ప్రధాని కాళు మొక్కాలని ఉప ముఖ్యమంత్రి చెప్పడంలో ఔచిత్యం ఏమిటో తెలియడం లేదు. సైనికులు తమ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి తెలియజేసినందుకు కాళ్లు మొక్కాల్సి ఉండేనా? సైన్యం ధైర్యసాహసాలతో ఉగ్రవాద స్థావరాలు నేలమట్టం చేసి పాకిస్తాన్‌ను కాళ్ళబేరానికి తీసుకొచ్చినందుకు సాగిలపడాలా? ప్రధానమంత్రి తీసుకునే నిర్ణయానికి ప్రజలు, ప్రతిపక్షాలు మద్దతు ఇచ్చి ఐక్యంగా నిలబడినందుకా? మొదలగు ప్రశ్నలకు కమలనాథుల నుంచి సమాధానం ఆశించడం వృథా ప్రయాసే అవుతుంది. దేశవ్యాప్తంగ ఓ వైపు పాకిస్తాన్ కుతంత్రాలను ప్రపంచానికి చాటిచెప్పేందుకు దౌత్యప్రచారానికి కమిటీలను నియమిస్తున్న కేంద్ర ప్రభుత్వం, మరోవైపు దేశంలోపల సైన్యంపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్న తమ నాయకులను అదుపులో పెట్టలేకపోవడం విస్మయం కలిగిస్తోంది. దేశంలో పహల్గాం ఉగ్రదాడి, అనంతరం జరిగిన ఆపరేషన్ సిందూర్ పరిస్థితులపై బిజెపి నాయకులు మాట్లాడే మాటలకు అడ్డూ అదుపు లేకుండాపోతోంది. తాజాగా హర్యానా బిజెపి రాజ్యసభ సభ్యుడు రామచందర్ జంగ్రా ఉగ్రదాడిలో భర్తల ప్రాణాలు కోల్పోయిన మహిళలపై నోరు పారేసుకున్నాడు. భర్తలను కోల్పోయిన మహిళలకు స్ఫూర్తి, వీరోచిత లక్షణాలు లేవని ఉగ్రవాదులను వేడుకునే బదులు తిరగబడాల్సిందని నాలుకకు పని చెప్పాడు. విచక్షణా రహితంగా కాల్పులు జరుపుతున్న ఉగ్రమూకలపై నిస్సహాయులైన మహిళలు ఏ రకంగా పోరాటం చేస్తారో అతని మేధస్సుకే తెలియాలి. గతంలో జాతిపిత మహాత్మా గాంధీని హత్య చేసిన నాథూరామ్ గాడ్సేను దేశభక్తుడిగా పార్లమెంటు సాక్షిగా బిజెపి ఎంపి ప్రజ్ఞా సింగ్ ఠాకూర్ కీర్తించింది. రూ. 100 కోసం రైతు చట్టాల వ్యతిరేక నిరసన దీక్షలో మహిళా రైతులు కూర్చున్నారని ఎంపి కంగనా రనౌత్ ఎగతాళి చేసింది. జాతిపితపై, రైతులపై చేసిన విషపూరిత వ్యాఖ్యలకు గాను ప్రజ్ఞా సింగ్ ఠాకూర్, కంగనా రనౌత్ పై బిజెపి ఆనాడే కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకుని ఉంటే నేడు ప్రజలు, సైనికులు, వితంతువులపై అవమానకర, విద్వేష మాటలు వచ్చి ఉండేవి కావు. కొంతమంది ప్రజాప్రతినిధులు ప్రధాన వార్తా స్రవంతిలో ఉండటానికి ఆలోచన రహితంగా ఏదిపడితే అది మాట్లాడటం, తరువాత క్షమాపణలు చెప్పటం, వ్యాఖ్యలను మీడియా వక్రీకరించిందని బుకాయించటం అలవాటైపోయింది. ఢిల్లీలో జరిగిన ఎన్‌డిఎ పాలిత రాష్ట్రాల సిఎంలు, డిప్యూటీ సిఎంల మీటింగ్‌లో కీలకమైన అంశాలపై మాట్లాడేటప్పుడు సంయమనం పాటించాలని, నోరు జారొద్దని సుతి మెత్తగా మోడీ చేసిన హెచ్చరిక ఏమాత్రం పని చేస్తుందో వేచి చూడాలి. దేశఐక్యత, సంస్కృతి సంప్రదాయాలు, గౌరవ మర్యాదలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పే బిజెపి తమ నాయకులు ఇష్టాను రీతిగా మాట్లాడే మాటలను అదుపు చేయనట్లయితే ప్రజల విశ్వాసాన్ని కోల్పోక తప్పదు.

# దైవసమానులు గుండి రాజర్షి




ఆయన కర్మయోగి. అష్టాదశ పురాణాలను ఔపోసన పట్టి, వేద వేదాంగ సకల శాస్త్రాలపై సాధికారికత కలిగి ఎలాంటి పౌరాణిక సందేహాన్ని అయినా నివృత్తి చేయగలిగిన అపర వేదవ్యాసుడు ఆయన. నిరంతర తపోనిష్టతో, నిత్యభాగవత పారాయణము మందే మునిగి తేలి, సిద్ధిపొందిన తాపసి ఆయన. దివంగత ప్రధాని పి.వి. నరసింహా రావు మొదలు గాగల అగ్ర నేతలు, కవిసామ్రాట్ విశ్వనాథ లాంటి సాంప్రదాయ కవులు, ప్రాచ్య పాశ్చాత్య విద్యావేత్తలు ఎందరి చేతనో పలుమార్లు దర్శింపబడి మహామహులచే పూజింప బడిన పరమ భాగవతోత్తముడు ఆయన. ఆయనే గుండి రాజర్షిగా పేరెన్నిక గన్న గుండి రాజన్న శాస్త్రి. ధర్మపురి క్షేత్ర గోదావరి తీరాన గుడి నిర్మించబడి, విగ్రహ ప్రతిష్ఠ జరిగి, నిత్య పూజలు అందుకుంటున్న దైవ సమానులు గుండి రాజర్షి. భారతీయ ప్రాచీన ఆర్ష విద్యలకు నెలవై, హైందవ సనాతన సాంప్రదాయాలకు పట్టు కొమ్మయై, వేద సంస్కృతి సభ్యతలకు ఆలవాలమై, వరదాయినిగా, భక్తి ముక్తి ప్రదాయినిగా తెలుగునేలపై వాసికెక్కిన, గోదావరి తీరస్త పవిత్ర తీర్థ రాజం ధర్మపురి క్షేత్ర కీర్తి ప్రతిష్టలను, దశదిశలా వ్యాపింప జేశారు, అపర వేదవ్యాసులుగా కీర్తించబడే గుండి రాజర్షి.. వ్యాస, వాల్మీక, కాళిదాస, కాణాద, పైల, జెమిని, పరాశర ఆపస్తంభ అది మునులు ఋషులు, యోగులు, కర్మిష్ఠులు, పరివ్రాజకుల, ఆధ్యాత్మికుల వార సత్వాన్ని కొనసాగిస్తూ, దేవతా పూజలతో, ఆధ్యాత్మిక ఆది భౌతిక కార్యక్రమాలను, అక్షయ నిధులైన పురాణ ప్రవచనాలను, క్షేత్ర రాజం పరిరక్షిస్తూనే ఉంది. ఆ సంప్రదాయ ఆచరణ క్రమంలో "అపర వేదవ్యాసులు" గా పేరెన్నికగన్న రాజన్న శాస్త్రి తన స్వగృహంలో ప్రవచనాలను నిర్వహించగా, దివంగత భారత ప్రధాని పీవీ నరసింహారావు, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, ఆచార్య దివాకర్ల వెంకటావధాని, తెన్నేటి విశ్వనాథం, విశ్వనాథ సత్యనారాయణ లాంటి మహామహులు ఎందరో, ప్రత్యేకించి ఈ క్షేత్రానికి వచ్చి, రాజన్న శాస్త్రి, భాగవత ప్రవచనాలను విని, ఆధ్యాత్మిక లోకాలలో విహరించి, ఆయనకు ప్రణమిల్లిన సంఘటనలు, క్షేత్ర వాసులకు చర్విత చర్వణలే. కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణచే "మ్రోయు తుమ్మెద" లో వర్ణించ బడినట్లుగా, గుండి రాజన్న శాస్త్రి అష్టాదశ పురాణాలను, నిరంతరం అధ్యయనం చేస్తుండగా పాశ్చాత్య పండితులెందరో, పౌరాణిక సందేహ నివృత్తికై శాస్త్రి వద్దకు వెళ్లిన సంఘటనలు, క్షేత్రవాసులకు నిత్యజ్ఞాపకాలే. సాక్షాత్తు "వేదవ్యాస అవతారం"గా భావించబడే రాజన్న శాస్త్రి విగ్రహ ప్రతిష్ట చేసి, ఆలయం నిర్మించి, నిత్య పూజలు జరపడం విశేషం. ధర్మపురి క్షేత్రంలో గుండి లక్ష్మీ నరసింహ ఘనాపాఠి లక్ష్మీ నరసమ్మ దంపతులకు 1893 డిసెంబర్ 9న జన్మించిన శాస్త్రి, గుండి పాపయ్య కుటుంబానికి దత్తపుత్రులైనారు. బాల్యం నుండే ప్రహ్లాదాదుల వలె పరమాత్మ చింతనాపరులై, దివ్య ప్రబంధాదుల గానం చేస్తూ, ప్రాథమిక విద్య ఉర్దూ భాషలో జరిగినా, అష్ట వర్షములకే ఉపనయన సంస్కారులై, గాయత్రీ మంత్రోపాసకులై, వేదాధ్యయనాలు తండ్రి వద్ద చేసి, లీలావతి గణిత సాధన, మంథని చెందిన గట్టు కృష్ణశాస్త్రి వద్ద అమర భాష శాస్త్రాలను నేర్చుకున్నారు. అనంతరం వేద వేదాంగ, శాస్త్ర ఆగమ, ప్రస్థాన త్రయ, సాయణ భాష్య, శాంతి పాఠాలను రామాయణ, భారత, భాగవతాది పురాణాలు, ప్రధానంగా భాగవత బ్రహ్మసూత్రాలను కంఠోపాఠంగా చెప్పగలిగిన, అసాధారణ ధారణ శక్తి సంపన్నులైనారు. స్థానిక లక్ష్మీనరసింహ ఆలయంలో, కొంతకాలం నిరంతర భాగవత సప్తాహ యజ్ఞాలను నిర్వహించారు. ఉష: కాల మందే లేచి, నిత్య గోదావరి స్నానం, సంధ్యావందనం, ధ్యాన, ధారణ, పూజ, ఉపాసన, పారాయణ ఆది సత్కార్యా చరణలు నిత్య కృత్యాలుగా కలిగి ఉండేవారు. సమకాలీన సలక్షణ వేద ఘనాపాటిల సన్నిధిలో, వేదార్థ, ఉపనిషత్, భాష్య ప్రవచనం గావించేవారు. భక్త బృందం సమేతంగా, రాత్రి సత్సంగ, భక్తి మయ జాగరణలు, సంగీత సభలు, సాహితీ గోష్టులు, భజనలతో గడిపేవారు. ప్రధానంగా ధర్మపురి దేవస్థానంలో, వైకుంఠ ఏకాదశి, నరసింహ నవరాత్రులు, శివరాత్రులు, ఉగాది, ఆదిగా పర్వదిన వేడుకలను ప్రారంభించి ఆచరింప చేశారు. పిత్రార్జితములను, దానధర్మాలకు సన్మానాలకు ధారపోసి, దాన గుణం సంపన్నులైనారు. బాలబాలికలచే, సంస్కృతం మాట్లాడింప చేస్తూ బాలురను శృతి, స్మృతి, పురాణ, కావ్య భక్తిరస ప్రధాన శ్లోకాలు, పద్యాలను కంఠస్తం చేయించేవారు. 1966 విజయదశమి నాడు క్షేత్ర రామలింగేశ్వరాలయంలో, సంస్కృతాంధ్ర డిగ్రీ ప్రాచ్య కళాశాల ప్రారంభించి, ప్రాణప్రతిష్ట గావించారు. నాటికీ, నేటికీ ఈ కళాశాల వేలాది మంది భాషా పండితుల తయారీ కేంద్రంగా భాసిల్లుతుండడానికి కారణ భూతు లైనారు. దేశ విదేశీయులు, శాస్త్రి దర్శనం చేసుకొని, పలు సందేహాలు నివృత్తి చేసుకునేవారు. శ్రీ శ్రీ శ్రీ శృంగేరి, కంచి కామకోటి, పుష్పగిరి, హంపి, పీఠాధిపతులు, శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ పెద్ద జీయర్ స్వామి, తదితర జగద్గురు వులు క్షేత్రానికి విచ్చేసిన అన్ని సందర్భాలలోనూ, వారి సన్నిధిన అష్టాదశ పురాణ సందర్భాలను ప్రవచించి, వారిచే సన్మానితులు అయినారు. పి.వి. నరసింహా రావు, బూర్గుల రామకృష్ణారావు, మర్రి చెన్నారెడ్డి, దామోదరం సంజీవయ్య తెన్నేటి విశ్వనాథం, విశ్వనాథ సత్యనారాయణ, దివాకర్ల వెంకటావధాని, బిరుదు రామరాజు, మార్కండేయ శాస్త్రి, కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, మల్లాది చంద్రశేఖర శాస్త్రి తదితరులు, పలుమార్లు రాజర్షి వద్దకు ఏతెంచి పునీతుల మైనా మని భావించి, అపర వేదవ్యాసులుగా కీర్తించిన సందర్భాలు అనేకానేకాలు. 84 సంవత్సరాలు జీవించి, ధర్మపురి వాసులను సన్మార్గమున నడిపి, 1975 మే 30న జీవన్ముక్తులై శివైక్యం పొందారు. శాస్త్రి మనమడు గుండి విష్ణు ప్రసాద్ చొరవతో, ఆయన సతీమణి ప్రొఫెసర్ వారిజా రాణి సంపాదకత్వంలో, లబ్ద ప్రతిష్టులైన వారి ప్రత్యేక వ్యాసాలతో అపూర్వ, అపురూప, అమూల్య పుస్తకం అచ్చు వేసి, రాజర్షి గురించి పలు అంశాలు పొందు పరచ గలిగారు. "భగవత్ సాన్నిహిత్య సాధనకు సాధువులే కానక్కరలేదని, కౌటింబిక జీవన విధానంలోనూ, భగవానుని భక్తితో కొలిస్తే, ముక్తి లభించగలదని", కొత్త సంప్రదాయానికి పురుడు పోసి, నిత్య నిరంతర పురాణ ప్రవచనాలు నిత్యానందంగా భావించి, సిద్ధి పొందిన తాపసి రాజ రుషికి గోదావరి తీరాన, రామమందిర సమీపాన, స్థిర విగ్రహ ప్రతిష్ట గావించి, గుడి కట్టి నిత్య పూజలు నిర్వహించడం, ధర్మపురి వాసులు చేసుకున్న పురాకృత సుకృతం.

# తెలుగు సాహిత్యానికి తత్వశిఖరం



తెలుగు సాహిత్యాన్ని తన అద్భుత కవిత్వంతో, లోతైన విమర్శలతో, విశ్లేషణాత్మక వ్యాసాలతో కొత్త దిశల్లో నడిపించిన మహాకవి గుంటూరు శేషేంద్ర శర్మ. ఆయన కేవలం ఒక కవి మాత్రమే కాకుండా, సమాజంలో చైతన్యాన్ని రేపే ఒక విప్లవాత్మక శక్తి. ఆధునిక తెలుగు కవిత్వానికి ఊతమిచ్చిన మహోన్నత వ్యక్తిత్వం. శేషేంద్ర సాహిత్య ప్రపంచం వర్ణనాత్మకత, తత్త్వచింతన, సామాజిక చింతన, భాషా వైవిధ్యం, అంతర్జాతీయ దృక్పథం లతో విస్తరించి ఉంది. శేషేంద్ర శర్మ జననం 1927 అక్టోబర్ 20న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం నాగరాజుపాడు గ్రామంలో జరిగింది. ఆయన తండ్రి సంస్కృత సాహిత్యంలో ప్రావీణ్యం కలిగిన పూజారి గుంటూరు సుబ్రహ్మణ్య శర్మ. చిన్ననాటి నుంచే శేషేంద్రకు వేదాలు, ఉపనిషత్తులు, సంస్కృతం మీద మక్కువ పెరిగింది. విద్యాభ్యాసం తొటపల్లి గూడూరు పాఠశాలలో ప్రారంభమై ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రుడిగా, మద్రాసు లా కాలేజీ నుండి న్యాయ శాస్త్రంలో డిగ్రీతో కొనసాగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో మునిసిపల్ కమిషనర్‌గా ఉద్యోగం చేసినప్పటికీ, సాహిత్యపట్ల ఆయన ఆసక్తి ఎప్పటికీ తగ్గలేదు. శేషేంద్ర శర్మ సాహితీ ప్రస్థానం అసాధారణం. ఆయన కవిత్వంలో ఉన్న అద్భుత ఊహాశక్తి, సామాజిక చింతన, తత్త్వ విచారణ, వ్యక్తిత్వ విశ్లేషణ తెలుగు కవిత్వాన్ని కొత్త శిఖరాలకు చేర్చింది. కేవలం రూపకాలు, అలంకారాలతోనే కాదు, కవిత్వంలో లోతైన భావాలను మేళవించి సమాజాన్ని ఆలోచింపజేసే విధంగా రచనలు చేశారు. తన కవిత్వంలో తర్కం, ఆచారవిచారం, చరిత్ర బోధ, తత్త్వచింతన మేళవించి ఒక ప్రత్యేక శైలిని రూపొందించారు. "నా దేశం – నా ప్రజలు" అనే కావ్యం శేషేంద్రగారిని దేశవ్యాప్తంగా ప్రాచుర్యంలోకి తెచ్చింది. ఇందులో సామాజిక అసమానతలు, దేశభక్తి, మానవీయత వంటి అంశాలను రసప్రధంగా, ఆవేశ పూరితంగా వ్యక్తీకరించారు. "మంథర", "షోడశి – రామాయణ రహస్యాలు", "ఆధునిక మహాభారతం", "స్వర్ణహంస", "సముద్రపు రెక్కలు", "నెమలికన్ను" వంటి రచనలు శేషేంద్రను ఆధునిక తెలుగు సాహిత్యంలో దృఢంగా నిలిపాయి. "మంథర"లో భారతీయ తత్త్వశాస్త్రం పట్ల ఆయన అవగాహన, అంతరంగా పొందిన అనుభూతులు ప్రతిఫలిస్తాయి. "షోడశి"లో రామాయణంలోని రహస్యాలను లోతుగా పరిశీలిస్తూ శ్రీవరాలను సరికొత్త దృక్పథంలో ఆవిష్కరించారు. శేషేంద్ర వచన కవిత్వం కేవలం వర్ణనాత్మకతకు పరిమితం కాకుండా, జాతీయ మరియు అంతర్జాతీయ సాహిత్య ధోరణులను అద్భుతంగా మిళితం చేసింది. అందులో భాషా వైవిధ్యం, సంస్కృత పదసముపేతం, ప్రతీకలు, చిహ్నాల విశేష ప్రయోగం, శబ్ద సౌందర్యం సమ్మేళనం సాహితీ పాఠకులను విశేషంగా ఆకర్షిస్తుంది. కవిత్వం అంటే కేవలం భావాలను వ్యక్తీకరించడం మాత్రమే కాదు, అది ఒక చైతన్య ప్రవాహం అని ఆయన నిరూపించారు. శేషేంద్ర కవిత్వం మనసుకు హత్తుకునే రూపంలో, ఒక వేళ వినిపిస్తే సంగీతంలా, చదివితే తత్త్వ రససుధగా అనిపిస్తుంది. "సముద్రం నా పేరు", "గొరిల్లా", "మండే సూర్యుడు", "కవిసేన మేనిఫెస్టో", "రక్తరేఖ", "కాలరేఖ", "జనవంశమ్" వంటి రచనలు కాలంతో పోరాడే కవిత్వానికి, సమాజాన్ని చైతన్యపరిచే సాహిత్యానికి ప్రతీకలు. శేషేంద్రకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు (1994లో "నా దేశం – నా ప్రజలు"కు), తెలుగు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్, కలకత్తా రాష్ట్రీయ హిందీ అకాడమీ అవార్డు, విశ్వకవి పురస్కారం లాంటి అనేక ప్రతిష్టాత్మక బహుమతులు లభించాయి. కవిసేనాని, కవి చక్రవర్తి, రాష్ట్రేంద్రులాంటి బిరుదులు ఆయన సాహిత్య ప్రస్థానానికి గౌరవ తీర్థాలు. శేషేంద్ర శర్మ కేవలం కవి కాదు – తత్త్వవేత్త, చింతకుడు, సమాజానికి మార్గదర్శకుడు. ఆయన రచనలు తెలుగులోనే కాదు, అనేక భాషల్లోకి అనువదించబడి విశ్వ సాహిత్యంలోనూ తనదైన స్థానం సంపాదించు కున్నాయి. 2007 మే 30న ఆయన భౌతికంగా మన మధ్యనుండి వెళ్లిపోయినా, ఆయన సాహిత్యమూర్తి తెలుగువారి హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోతుంది. తెలుగు సాహిత్య చరిత్రలో శేషేంద్ర శర్మ ఒక మహానామం. ఆయన కవిత్వం, విమర్శ, తత్త్వచింతనలు ఈ తరానికి మాత్రమేకాదు, రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలవనున్నాయి.

# భారతీయ జర్నలిజం ఆద్యుడు

రెండు దశాబ్దాలకు పూర్వం ఆంగ్లం, పార్సియన్ లాంటి భాషల్లో మాత్రమే పాఠకులకు పత్రికలు అందుబాటులో ఉండేవి. హిందీ భాష అత్యధికంగా మాట్లాడే భారతంలో నాడు హిందీలో పత్రికలు ఉండేవి కాదు. ఈ లోటును గ్రహించిన కాన్పూర్‌కకు చెందిన పండిట్ జుగల్ కిషోర్ శుక్లా 30 మే 1826 రోజున కొల్‌కతాలో తొలిసారిగా "ఉదంత్ మార్తాండ్ (ఉద్యమించే సూర్యుడు)" అనే వార పత్రికను అందుబాటులోకి తేవడంతో భారతీయ భాషల్లో పత్రికల విప్లవం ప్రారంభమైంది. ఈ మహత్తర సంఘటనకు గుర్తుగా ప్రతి ఏట 30 మే రోజున "హిందీ జర్నలిజం దినోత్సవం (హిందీ జర్నలిజమ్ డే)"ను పాటించుట ఆనవాయితీగా మారింది. ఈ వేదిక ఆధారంగా హిందీ జర్నలిస్టులు, ఎడిటర్లు, ఫోటోగ్రాఫర్లు, కరస్పాండెంట్లు లాంటి వర్గాల త్యాగాలు, అంకితభావాలను గుర్తు చేసుకోవడంతో పాటు విధి నిర్వహణలో ప్రాణాలు సహితం కోల్పోయిన వారికి నివాళులు అర్పించడం జరుగుతుంది. నాడు హిందీ పాఠకులు తక్కువగా ఉండడంతో పాటు ఆర్థిక ఇబ్బందుల కారణంగా కేవలం 79 వారాలు మాత్రమే పత్రికలను విడుదల చేసి ఆ తర్వాత ఆపి వేయడం జరిగింది. అయినప్పటికీ నాడు జుగల్ కిషోర్ శుక్లా నాటిన చిన్న హిందీ పత్రిక బీజం కాలక్రమంలో విస్తరించి నేడు పాఠకులకు అనేక రకాలైన పత్రికలు, ఆన్‌లైన్ పత్రికలు, టీవీ చానెల్స్ లాంటివి అందుబాటులోకి రావడం జరిగింది. పత్రిక అంటే సమాచార వితరణ మాత్రమే కాదని, ఇవి ప్రజలను ఏకం చేసే శక్తివంతమైన మాధ్యమాలని, సమస్యలను పరిష్కరించే వేదికలని తెలుసుకోవాలి. నేటి పత్రికలు మానవ హక్కులు, సజావుగా ఎన్నికల నిర్వహణ, విద్య, సమకాలీన అంశాలు, రాజకీయం, సామాజిక సమస్యలను బహిరంగ పరిచే వేదికలుగా అమూల్య సేవలను అందిస్తున్నాయి. 1826లో ప్రారంభమైన తొలి హిందీ పత్రిక తర్వాత దినదినం అభివృద్ధి చెందుతూ నేడు వందల, వేల పత్రికలు అందుబాటులోకి వచ్చాయి దైనిక్ జగరన్, అమర్ ఉజాల, హిందూస్థాన్, రాజస్థాన్ పత్రిక లాంటివి అనేకం పాఠకులకు సమాచార, విద్య, విజ్ఞాన, సామాజిక చైతన్య విందులను వడ్డిస్తున్నాయి. 1990ల్లో హిందీ టీవీ చానెల్స్ అందుబాటులోకి రావడం, తర్వాత యూట్యూబ్ చానెల్స్, మొబైల్ ఆప్‌లు లాంటి రావడంతో నేడు అరచేతిలో అన్ని పత్రికలు ఇమిడిపోయాయి. హిందీ జర్నలిజం దినం వేదికగా యూనివర్సిటీలు, పత్రికా సంస్థలు, ప్రెస్ క్లబ్‌లు, పాఠక సంఘాలు పలు చైతన్య కార్యక్రమాలను నిర్వహించాలి. డిజిటల్ ఏఐ టెక్నాలజీ కొత్తపుంతలు తొక్కుతున్న వేళ నేడు పత్రికల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతూ పలు సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి.

# శాశ్వత మంచినీటి సౌకర్యం కల్పించాలి





అనంతగిరి మే. 29.(ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్.శంకర్. మారుమూల గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజన వాసులకు పరిశుభ్రత గల మంచినీటి సౌకర్యం లేకపోవడంతో తరచూ వ్యాధుల బారినపడి మృత్యువాత పడి మృతి చెందుతున్న సందర్భాలు ఉన్నాయి. మండలంలో అనంతగిరి గ్రామపంచాయతీ పరిధి మద్దె గరువు గ్రామ ప్రజలకు శాశ్వతమైన మంచినీటి సౌకర్యం లేకపోవడం తీవ్రమైన ఇబ్బందులు పడుతూ గ్రామానికి సమీపాన గల కలుషితమైన ఊట గెడ్డ నీరునే అన్ని అవసరాలకు ఉపయోగించు కుంటుదాహం తీర్చుకుంటున్నామని..మద్దెగరువు గ్రామస్తులు సుబ్బారావు.దామోదర్ గురువారం నాడు గ్రామంలో విలేకరులకు తెలిపారు. గ్రామస్తుడు దామోదర్ మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం మూడు కిలోమీటర్లు దూరానగల కొండవాలు ప్రాంతంలో నాలుగు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి మంచినీటి బావి. పంచాయితీ ఏర్పాటు చేసిందని ఏర్పాటు చేసిన బావి.ఎంత మాత్రం గ్రామస్తులకు ఉపయోగపడలేదని. ప్రస్తుతం బావి వృధాగాఉండి బావినిండా కలుషితమైన నీరు చేరి కప్పలు.పాములు బావి లోపల మృతి చెంది ఉండడంతో. దుర్వాసన వస్తుందని.దామోదర్ తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు పాలకులు. అధికారులు వృధా చేశారు తప్ప నిధులు వినియోగం వల్ల లేదని. అదేవిధంగా లక్ష 60.వేల రూపాయలు. ఖర్చుపెట్టి ఊట నీరు ప్రవహిస్తున్న ప్రాంతము నుండి మంచినీటి



గొట్టాలు ఏర్పాటు చేసి నా మాట వాస్తవమేనని. అయితే గొట్టాలు మాత్రం నాసిరకం కావడంతో గొట్టాలు కుమద్య.మధ్యలో రంధ్రాలు ఏర్పడి కొద్దిపాటి వస్తున్న నీరు కూడా మధ్యలో వృధా అయిపోయి గ్రామానికి నీరు రావడంలేదని తెలిపారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల అంతంత.మాత్రంగా నీటికి ఇబ్బంది లేదని.మిగతా కాలంలో తీవ్రమైన మంచినీటి ఎద్దడి ఉంటుందని సంబంధిత శాఖ అధికారు

# ఆచార్య నాగార్జునుడి విగ్రహ ఆవిష్కరణ

**బౌద్ధ ధర్మానికి పునర్జీవం**
**ఆచార్య నాగార్జునుడు విగ్రహాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ జె,వెంకట మురళి....**

బాపట్ల, మే 29 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్) ప్రాచీన తత్వవేత్త, బౌద్ధ మేధావి ఆచార్య నాగార్జునుడి విగ్రహాన్ని బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం యాజలి గ్రామంలో గురువారం ఆవిష్కరించారు ఈ కార్యక్రమాన్ని ఫోరమ్ ఫర్ బెటర్ బాపట్ల సంస్థ నిర్వహించగా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి హాజరయ్యారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బౌద్ధ ధర్మం నాగార్జునుని సంస్మృతి పునరుత్తానానికి ఇది శుభ సంకేతం అని పేర్కొన్నారు నాగార్జునుడు శూన్యవాద తత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసి భారత దేశానికి రెండవ బుద్ధుడిగా గుర్తింపు పొందారు అని ఆయన గుర్తు చేశారు కలెక్టర్ వివరించిన ప్రకారం నాగార్జునుని కావ్యాలు శాతవాహనుల కాలంలో ప్రాచుర్యంలోకి వచ్చాయి ఆయన పేరుతో నిర్మించబడిన నాగార్జునసాగర్ డ్యాం విశ్వవిద్యాలయం వంటి వారసత్వాన్ని ప్రజలు గర్వంగా గుర్తించాలని కలెక్టర్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆర్డీవో లవన్న, డిపిఓ ప్రభాకర్రావు, ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు, తహసిల్దార్ సుందరమ్మ, ఎంఈఓ విజయశ్రీ, కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు, సభ్యులు జీవి గురజాల



శ్రీనివాసరావు, కె.నరసింహారావు, కరణం రవీంద్ర, లక్కాకుల వెంకటరావు, కేశవులు, సూరిబాబుతోపాటు గ్రామ సర్పంచ్ నాదెండ్ల భాను ప్రసాద్, ఉపసర్పంచ్ ఇక్కుర్తి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో నాగార్జునుడి విగ్రహం ఏర్పాటవడం గ్రామస్తులకు గర్వకారణంగా నిలుస్తుందని పలువురు భావనలు వ్యక్తం చేశారు

# ఉపాధికూలీల బకాయి వేతనాలను తక్షణమే విడుదల చేతలు

**కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేతా గోపాలన్.**

పోదూరు / ఆచంట.మే 29,(ప్రజాజ్యోతి న్యూస్. (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ). ఉపాధికూలీల బకాయి వేతనాలను తక్షణమే విడుదల చేయాలని,ఉపాధి హామీ కార్మికులకు గత ఆరు వారాలుగా డబ్బులు పడకపోవడంతో ఆయా కుటుంబాలు ఆర్థకలతో అలమటిస్తున్నాయని కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేతా గోపాలన్ అన్నారు. ఉపాధి హామీ పర్యటన లో భాగంగా గురువారం కరుగోరుమిల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలను కలిసి వారితో కొద్దిసేపు మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు బకాయిలు ఉన్న వేతనాలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధిహామీలో పనికి కొలతలు పెట్టి వేతనాన్ని చెల్లించడంలో శ్రమ దోపిడీకి పాల్పడుతున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నీరు గార్చేలా చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తిండి అయినా పెట్టండి పనైనా చూపండి అనే నినాదంతో దేశవ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సంఘం వామపక్షాలు చేసిన పోరాటాల ఫలితంగా 2005 సంవత్సరంలో కేంద్రంలో కమ్యూనిస్టుల మద్దతుతో అధికారంలోకి వచ్చిన యూపీఏ వన్ ప్రభుత్వం పాలనలో ఉపాధి హామీ చట్టం పురుడుపోసుకుందన్నారు. ఈ పథకం కూలీలకు ఒక వరంలా ఉందన్నారు. ఉపాధి హామీ



చట్టాన్ని నిర్వీర్యం చేయాలని కేంద్రం ప్రభుత్వం మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని వీటిని తిప్పికొట్టేందుకు జులై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెకు ఉపాధి హామీ కూలీలు అండగా నిలిచి ఈ చట్టాన్ని పరిరక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేతలు కత్తుల శ్రీను కంకిపాటి వెంకటేశ్వరరావు, యాకోబు, వెంకటలక్ష్మి, నాగలక్ష్మి, మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్. కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిరుద్యోగ యువత కు ఉచిత కంప్యూటర్ శిక్షణ.

శృంగవరపుకోట రిపోర్టర్ సురేంద్ర. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సుపై ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ కేశవరావు మరియు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ డాక్టర్ జి ఈరన్న సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కోర్సుకు 18 నుంచి 30సంవత్సరాలు గల టెన్త్ క్లాస్ నుండి డిగ్రీ పూర్తి చేసిన యువతి యువకులు అర్హులని, ఆసక్తిగల విద్యార్థులు కళాశాలకు వచ్చి జూన్ 4వ తేదీ లోపల రిజిస్టర్ చేసుకోవాల్సిందిగా తెలిపారు. మరిన్ని వివరాలకు 7995691295 సంప్రదించగలరు.

## శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం వద్ద అన్న సమారాధన



పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ మే 29 పోలవరం గ్రామంలో శ్రీ షిరిడి సాయిబాబా వారి ఆలయం వద్ద అమెరికా వాస్తవ్యులు ఆకుల బంగారు రాజీవ్, లక్ష్మీ సౌజన్య, కుమారుడు ప్రణీత్ జన్మదినం సందర్భంగా అన్న సమారాధన చేయుచున్నారు. వారిని వారి కుటుంబ సభ్యులకు శ్రీ దత్తాత్రేయ సాయిబాబా వారి కరుణా కటాక్షలు ఆశీస్సులు కలగజేయాలని ఆలయ కమిటీ శ్రీదత్తసాయి సేవాసంఘం కోరుకుంటున్నాము.

## శ్రీరిడిసాయిబాబాకు వెండి కిరీటం బహుకరణ



పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ మే 29 పోలవరం లో అఖండ గోదావరి నది తీరంలో గల శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం లో పోలవరం వాస్తవ్యులు పెంటపాటి వీర వెంకటేశ్వరరావు, కళావతి, కుమారుడు వినీత్ ,కుమార్తె సౌమ్య, కుటుంబ సభ్యులు సాయిబాబా కి వెండి కిరీటాన్ని బహూకరించారు. వారి కుటుంబ సభ్యులకు ఆ శ్రీ షిరిడి సాయిబాబా కరుణా కటాక్ష దివ్య ఆశీస్సులు కలగజేయాలని ఆలయ కమిటీ కోరారు.

## జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో నూతన కోర్సులు...



మే 29,తిరుపతి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి) జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, తిరుపతి వారు దూరవిద్యా విభాగం (డిస్టెన్స్ ఎడుకేషన్) ద్వారా సంస్కృతములో సర్టిఫికేట్ కోర్స్, డిప్లొమా కోర్స్ మరియు ప్రాక్-శాస్త్రి కోర్సులలో చేరుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు, చివరి తేది. 08-06-2025. సంప్రదించవలసిన ఫోన్ నం. 9440626562.

## యస్వీయూ ఇంజనీరింగ్ కళాశాలలో పలు కోర్సులకు ఎన్.బి. ఏ. గుర్తింపు



మే 29, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి) శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అంతర్భాగంగా వున్న శ్రీ వేంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలోని పలు కోర్సులకు న్యూఢిల్లీలోని మానవ వనరుల శాఖ ఆధ్వర్యంలోని 'నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడేషన్' సంస్థ గుర్తింపును అందించింది. యస్వీయూలో ఇంజనీరింగ్ కళాశాలను 2025, మే నెల 7,8,9 తేదీలలో ఎన్.బి.ఏ. బృందం పరిశీలించింది. విశ్వవిద్యాలయ నిర్వహించే సివిల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ %౮% కమ్యూనికేషన్స్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్ %౮% ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాలను సందర్శించింది. ఈ ఐదు శాఖలకు 2025 నుండి 2028 వరకు మూడు సంవత్సరాలు అనుమతి ఇచ్చింది. శ్రీ వేంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల ఈ ఐదు కోర్సులను ఎన్. బి. ఏ. కమిటీ ముందు పెట్టింది. ఆయాశాఖల్లో బోధన, విద్యార్థుల పరీక్షా ఫలితాలు, అవస్థాపన సౌకర్యాలు వంటి వాటిని ఆధారంగా చేసుకుని ఈ గుర్తింపునిచ్చారు. నిన్న ప్రకటించిన జాబితాలో యస్వీయూ ఇంజనీరింగ్ కళాశాలకు ఎన్. బి. ఏ. గుర్తింపు రావడం పట్ల యస్వీయూ ఉపకులపతి ఆచార్య చిప్పాడ అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు హర్షం వ్యక్తం చేశారు.ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి. శ్రీనివాసులను, కోఆర్డినేటర్ ఆచార్య వెంకట రామయ్య, డీన్,ఆచార్య దామోదర్ రెడ్డి , ఆచార్య రమాశ్రీ , అధ్యాపక సిబ్బందిని వారు అభినందించారు.

## కడప మహానాడుకు పోటెత్తిన టిడిపి శ్రేణులు



మే 29, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి) : కడపలో టిడిపి మహానాడు గత రెండు రోజులుగా అంగరంగ వైభవంగా జరుగుతున్న విషయం విధితమే. ఈ క్రమంలో ఆఖరి రోజు అయిన గురువారం నాడు ఎడిపై స్కూల్ అధినేత ప్రణీత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రణీత్ పెనుమాడు ఆధ్వర్యంలో తిరువూరు ఎడిపై స్కూల్ నుండి దాదాపుగా 150 మంది టిడిపి అభిమానులు కడప మహానాడుకు బయలుదేరారు. వీరికి ఆహార పానీయాల ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకున్నారు. సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రణీత్ పెనుమాడు సహకారంతో మహానాడులో పాల్గొనడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు.

## ఎస్ కోట బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరంలో

# టోర్నమెంట్ జోరుగా హుషారుగా





**శృంగవరపుకోట ప్రజా జ్యోతి రిపోర్టర్ సురేంద్ర.** శృంగవరపు కోట కేంబ్రిడ్జ్ నారాయణ పాఠశాలలో గత 29 రోజులుగా ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు,వారి మిత్రబృందం, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ల సహకారంతో జరుగుచున్న వేసవి బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరం చివరి దశకు చేరుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న టోర్నమెంట్ క్రీడాకారుల మధ్య జోరుగా హుషారుగా సాగుతుందని చీఫ్ కోచ్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు తెలిపారు. క్రీడాకారులు ఈ నెల రోజులు వారు నేర్చుకున్న బ్యాడ్మింటన్ ( టాస్, డ్రాప్, స్మాష్, బ్యాక్ హ్యాండ్, ఫోర్ హేడ్ ) వంటి కౌసలాలను ప్రదర్శిస్తూ చిన్నపాటి వర్షపు జల్లులను కూడా లెక్కచేయకుండా ఆనందోత్సాహాల మధ్య నువ్వా నేనా అన్న రీతిలో పోటాపోటీగా నియమ నిబంధనలను పాటిస్తూ టోర్నమెంటు సాగుతుంది. సబ్ జూనియర్స్ జూనియర్స్ సీనియర్స్ సూపర్ సీనియర్స్ మధ్య సింగిల్స్ డబుల్సు పోటీలు ఉత్సాభరిత వాతావరణంలో క్రీడాకారుల ఆనందాలకు అవధులు లేకుండా ఉన్నాయని, ఈ మధ్యలో ఇదే శిక్షణ శిబిరంలో కోచ్ శ్రీరాములు వద్ద బ్యాడ్మింటన్ లో శిక్షణ పొంది, ఉన్నత చదువులు చదువుకున్న దేవికారాణి అనే అమ్మాయి ప్రస్తుతం హైదరాబాదులో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా ఉద్యోగం చేస్తూ గేమ్ పై ఉండే మమకారానికి గుర్తుగా ఆమె తండ్రి కిరణ్ తో కలిసి శిక్షణ శిబిరానికి వచ్చి చిన్ననాటి బ్యాడ్మింటన్ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ, ప్రస్తుతం ఇదే శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న రాష్ట్రస్థాయి క్రీడాకారిని భరణికాన హారిక కు 5000 వేల రూపాయల విలువైన యోనెక్స్ రాకెట్ను క్రీడాకారుల చప్పట్లు మధ్య అందజేశారు. అనంతరం క్రీడాకారులకు తండ్రి కిరణ్ తో కలిసి క్రీడాకారులకు పౌచికాహారం గ్రుడ్డు, పాలు పంపిణీ చేశారు. శుక్రవారంతో ఈ టోర్నమెంటు ముగుస్తుందని శనివారం సాయంత్రం నాలుగు గంటలకు ముగింపు కార్యక్రమంలో ఈ టోర్నమెంట్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధానో ఉత్సవం ఉంటుందని శ్రీరాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్ మహమ్మద్ ఖలీల్ ఉల్లా, ఇతర కోచ్ లు బి.హారిక, పి మౌనిక, శ్రీహరి చందన్, కుశల్ కుమార్, జాన్సన్, సుమన్,శశి, భార్గవ్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పంటకాల్వల పనులు వేగవంతం చేయండి

నీళ్లు అందాలంటే కాల్వలు సిద్ధంగా ఉండాలి
పంటలకు ప్రాణవాయువు - పూడికతీతకు ప్రాధాన్యం....
రైతుకు నీరు అందాలి వర్షాల ముందే పని పూర్తి కావాలి....
ప్రతి నీటి బొట్టు వెనుక కృషి కనపడాలి....
చెత్తలో సంపద ఉంటే శుభ్రత మనవెంటే....
పరిశుభ్రత అంటే బాధ్యత....
చెత్తను తగ్గించాలి, చెడును దూరం చేయాలి....
జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి....







**బాపట్ల, మే 29 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల జిల్లా కర్లపాలెం మండలంలో పంటకాల్వల పూడికతీత, మరమ్మతుల పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. తిమ్మరాజుపాలెం కాల్వకు రూ.12 లక్షలతో భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. జిల్లాలో మొత్తం 454 పనులకు రూ.12.59 కోట్ల నిధులు ప్రభుత్వం విడుదల చేసినట్లు తెలిపారు.దమ్మన్నవారిపాలెంలోని చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, చెత్తను తడి%-%పొడి అని వేరు చేయాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల పరిశుభ్రతపై అధికారుల పనితీరు కనిపించకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పట్ల బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ తెలియజేశారు ఈ కార్యక్రమంలోఆయన వెంట జలవనరుల శాఖ ఎస్ఈ వెంకటరత్నం, డిపిఓ ప్రభాకర్, బాపట్ల ఇంచార్జి ఆర్డీవో లవన్న, డిఈ జాకిర్, ఎండిఓ ఏ శ్రీనివాసరావు, తహసిల్దార్ సుందరమ్మ, తదితరులు ఉన్నారు.

## సామాన్య వ్యక్తులఅనంతగిరిసెంటర్లో టిఫిన్ చేస్తున్న అనంతగిరి ఎమ్మార్వో.



**అనంతగిరి మే. 29 ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్.శంకర్.** అనంతగిరి మండల రెవెన్యూ శాఖ అధికారి.అయినప్పటికీహోదాను మరిచి ఒక సామాన్య వ్యక్తుల గురువారం నాడుఅనంతగిరి టిఫిన్ సెంటర్ కి వచ్చి సదాసిద గాఅనంతగిరి ఎమ్మార్వో వంతల మాణిక్యం టిఫిన్ చేస్తున్న దృశ్యం స్థానిక ప్రజలను ఆశ్చర్యానికి. గురి చేసింది. ఈ రోజుల్లో కూడా ఇలాంటి మానవత్వం. మంచితనం ఉన్న అధికారులు ఉన్నారా. అనే సందేశం ప్రజల్లో కలుగుతుంది. రెవెన్యూ సమస్యలు మీద కార్యాలానికి వెళితే మర్యాదపూర్వకంగా పిలిచి సమస్యలను అడిగి తెలుసుకుని. పరిష్కారానికి మార్గం చూపుతారని ప్రజలు విశ్వసిస్తున్నారు. కొంతకాలం పాటు ఇలాంటి అధికారిమండలంలో పనిచేస్తే సమస్యలు తొలగిపోతాయని మండల వాసులు అంటున్నారు. ఈ విధంగా మండలానికి ఎం.పి.డి.వో కుమార్. అనంతగిరి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ ఉన్నారు.

## ఉపాధి హామీ శ్రామికులకు మజ్జిగ పంపిణీ చేసిన కూటమి నాయకులు.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి (కొట్టి రామం ) మే 29.** మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు ఆదేశాల మేరకు పాలకొల్లు నియోజకవర్గంలో జరుగుతున్న ఉపాధి హామీ శ్రామికులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం లో భాగంగా వేడంగిలో శుక్రవారం స్థానిక టీడీపీ నాయకులు జనసేన, బిజెపి నాయకులతో కలిసి ఉపాధి హామీ శ్రామికులకు మజ్జిగను పంపిణీ చేశారు.. టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు బాలం పురుషోత్తం టీడీపీ నాయకులు బొలిశెట్టి విశ్వేశ్వరరావు జక్కంశెట్టి వీరబ్రహ్మం జనసేన బిజెపి,నాయకులు పంచాయతీ కార్యదర్శి సీతారామరాజు ఫీల్డ్ అసిస్టెంట్ హేమలత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పర్యావరణం మిగలాలంటే పరిశ్రమల బాధ్యత తప్పనిసరి: కలెక్టర్





**బాపట్ల మే 29 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** జిల్లాలో పరిశ్రమలు రిసార్ట్స్ పర్యావరణాన్ని దెబ్బతీయకుండా నడిపించుకోవాలని కలెక్టర్ జె.వెంకట మురళి స్పష్టం చేశారు గురువారం కలెక్టరేట్‌లో ఆక్వా పరిశ్రమలు హోటళ్లు రిసార్ట్స్ యజమానులతో సమీక్ష నిర్వహించారు ఆక్వా యూనిట్లలో వ్యర్థాలు పంటకాల్వల్లోకి వదిలే ప్రక్రియను తక్షణం నిలిపివేయాలని అర ఎకరా భూమిలో వ్యర్థ నిల్వ కేంద్రం ఏర్పాటు చేయాలని ఆదేశించారు లైసెన్స్ లేని ఏడు హేచరీలు నెలలోగా అనుమతులు తీసుకోవాలని పేర్కొన్నారు రొయ్య ప్రాసెసింగ్ యూనిట్లు 45 రోజుల్లో అన్ని నిబంధనలు పాటించాలని సూచించారు రిసార్ట్స్ యజమానులు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యాటకులకు ప్లాస్టిక్ ఫ్రీ అనుభూతి కలిగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు సముద్రంలో ఈత సమయంలో హెచ్చరికల బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు పరిశ్రమలపై పంచాయతీ పర్యాటక మత్స్య పరిశ్రమలు కాలుష్య నియంత్రణ శాఖలతో సంయుక్త తనిఖీలు జరపాలని కలెక్టర్ ఆదేశించారు ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ గ్రామీణ నీటి సరఫరాశాఖ ఎస్ఈ అనంతరాజు జిల్లాపరిశ్రమలశాఖ మేనేజర్ రామకృష్ణ పొల్యూషన్ బోర్డ్ ఇ ఇ రాఘవరెడ్డి బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి పి. గ్లోరియా చీరాల రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న చిన్ననాటి స్నేహితులు



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ మే 29** అకాల మరణము ద్వారా ఆదరణ కోల్పోయిన కుటుంబానికి మన చిన్ననాటి స్నేహితులు కీర్తిశేషులు రాము చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సుమారు 6,000/- లు విలువగల నిత్య అవసర సరుకులు, కురగాయలు, బియ్యం మరియు అదరణ వస్త్రములు అందించి యున్నారు. మీకు మేము ఉన్నాము అని కుటుంబానికి ధైర్యం ఇచ్చిన స్నేహబృదం . ఈ కార్యక్రమునకు రో క్కల. మేసిక్ బాబు, ఆకుల,నాని, శివరామకృష్ణ, బాలజీ, ఏడుకొండలు, పిడాకాల.సురేష్ , రాంబాబు, రాదకృష్ణ, ప్రసాద్, జిమ్మి, కొనాల స్వామి, కృష్ణ మజ్జి. శ్రీను, సుధారాణి, బా సిరా బేగం, షేక్. పుతిలి , మరియు సోబ్బన. మోహన్, పాల్గోన్నారు.

## ఘనంగా కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలు...



**మే 29, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలను వారి మిత్రబృందం గురువారం ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు వేడుకలలో భాగంగా తిరుచానూరులో స్థానికంగా ఉన్న నవజీవన్ అంధుల పాఠశాలలో భారీ కేకును కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని కిషోర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నవజీవన్ పందుల పాఠశాలలో విద్యార్థులకు టూరిస్ట్ బస్టాండ్ మెయిన్ గేట్ వద్ద భారీ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కరుణాకటాక్షములతో కిషోర్ రెడ్డి మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని అలాగే రాబోయే కాలంలో స్వామివారి దయతో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకున్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తిరుచానూరు టిడిపి ముఖ్య నాయకులు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

కడప మహానాడు లో జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు



**రణస్థలం , ప్రజా జ్యోతి న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని శ్రీకాకుళం జిల్లా ఉమ్మడి సర్పంచుల సంఘం అధ్యక్షులు , రణస్థలం సర్పంచ్ వెంకట భానోజీ నాయుడు అన్నారు. కడప మహానాడు కార్యక్రమంలో ఆయన పాల్గొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పురోగమించేలా అటు ప్రభుత్వాన్ని , ఇటు పార్టీని సమన్వయ పరుస్తున్న సమర్ధవంతమైన నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. ఆయన నాయకత్వంలో పనిచేయడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఎన్టీ రామారావు జయంతి పురస్కారాలు,కడప మహానాడు పురస్కరాలు ఎన్నడూ లేని విధంగా వైభవంగా జరుగుతున్నాయన్నారు. విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడుతో అనేక కార్యక్రమంలో పాల్గొంటూ తనవంతుగా అభివృద్ధికి సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రణస్థలం నుండి పలువురు టిడిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు

## జగ్గాల రవి ఆధ్వర్యంలో స్పందించు సహాయం అందించు కార్యక్రమం



**గార్లదిన్నె మే 29 ప్రజా జ్యోతి న్యూస్:** గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామపంచాయతీ నందు గల కల్లూరు ఆర్ఎస్, ఆర్డిటి ఆఫీస్ నందు ఉదయం 10:30 గంటలకు జగ్గాల రవి, కల్లూరు సర్పంచ్ ఆధ్వర్యంలో స్పందించు సహాయం అందించు కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో జగ్గాల రవి మరియు వీరి స్నేహితులు తెలిసిన వ్యాపారస్తులు ,ఆటో యూనియన్ వారు మరియు ఆర్ డి టి సిబ్బంది, ఇండియా ఫర్ ఇండియా ప్రోగ్రాం మేనేజర్ శ్రీనివాసులు, %బాబూ% సావిత్రి ,%=స్% కల్లూరు అవుట్రిచ్ ప్రోగ్రాం సూపర్వైజర్ అనిత, పోతన్న,లక్ష్మీ కాంత, లీలావతి వాలంటరీ వీరి ఆధ్వర్యంలో ఈరోజు స్పందించు సహాయం అందించు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా కార్యక్రమం గురించి సభ్యులందరికీ వివరించడం జరిగింది కార్యక్రమాన్ని ఉద్దేశించి సభ్యులందరూ స్పందించి వారి వంతు సహాయంగా ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి విచ్చేసి తమ వంతు సహాయాన్ని అందించారు వీరందరూ కలిసి 32,500, రూపాయలను ఈ కార్యక్రమానికి అందించడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేసినందుకు జగ్గాల రవి అక్కడ హాజరైన వారందరికీ మరియు తమ వంతు సాయం అందించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున సంస్థ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

# మహానాడుకు తరలి వెళ్లిన టిడిపి నాయకులు



**నంద్యాల జిల్లా: బ్యూరో మే 29, (ప్రజా జ్యోతి)** బేతంచర్ల మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో కడపలో జరుగుతున్న మహానాడుకు గురువారం గ్రామ టిడిపి నాయకులు వారాల రాముడు , లొడ్డ రామమద్దయ్య , నంద్యాల జిల్లా యువ నాయకులు ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి లోడ్డ శేఖర్ , మధు పుల్లయ్య , నల్లాడ్డి , వెంకటేశ్వర్లు , శివ నారాయణ జమ్ములయ్య , గోపాల్ , వారాల చిన్న మద్దిలేటి స్వామి , రామకృష్ణ , గ్రామ కార్యకర్తలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. అక్కడ జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం యువ నాయకుడు నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి లోడ్డ శేఖర్ మాట్లాడుతూ... కడపలో జరుగుతున్న మహానాడు పండగ వేదికలో రాష్ట్ర ముఖ్యమంత్రి , మంత్రి నారా లోకేష్ , మంత్రులు , ఎమ్మెల్యేలు , అతిరథ మహా నాయకులు , కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారని అలాగే జరుగుతున్న కార్యక్రమం దేశంలో నే పసుపు పండగ జరుగుతుందని, జనం మెచ్చిన నాయకుడు జననికి నచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని , అన్నారు. గత వైయస్సార్ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి రాజధానిని మూడు ముక్కలు చేసారని , అలాగే అటు ప్రజలను ఆట బొమ్మలాగా ఆడుకున్నాడని ఇలాంటి వ్యక్తిని ప్రజలు నమ్మబోరని అన్నారు గత వైయస్సార్ ప్రభుత్వంలో ఎక్కడ చూసినా ఇసుక మాఫియా , రియల్ ఎస్టేట్ మాఫియా, పేద ప్రజలైన భూములను అన్యాయకాంతంగా లాక్కోవడం జరిగిందని ఇలాంటి వైయస్సార్ పార్టీని ఏ ఒక్కరు నమ్మబోరని ముక్తకంఠంగా జిల్లా యువ నాయకులు ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి లొడ్డశేఖర్ అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలు ఆంధ్రప్రదేశ్ లో ప్రశాంతంగా జీవిస్తున్నారని అన్నారు. అలాగే ప్రజలు అనుకున్నట్టుగానే మన ప్రియతమ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజధాని సుందర వదనంగా నిర్మిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** 132/33 కెవీ లైన్లు మరమ్మత్తులు కారణంగా కింతలి, తాడి వలస సబ్ స్టేషన్ పరిధిలో నేడు శు క్రవారం నాడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వర రావు పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఆయా ప్రాంతాల పరిధిలో ఉన్న వ్యవసాయ మోటర్లకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంద న్నారు. రైతులు ఈ విషయాన్ని గమనించి తమకు సహకరించాలని కోరారు.

## ఎంపిడిఓ కార్యాలయంలో యోగాంధ్ర కార్యక్రమం



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మన్మథ రావు యోగా ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా తోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ,యోగా ను జీవితం భాగం కావాలని తెలిపారు. ప్రతీ ఒక్కరూ తన దైనందిన జీవితంలో యోగాను దినచర్య గా చేసుకోవడం ద్వారా రోగాలు దరి చేరవన్నారు . యోగా లో ఉండే ప్రతీ ఒక్క ఆసనానికి ఒక ప్రత్యేకత ఉంటుందని , ఆసనాలతో పాటు ప్రాణాయామం వంటివి చేయడం వల్ల శ్వాసక్రియ సమర్థవంతంగా జరిగి అనారోగ్య సమస్యలు తలెత్తవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు,ఈ. ఓ .పి.ఆర్.డి పొందూరు సింహాచలం,,ఏ.పి. యం గురువు బెల్లి శ్యామల రావు,యోగా పి.ఈ.టీ లు ,సచివాలయం సిబ్బంది , వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నియంత్రణ లో పోలీసులు

**- నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు**





**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** గంజాయి నియంత్రణ చర్యలో భాగంగా పొందూరు మండల కేంద్రంలో స్థానిక ఎస్. ఐ సత్యన్నారాయణ తన సిబ్బంది తో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు మార్కెట్, ఆర్టీసీ కాంప్లెక్స్,రాపాక జంక్షన్ , కొంచాడ రైల్వే స్టేషన్ పరిధిలో గంజాయి , ఇతర అసాంఘిక కార్యకలాపాలపై తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్. ఐ సత్యన్నారాయణ మాట్లాడుతూ యువత గంజాయికి అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ప్రాణాలకు హాని కలిగించే మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాల నివారణే ధ్యేయంగా కృషి చేస్తున్నామని తెలిపారు. గంజాయి సరఫరా, వినియోగం ,విక్రయం వంటి వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా గంజాయి విక్రయించిన , సేవించినా కఠిన చర్యలు తప్పవన్నారు. ఎవరైనా గంజాయి సేవించినా , విక్రయించిన తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి అమ్మవారికి వితరణగా అందిన టిల్టింగ్ గ్రైండర్...



**మే 29, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారికి హైదరాబాదుకు చెందిన ఎన్.రామకృష్ణారావు గురువారం ఆలయ డిప్యూటీ ఈవో పి హరిం ద్రనాథ్ చేతుల మీదుగా 20 లీటర్ల కెపాసిటీ గల టిల్టింగ్ గ్రైండర్‌ను విరాళంగా ఇచ్చారు. ఈ గ్రైండర్ ను అమ్మవారి ప్రసాదం పోటులో వినియోగించనున్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ రమేష్ ఆలయ సీనియర్ అర్చకులు బాబు స్వామి తదితరులు పాల్గొన్నారు

## మహానాడులో పాల్గొన్న బాపట్ల ఎమ్మెల్యే వేగశన నరేంద్ర వర్మ



**బాపట్ల మే 29 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** కడపలో చారిత్రకంగా జరుగుతున్న తెలుగుదేశం పార్టీ పసుపు పండుగ మహానాడు బహిరంగ సభలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగశన నరేంద్ర వర్మ పాల్గొన్నారు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని సత్కరించి కరచాలనం చేశారు ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి విద్యా రంగంలో సంస్కరణలు యువత భవిష్యత్తు కోసం నారా లోకేష్ నాయకత్వం అవసరమన్నారు మహానాడు వేదిక రాష్ట్ర ప్రజలకు విశ్వాసం నింపే సందేశంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు పార్టీ నేతలు కార్యకర్తలు అభిమానులతో సందడిగా సాగిన ఈ సభలో వందలాది మంది పాల్గొన్నారు ప్రజల అభిప్రాయాలను గ్రహిస్తూ పార్టీ భవిష్యత్ కార్యాచరణపై దృష్టిసారించేందుకు మహానాడు గొప్ప వేదికగా నిలిచిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు

## భూ వ్యాపారి నగేష్ పై ఎస్సీ. ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అరకు ఎమ్మెల్యే కలెక్టర్కు ఫిర్యాదు.



**అనంతగిరి మే.29 ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్.శంకర్.** గిరిజన ఎమ్మెల్యే అయినటువంటి రేగమత్య లింగం ఫిర్యాదును కూడా పట్టించుకోకుండ జిల్లా అధికారులు మొదలుకొని మండల స్థాయి అధికారుల వరకు. ఎమ్మెల్యే ఫిర్యాదును నిర్లక్ష్యం చేయడం చూస్తే. ఒక సామాన్యుడు ఫిర్యాదును అధికా రులు ఏం పట్టించుకుంటారని.గిరిజన ప్రజా ప్రతినిధులు బహిరంగంగా ప్రశ్నిస్తున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం. బీం పోలుపంచాయితీ.సరియాపల్లి గ్రామంలో మామిడి రాధమ్మ కు సంబంధించిన కొంత భూమి సర్వే నంబర్ 67/5 ఉంది.సదరు మహిళా భూమిలో అరటి తోట వేసి ఉండగా స్థానిక మాజీ సర్పంచ్ వీరమల్లి ఈశ్వర్ రావు అండదండలతో బరిజన నగేష్ బుల్డోజర్ తో తొక్కించి తోట నాశనం చేసి భూమి ఆక్రమించారని అదేవిధంగా సర్వేనెంబర్ 65.బై 77.లో గోస్తాని నది ప్రక్కనున్న డి ఫారం భూములను.ఎటిరో సిటీ డెవలపర్స్ భూ యజమాని నగేష్ భూకబ్జాకు పాల్పడ్డారని అరకు నియోజకవర్గం వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే మత్స్య లింగం గురువారం నాడు కలెక్టర్కు ఫిర్యాదు చేసి.భూ కబ్జాదారుడైన బరిజన నగేష్ పై ఎస్సీ.ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ బీం పోలు పంచాయతీలో గిరిజన నేతల వ్యక్తుల వల్ల భూ అక్రమాలు జరుగుతున్నాయని. స్థానిక గిరిజన ప్రజానీకం నష్టపోతున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఇచ్చిన ఫిర్యాదు పై పోలీస్ శాఖ కేసు నమోదు చేయకపోతే ప్రజా ఆందోళన ఉంటుందని ఎమ్మెల్యే హెచ్చరించారు. గిరిజన ప్రాంత ప్రజా ప్రతినిధులు అంటే అధికారులకు ఎంత చులకనో అర్థమవుతుందని. తాను ఏ పార్టీఅయినప్పటికీ ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై పోరాటం చేయడమే తన మొదటి కర్తవ్యం అనిఅన్నారు.

## ఈనెల 31న మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం.

**పోడూరు, మే 29,ప్రజాజ్యోతిన్యూస్. (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పోడూరు మండల సర్వ సభ్య సమావేశం ఈనెల 31,మధ్యాహ్నం 2గంటలకు జరుగునని ఎంపీడీఓ బిఎస్ఎల్ మంగాకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈసమావేశానికి ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆమె తెలిపారు.

## విండో పవర్‌కు ఏర్పాటు చేసిన ప్రభుత్వ భూములను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్




**బేతంచెర్ల: మే29 ,(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని రంగాపురం, బేతంచెర్ల , గుటుపల్లె, ఎం పెండేకల్లు, ముద్దవరం, కొలుములపల్లె గ్రామాల్లోని ప్రభుత్వ భూములను జెసీ విష్ణు చరణ్ గురువారం పరిశీలించారు. ఏ కో రన్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే విండ్ పవర్ ఏర్పాటుకు కేటాయించిన ప్రభుత్వ భూములను ఆర్డీఓ నరసింహులు, తహశీల్దార్ ప్రకాష్ బాబు, ఆర్ ఐ హేమంత్ రెడ్డి వీఆర్వో మధు, మండల సర్వేర్ నాయక్ ,సర్వే బృందంతో కలిసి జేసీ తనిఖీ నిర్వహించారు. అనంతరం బిల్వ గృహాలను జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ పరిశీలించారు.

## ఎమ్మెల్యే కూన రవిని ప్రశంసించిన సీఎం

- మహానాడు లో మూడు రోజులు ఉత్సాహంగా పాల్గొన్న రవికుమార్
- నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తా
- రవికుమార్ ను ఆత్మీయంగా పలకరించి మాట్లాడిన చంద్రబాబు






**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** కడపలో జరిగిన మహానాడు కార్యక్ర మంలో ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికు మార్ మూడు రోజుల పాటు ఉత్సా హంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు , రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయనను ప్రశంసించారు. నియోజకవర్గ అభివృద్ధికి సమర్థవం తంగా కృషి చేస్తున్నావ్ రవి అంటూ ఆత్మీయ ఆలింగనం చేసుకుని మాట్లా డారు. నియోజకవర్గం లో నూతన ప్రాజెక్టులకు శ్రీకారం చుడుతూ అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ వహించడం మంచి విషయమని ఇదే విధంగా మరింత కృషి చేయాలని అన్నారు. అభివృద్ధి కొరకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. చంద్రబాబు తో పాటు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి ,విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ కూన రవిని ఆత్మీయంగా పలకరించి అభివృద్ధి పై చర్చించారు. అనంతరం శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ తో కలిసి కడప దర్గాను సందర్శించారు. ఈ మేరకు దర్గాకు విచ్చేసిన ఎమ్మెల్యేలకు దర్గా మత పెద్దలు సాంప్రదాయ రీతిలో ఘనంగా స్వాగతం పలికి తలపాగా చుట్టారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి వాటి విశిష్టతను తెలుసుకున్నారు.


## విజయవంతంగా ముగిసిన మహానాడు సభ




**నంద్యాల జిల్లా : బ్యూరో మే 29, (ప్రజా జ్యోతి)** స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరము మూడు రోజులపాటు చేపడుతున్నటువంటి మహానాడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కు పండుగ ఈ సంవత్సరముకు గాను కడప నగరంలో నిర్వహించి కానీవిని ఎరుగని రీతిలో ప్రజాదరణను పొంది దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ సభ నందు మూడు రోజులపాటు పాల్గొని మహానాడు ను ఇంతటి స్థాయిలో విజయవంతం చేసినటువంటి ప్రతి ఒక్క కార్యకర్తకు నాయకులకు ఎన్టీ రామారావు అభిమానులకు యువ నాయకులు నారా లోకేష్ నాయకత్వాన్ని బలపరుస్తూ ఉత్సాహంతో కదిలి వచ్చినటువంటి యువకులకు తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి పత్రికా ముఖంగా కృతజ్ఞతలు తెలియపరిచారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో సహచర నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి కడప నగరంలో నిర్వహించినటువంటి మహానాడుకు బనగానపల్లె నియోజకవర్గం నుండి తరలి వచ్చినటువంటి ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియపరిచారు ఈ మహానాడు ద్వారా రాష్ట్ర ప్రజలందరికీ తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు యువ నాయకుడు అయినటువంటి నారా లోకేష్ చేతుల్లో సురక్షితంగా ఉంటూ మరెన్నో విజయాలను అందుకునీ ఆంధ్ర రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దుతారని కొనియాడారు.

## ధర్మవరం గ్రామంలో మురళిరాజు పర్యటన

**అంబటి వారి వివాహ వేడుక లో పాల్గొన్న మురళిరాజు**



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్. వీరబాబు** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో అంబటి భీమరాజు కుమారుడు రవి కిషోర్ వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు %ఉ% నరసాపురం పార్లమెంటు పరిశీలకులు%ఉ% ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ధర్మవరం గ్రామ సర్పంచ్ బెంతుకుర్తి సుశీల అబ్బాయి,ముదునూరి సీతారామరాజు ,జువ్వల దొరబాబు ,పోకనాటి వెంకటేశ్వరరావు ,కోన బాబ్జి , కోలా సూరిబాబు ,యాళ్ల ఏసు ,జువ్వల ముసలయ్య ,రాపా అప్పన్న ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## యోగా సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి ఆర్డీఓ రాణి సుస్మిత



**తాళ్లపూడి /కొవ్వూరు, మే 29 ప్రజాజ్యోతి న్యూస్** యోగాంధ్ర కార్యక్రమం ఒక మంచి సంకల్పం తో చేపట్టడం జరిగిందని కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారి రాణి సుస్మిత పేర్కొన్నారు గురువారం కొవ్వూరు మండలం పరిధిలో అరికిరేవుల, కొవ్వూరు పట్టణం లోని 14 వ వార్డులో యోగాంధ్ర కార్యక్రమం లో స్వచ్ఛందంగా పేర్లు నమోదు చేసుకునే విధానంలో అవగాహన కల్పించడం కోసం జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జేడి ఎల్ అప్పల కొండ, తహసిల్దార్ ఎమ్ దుర్గా ప్రసాద్, మునిసిపల్ కమిషనర్ డేనియల్ తదితరులతో కలిసి ఇండ్ల సందర్శన లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ, ఎవరికి వారు తమ వంతుగా యోగాంధ్ర కార్యక్రమం లో గ్రామ స్థాయి, సచివాలయ, మండల, డివిజన్ జిల్లా రాష్ట్ర స్థాయిలో పాల్గొనేందుకు పేర్లు నమోదు చేసుకోవాల్సిఉంటుందని తెలియ చేశారు. https://www.yogandhra.ap.in వెబ్ సైట్ లో ఆన్‌లైన్ ద్వారా పేర్లు నమోదు చేసి ఆయా ప్రాంతాల్లో నిర్వహించే యోగా సాధన కార్యక్రమం లో పాల్గొనాలని తెలియ చేశారు. మన ఆరోగ్యం కార్యక్రమం కోసం యోగా సాధన లో భాగస్వామ్యం కావాలని, అందుకు అనుగుణంగా అందరికీ ఆరోగ్యం కోసం యోగా సాధన కార్యక్రమం చేపట్టడం జరుగుతోందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు " యోగాంధ్ర " 25 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్నట్లు తెలిపారు.

## రేషన్ షాపులను తనిఖీ చేసిన తహసిల్దార్ రమాదేవి



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలం పరిధిలోని పగడిరాయి, బాట తాండా, ఉప్పర్లపల్లి, జి ఎర్రగుడి గ్రామాలలో ఉన్న రేషన్ షాపులను మండల తహసిల్దార్ రమాదేవి గురువారం తనిఖీ చేశారు. జూన్ 1వ తేదీ నుండి ప్రజలు రేషన్ షాపుల ద్వారానే రేషన్ వేయించుకోవాలని, దానికి సంబంధించిన ఏర్పాట్లు ఆమె పరిశీలించారు. రేషన్ దారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా డీలర్లు అన్ని ఏర్పాట్లు చేయాలని వారికి తెలియజేశారు. రేషన్ షాపులకు వచ్చే వినియోగదారులు నగదు తో పాటు ఫోన్ పే ద్వారా కానీ చెల్లించు వచ్చునున్నారు. రేషన్ సక్రమంగా అందించకపోతే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారమే ప్రకారమే రేషన్ వేయాలన్నారు అనంతరము రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీలర్లు పాల్గొన్నారు.

## ప్రతి అడుగులో దైవిక అనుభవం - చార్ ధాం యాత్రపై మాజీ డిప్యూటీ స్పీకర్ స్పందన

### చార్ ధాం యాత్రలో ఆధ్యాత్మిక పునర్జన్మను పొందిన కోన రఘుపతి...



**బాపట్ల మే 29 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్) :** కుటుంబంతో కలిసి పవిత్ర చార్ ధాం యాత్రను పూర్తి చేసిన అనంతరం మాజీ డిప్యూటీ స్పీకర్, బాపట్ల వైసీపీ ఇంచార్జ్ కోన రఘుపతి తన అనుభూతులను భావోద్వేగభరితంగా వ్యక్తం చేశారు. హిమాలయాల గర్భంలో దాగిన దైవిక దారుల్లో అడుగుపెట్టి వచ్చిన ఈ యాత్ర తన జీవితంలో మరపురానిదిగా మిగిలిపోతుందని పేర్కొన్నారు ఈ యాత్ర నా మనస్సు, శరీరం, ఆత్మను శుద్ధి చేసిన అనుభవంగా నిలిచింది. యమునోత్రి నుంచి బద్రీనాథ్ వరకూ ప్రతి అడుగు దైవికతతో నిండి ఉంది. కేదార్‌నాథ్ లో ఆత్మశాంతి లభించగా గంగోత్రి మందిరంలో విశ్వాసం పరిపక్వమైంది. బద్రీనాథ్ దివ్య కాంతి జీవితానికి కొత్త దిశ చూపించింది, అంటూ కోన సోషల్ మీడియాలో స్పందించారు. ఈ యాత్రలో ఆయన అనుభవించిన ఆధ్యాత్మిక ఉత్తేజం, ప్రకృతి సౌందర్యం, ఆలయాల మహిమ ఆయనను మంత్రముగ్ధులను చేసిందని పేర్కొన్నారు. దేవుడి ఆశీస్సులతో ఆనందం, శాంతి, సంతృప్తితో ఇంటికి తిరిగివస్తున్నాను అని కోన రఘుపతి ఆనందం వ్యక్తం చేశారు

## పురపాలక కార్యాలయం వద్ద యోగ శిక్షణ కార్యక్రమం



**బద్వేల్ మే 29 (ప్రజాజ్యోతిన్యూస్)** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు యోగాంధ్ర 2025 ప్రచారం లో భాగంగా మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి అధ్యక్షతన పురపాలక కార్యాలయం వద్ద యోగ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ మాట్లాడుతూ యోగా అనేది ఒక వ్యక్తి తన శరీరానికి, మనసుకు మరియు ఆత్మకు సంబంధించిన సమతుల్యతను సాధించడం, అంతిమంగా ఆనందం పొందడంతో పాటు శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక శ్రేయస్సును పెంపొందించడానికి సహాయపడుతుందన్నారు. అలాగే ఒత్తిడిని తగ్గించడానికి మరియు మానసిక స్పష్టతను పెంచడానికి సహాయపడుతుందన్నారు. అనంతరం యోగ ట్రైనర్ అమరనాథ్ రెడ్డి , నంద గోపాల్ సూచనల ప్రకారం యోగ సాధన చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఆఫీసు సిబ్బంది, సచివాలయం సిబ్బంది మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# మహానాడుతో రాష్ట్రానికి ఒరిగింది శూన్యం



**నంద్యాల జిల్లా : బ్యూరో మే 29 ,(ప్రజా జ్యోతి)** కడపలో టీడీపీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహిస్తున్న మహా నాడుతో రాష్ట్రానికి ఒరిగింది శూన్యం.. కేవలం గతప్రభుత్వాన్ని విమర్శించడం, చంద్రబాబుని పొగుడుకోవడంతోనే రెండురోజులు సరిపెట్టారు. జనం లేక "మాయనాడు" వెలవెలబోయింది. వైయస్ఆర్ విగ్రహాల చుట్టూ పచ్చ జెండాలు, తోరణాలు కట్టారు. అభ్యంతరకర రీతిలో వైయస్ విగ్రహాల చుట్టు జెండాలు కట్టి ప్రజల మనోభావాలు దెబ్బతీశారు. కడప ప్రాంత ప్రజల ఎమోషన్ "వైయస్ఆర్". వైయస్ విగ్రహాలకు టీడీపీ తోరణాలు కట్టడం సభ్యత కాదు. కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదని టీడీపీ చెబుతోంది. పోలీసులను అడ్డం పెట్టుకొని కక్ష సాధింపులకు పాల్పడుతూ.. దద్దమ్మ రాజకీయం చేస్తున్నారు. మేం కక్ష సాధింపు రాజకీయం చేసి ఉంటే మీ పరిస్థితి వేరే విధంగా ఉండేది. మాకు తగిలిన దెబ్బ మరిచిపోం. వైయస్ఆర్‌ను అగౌర పరుస్తున్నారు. టీడీపీ కవ్వింపు చర్యలకు దూరంగా ఉండాలని మా కార్యకర్తలకు తెలిపాం. మేము ఎన్టీఆర్‌ను అగౌరవ పరచలేదు. చేసిన తప్పులు ఇప్పటికైనా తెలుసుకోండి. అమలు చేయలేని హామీలతో ప్రజలను నమ్మించి ఓట్లు దండుకొని, పథకాలు ఎగ్గొట్టి పండుగ చేసుకుంటున్నారు. ప్రజలకు చేసిన మోసాలకు చివరకు వరుణుడు కూడా ఆగ్రహించారు. ఎన్నికలకు ముందు ప్రజలకు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు ఏమయ్యాయి? అన్ని రంగాల్లో గత ప్రభుత్వం యువతకు అందించిన ఉద్యోగాలు పీకేసి, గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు ప్రారంభించుకుంటూ ఏ ముఖం పెట్టుకొని మహానాడు నిర్వహిస్తున్నారు? జనాలు రాకపోవడంతో డ్వాక్రా సంఘాలు, గ్రామాల్లోని ప్రజలను మహానాడుకు రాకుంటే పథకాలు రావంటూ కొందరు అధికారులు బలవంతంగా మూడోరోజుకు తరలించే ప్రయత్నం చేస్తున్నారు. మహిళలు, యువతులు మాయమవుతున్నా పవన్ కళ్యాణ్ పట్టించుకోలేదు.. ఒక్కమాట కూడా మాట్లాడలేదు. వైఎస్ జగన్ హయాంలో ప్రజలకు అన్ని పథకాలు అందించారు. కరోనా కష్టకాలం ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలకు కేటాయించిన నిధులు, ఇప్పుడు చంద్రబాబు కేటాయించిన నిధుల గురించి ప్రజలు గమనించాలి. వైయస్ జగన్ పరిపాలన విలువ ఇప్పుడు ప్రజలకు తెలుస్తోంది.

# దిగ్విజయంగా ముగిసిన మహానాడు సభ



**నంద్యాల జిల్లా : బ్యూరో మే 29, (ప్రజా జ్యోతి)** స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరము మూడు రోజులపాటు చేపడుతున్నటువంటి మహానాడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కు పండుగ ఈ సంవత్సరముకు గాను కడప నగరంలో నిర్వహించి కానీవిని ఎరుగని రీతిలో ప్రజాదరణను పొంది దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ సభ నందు మూడు రోజులపాటు పాల్గొని మహానాడు ను ఇంతటి స్థాయిలో విజయవంతం చేసినటువంటి ప్రతి ఒక్క కార్యకర్తకు నాయకులకు ఎన్టీ రామారావు అభిమానులకు , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు, యువ నాయకులు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ నాయకత్వాన్ని బలపరుస్తూ ఉత్సాహంతో కదిలి వచ్చినటువంటి యువకులకు తెలుగుదేశం పార్టీ బేతంచెర్ల మండల అధ్యక్షులు ఉన్నం ఎల్లనాగయ్య పత్రికా ముఖంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి , ఆయన సతీమణి మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ,ఆధ్వర్యంలో సహచర నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి కడప నగరంలో నిర్వహించినటువంటి మహానాడుకు బేతంచెర్ల , డోన్ నియోజకవర్గం నుండి తరలి వచ్చినటువంటి ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియపరిచారు. ఈ మహానాడు ద్వారా రాష్ట్ర ప్రజలందరికీ తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు యువ నాయకుడు అయినటువంటి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చేతుల్లో సురక్షితంగా ఉంటూ మరెన్నో విజయాలను అందుకునీ ఆంధ్ర రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దుతారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోలూరు రాఘవరెడ్డి , కౌన్సిలర్ రామాంజనేయులు ,పాల్గొన్నారు.

## 31.వ తేదీనే పింఛన్ల పంపిణీ ఎంపీ.డీ.వో కుమార్ వెల్లడి.



**అనంతగిరి.మే.29 ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్.శంకర్.** అనంతగిరి మండల పింఛన్దారులకు ప్రతినెల 1.వ తేదీన పంపిణీ చేస్తున్న పింఛన్లను ఈనెల 31.వ తేదీ శనివారం రోజు ఉద్యోగ సిబ్బంది పంపిణీ కార్యక్రమం చేపడతారని. అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమార్ వెల్లడించారు.పింఛన్దారులు గమనించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకే తేదీల మార్పు జరిగిందని తెలిపారు.

## సైబర్ నేరాలు, ఆన్లైన్ బెట్టింగులు,యువత దూరంగా ఉండాల

### ఎస్సై ఎన్ సీ మల్లికార్జున..



**ప్రజా జ్యోతీ తుగ్గలి** అత్యాశకు పోయి మోసపోవద్దని జొన్నగిరి ఎస్సై మల్లికార్జున యువతను కోరారు. గురువారం మండల పరిధిలోని జొన్నగిరి పోలీస్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై మల్లికార్జున మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందాలని అత్యాశతో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దని ఎస్సై మల్లికార్జున సూచించారు. సైబర్ నేరాలు, ఆన్లైన్ బెట్టింగులు,యువత దూరంగా ఉండాలని ఆయన తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో పరిచయాలు పెంచుకొని వ్యక్తిగత బ్యాంక్ సమాచారాన్ని చెప్పదని పేర్కొన్నారు. అపరిచితులు కొత్తగా పరిచయమైన వారు తో వీడియో కాల్ చేస్తే ఏమాత్రం స్పందించద్దని సైబర్ మోసానికి గురి అయినవారు తక్షణమే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే తక్షణమే తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు .

## "జూన్" నెల పెన్షన్లు మే 31 వ తేదీ న పంపిణీ.. ఎంపీడీవో. విశ్వమోహన్



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలంలో "జూన్" నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లును మే 31 వ తేదీ న పంపిణీ చెయ్యడం జరుగుతుందని తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్, గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జూన్ 1వ తేది ఆదివారం కావడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జూన్ ఒకటో తారీఖున అందించవలసిన పెన్షన్లను ఒక్కరోజు ముందు అనగా మే 31 శనివారం ఉదయం 6 గంటల నుండి అన్ని రకాల పించన్లు, పెన్షన్ దారులకు ఇంటి వద్దనే వారి పరిధిలో ఉన్న గ్రామ సచివాలయము , ప్రభుత్వ సిబ్బంది వెళ్లి పెన్షన్ సొమ్ము అందజేయడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు. కావున పించన్లు దారులు పెన్షన్ సొమ్ము కొరకు గ్రామ సచివాలయములకు వెళ్ళనవసరం లేదని మే 31 శనివారం పెన్షన్ దారులు అందుబాటులో ఉండి సిబ్బందికి సహకరించాలని ఎంపీడీవో సూచించారు..

## అనంతగిరి విలేకరులకు బెదిరింపులు

**అనంతగిరిమే.29 ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** మండలంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో వివిధ హోదాల్లోఉద్యోగ బాధ్యతలు చేపడుతున్నఅవినీతి. అక్రమార్కులపై అనంతగిరి విలేకరులు వార్తలు రాసి ప్రజలకు సమాచారం అందిస్తున్నారని కక్షతో ఉపాధి హామీ సిబ్బంది బెదిరింపులు దిగుతున్నారు. మాపై వార్తలు రాస్తే విలేకరుల అంత చూస్తామని. జాగ్రత్తగా ఉండాలని లేకుంటే విలేకరుల పోస్టులు ఉండవని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. హెచ్చరించే వారిపై జిల్లా ఎస్పీకి. పాడేరు డిఎస్పి కి. అనంతగిరి పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయడం జరుగుతుందని సీనియర్ విలేకరులు శంకర్రావు.భీమన్న. రంజిత్.ఉమా లు తెలిపారు

## ధర్మవరం గ్రామంలో మురళిరాజు పర్యటన





**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ప్రత్తిపాడు నియోజకవర్గం** నల్ల వారి జన్మదిన వేదికలో పాల్గొన్న మురళిరాజు ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో నల్ల వెంకటేష్ కుమారుడు జన్మదిన వేడుకకు హాజరై చిన్నారున్ని ఆశీర్వదించిన ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ %ಡ% ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ముదునూరి సీతారామరాజు , మాజీ వైస్ సర్పంచ్ జువ్వల సత్యనారాయణ ,కోలా తాతబాబు ,మచ్చర్ల దాసు ,చేకూరి రాంబాబు రాజు ,జువ్వల దొరబాబు ,పోకనాటి వెంకటేశ్వరరావు ,సిద్ధ అప్పలరాజు , కోలా సూరిబాబు ,దెందుకూరి రామకృష్ణ రాజు , కోన బాబ్జి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## 21 22 వార్డుల నుండి మహానాడుకు బయలుదేరిన టిడిపి నాయకులు



**బద్వేల్ మే 29 (ప్రజాజ్యోతిన్యూస్)** కడపలో తెలుగుదేశం మహానాడు కార్యక్రమం సందర్భంగా ఈరోజు జరుగుతున్న భారీ బహిరంగ సభకు బద్వేల్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మాచుపల్లి లక్ష్మీదేవి టిడిపి నాయకులు వెంకట కృష్ణారెడ్డి (బుల్లెట్ కృష్ణారెడ్డి) వారి ఆధ్వర్యంలో బద్వేల్ మున్సిపాలిటీ 21. 22 వార్డుల నుండి టిడిపి కార్యకర్తలు అభిమానులు భారీ జన సమీకరణ తో కడప మహానాడు కు బయలుదేరడం జరిగింది... ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఫకీరయ్య. సుభాన్. సుబ్బరాయుడు. లక్ష్మి రెడ్డి. జయ సుబ్బారెడ్డి. మా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 8 చేప ప్రసాదం పంపిణీ



హైదరాబాద్ : ప్రతీ ఏటా తెలుగు రాష్ట్రాల ప్రజలకు బత్తిని సోదరులు ఇచ్చే చేప ప్రసాదం ఓ పండుగలా జరుగుతుంది. భారీగా జనం ఈ చేప ప్రసాదం కోసం పోటీ పడుతుంటారు. ఈ ఏడాది జూన్ 8వ తేదీన ఈ చేప ప్రసాదం పంపిణీ జరగనున్న వేళ అధికారులు ముందస్తు వ్యూహాలతో, తొక్కిస లాటకు తావులేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లకు సిద్ధమైయ్యారు. 185 సంవత్సరాలుగా ఉబ్బస వ్యాధిగ్రస్తులకు హైదరాబాద్ లో బత్తిని సోదరులు చేపప్రసాదం పంపిణీ చేస్తున్నారు. లక్షల మంది పాల్గొనే చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమంలో పోలీసులు పకడ్బందీ భద్రతా చర్యలు తీసుకోవాలని లా అండ్ ఆర్డర్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ సంవత్సరం చేప ప్రసాదం పంపిణీ కోసం 1.5 లక్షల చేప పిల్లలను ఏర్పాటు చేసినట్లు ఫిషరీస్ డిపార్ట్మెంట్ తెలిపింది. చేప పిల్లల ఖర్చును నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటీ భరించాలని సూచించారు. వచ్చే భక్తులకు క్యూ లైన్ లో ఇబ్బందులు లేకుండా బారికేడ్లు ఏర్పాటు చేయడంతోపాటు, మహిళలకు వృద్ధులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయనున్నారు. వీఐపీ పాస్ లు లిమిట్ గా ఇవ్వడం వల్ల సామాన్య ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని భావించి, ఆ దిశగా చర్యలు తీసుకోనున్నారు. చేప ప్రసాదం కోసం ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉండడంతో వారికి సరిపడ తాగునీటి సౌకర్యాలు , టాయిలెట్స్ ఏర్పాటు, స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసే భోజన సౌకర్యాలకు ఇలా ఎటువంటి ఇబ్బందులు సర్వం సిద్ధం చేయనున్నారు.నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ కి వచ్చే వాహనాలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పక్కా ప్లాన్ రూపొందించనున్నారు. ఎగ్జిబిషన్ గ్రౌండ్ చుట్టూ పది పార్కింగ్ ప్రదేశాలు కేటాయించారు. వాహనాలు మొరాయించినప్పుడు వాటిని తీసుకెళ్లడానికి క్రేన్ వాహనాలు సిద్ధం చేశారు. వీటితోపాటు ఎక్కడికక్కడ సైన్ బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. చేప ప్రసాదం పంపిణీ పూర్తయ్యే వరకూ జీహెచ్ఎంసీ శానిటేషన్ సిబ్బంది అందుబాటులో ఉండటంతోపాటు మొబైల్ టాయిలెట్స్ ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా చర్యలు తీసుకోనున్నారు. ఎప్పటికప్పుడు చెత్తను తరలించేందుకు తగిన వాహనాలు సిద్ధం చేశారు. వెటర్నరీ డాక్టర్ లు ఫిష్ పర్యవేక్షణ చేయడంతోపాటు, ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆహార పర్యవేక్షణ చేసేలా చర్యలు చేపట్టారు. దూద్ బౌలి, నాంపల్లి లో కరెంట్ ఇబ్బందులు లేకుండా చూడటంతోపాటు, నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ కి రావడం కోసం ఆర్టీసీ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, కాచిగూడ ,చర్లపల్లి నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటులోకి తేనున్నారు. చేప ప్రసాదం పంపిణీ జరిగే ప్రదేశాల్లో వీల్ చైర్లు ఏర్పాటు చేయడం ,నాలుగు హెల్త్ క్యాంపులు ,నాలుగు అంబులెన్స్ లు సిద్ధంగా ఉండనున్నాయి. చేప ప్రసాదం వేసే వాలంటీర్లకు సీపీఆర్ శిక్షణ ఇవ్వనున్నారు. ప్రసాదం కోసం టోకెన్ లకు అదనపు కౌంటర్ లు ఏర్పాటు చేయడం, ఐ అండ్ పీఆర్ ఎప్పటికప్పుడు ప్రకటనలు ఇవ్వడం చేప ప్రసాదం కోసం వచ్చే వారికి తగిన సమాచారం అందించడం, లయన్స్ క్లబ్ ,ఔఅఅ నుంచి వాలంటీర్ లను అందుబాటులో ఉంచడం,. అన్ని డిపార్ట్మెంట్ లను కోఆర్డినేట్ చేసుకోవడానికి 20 ప్రాంతాల్లో ఒక ఆర్డీవో,ఒక అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో పర్యవేక్షణ చేయడం ద్వా?రా ఈ సారి చేప ప్రసాదం పంపిణీకి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ సర్వం సిద్ధంకాబోతోంది.

## బిజెపి హిమాయత్ నగర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలుగా జి. మాధవి



హైద్రాబాద్ : భారతీయ జనతా పార్టీ హిమాయత్ నగర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలుగా జి. మాధవి నియమితులయ్యారు ఈ మేరకు బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకా దీపరెడ్డి మాదవిని నియమిస్తున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా దీపక్ రెడ్డి మాట్లాడుతూ.. డివిజన్ లో బీజేపీ పార్టీ మరింత బలోపేతం అయ్యేందుకు మాధవి కృషి చేస్తారన్న ధీమా వ్యక్తం చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ తెలంగాణ రాష్ట్రంలో అధికారం రావడం ఖాయమని ఆయన అన్నారు. అనంతరం నూతనంగా డివిజన్ అధ్యక్షురాలిగా ఎన్నికైన జి.మాధవి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి డివిజన్ అధ్యక్షురాలిగా అవకాశం కల్పించినందుకు పార్టీ మరియు నాయకత్వానికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. మహిళ తలుచుకుంటే సాధించినది ఏమీ లేదని అన్నారు. డివిజన్లో పార్టీ పటిష్టతకు తన శక్తి వంచన మేరకు కృషి చేస్తానన్నారు. బిజెపిలో మాత్రమే మహిళలకు న్యాయంజరుగుతుందనేది తన ద్వారా నిరూపితమైందని ప్రకటించారు. అందరిని కలువుకుపోతూ, అందరితో కలిసి డివిజన్లో పనిచేస్తానని ఆమె అన్నారు. అనంతరం నూతనంగా డివిజన్ అధ్యక్షురాలిగా ఎన్నికైన జి.మాధవిమాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి డివిజన్ అధ్యక్షురాలిగా అవకాశం కల్పించినందుకు పార్టీ మరియు నాయకత్వానికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. మహిళ తలుచుకుంటే సాధించనిది ఏమీ లేదని అన్నారు. డివిజన్లో పార్టీ పటిష్టతకు తన శక్తి వంచన మేరకు కృషి చేస్తానన్నారు. బిజెపిలో మాత్రమే మహిళలకు న్యాయంజరుగుతుందనేది తన ద్వారా నిరూపితమైందని ప్రకటించారు. అందరిని కలువుకుపోతూ, అందరితో కలిసి డివిజన్లో పనిచేస్తానని ఆమె అన్నారు.

## కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న గుర్తింపు యూనియన్లు

కమాన్ పూర్ : సింగరేణి సంస్థలో గెలిచిన యూనియన్లు హామీలు నెరవేర్చకుండా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి ఆరోపించారు.ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి కక్ష సాధింపులకే పరిమితమైన యాని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి ఆన్నారు. సింగరేణి సంస్థ ఆర్జి 3 ఒసిపి 2 గేట్ మిటింగ్ లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కార్మికులకు ఎన్నో రకాల హామీలను ఆశ చూపి ఎన్నికలలో గెలిచి సంవత్సరం కావస్తున్న ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేని, విమరార్శించారు.

### చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా

# పెండెం సర్వేశం, ఏకగ్రీవ ఎన్నిక

జమ్మికుంట : తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా పెండెం సర్వేశం ఎన్నికయ్యారు. హైదరాబాద్ (ముగ్దం మోహినుద్దీన్ భవన్) లో జరిగిన తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సమావేశంలో కరీంనగర్ జిల్లా జమ్మికుంట మునిసిపాలిటీ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన పెండెం సర్వేశం రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా సర్వేశం గురువారం జమ్మికుంట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చేనేత పరిశ్రమ తీవ్రమైన సంక్షోభంలో ఉండి కార్మికులు పనులు లేక ఆర్థిక ఇబ్బందులతో అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేతన్నలను చిన్నచూపు చూస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పెట్టి చేనేత పరిశ్రమను దెబ్బతీసిందని ఇప్పటికైనా జిఎస్టి తొలగించాలని, రద్దు చేసిన చేనేత పథకాలను తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు జరపాలని సహకార సంఘాల రుణాలతో సహా నేతన్నల కు అన్ని రకాల రుణాలను మాఫీ చేయాలని, సహకార సంఘాలకు, టెస్కోకు ఎన్నికలు నిర్వహించలని కోరారు. పెద్దమొత్తంలో నిధులు కేటాయించి చేనేత కార్మికులకు చేతినిండా పనులు కలిగించి పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు లభించేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. చేనేత కార్మికులకు ఇల్లు నిర్మించుకోవడానికి రూ.6 లక్షలు ఇవ్వాలని, కార్మికులకు నెలకు రూ. 5000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. చేనేత సమస్యల పరిష్కారానికి రానున్న



కాలంలో కార్మికులను చైతన్య పరిచి ఉద్యమాలు చేస్తామని చెప్పుకొచ్చారు. తను ఎన్నికకు సహకరించిన సంఘం రాష్ట్ర గౌరవధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు, ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీనరసయ్య లతో పాటు ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో చేనేత కార్మిక సంఘం నాయకులు జమ్మికుంట మండల చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు మాటేటి సమ్మయ్య, నాయకులు బొమ్మకంటి మహేంద్ర చారి, ఈవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు..

# ఋతు పరిశుభ్రతపై మహిళలకు అవగాహన



జమ్మికుంట : గురువారం జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట పట్టణ పరిధిలోని మోత్కులగూడెం, లో అంతర్జాతీయ ఋతు శ్రావ పరిశుభ్రత దినోత్సవం మరియు యోగ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా యోగ పై మరియు ఋతుపరిశుభ్రతపై కిషోర బాలికలకు మరియు మహిళలకు డాక్టర్ సంధ్యారాణి, అవగాహన కల్పించినారు. ఈ సందర్భంగా డాక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ మహిళలు రుతు శ్రావ సమయంలో సరైన పౌష్టికాహారం తీసుకోవాలని కిషోర బాలికలకు మరియు మహిళలకు సూచించారు. రుతు శ్రావ సమయంలో మహిళలు కనీసం రోజుకు నాలుగైదు గంటలకొకసారి సానిటరీ ప్యాడ్స్ మార్చుకోవాలని, వ్యక్తి గత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. బెల్లం, ఆకుకూరలు, ఖార్జుర, పాలు, పండ్లు, పెరుగు, గుడ్లు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఈ అంతర్జాతీయ రుతు శ్రావ ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో 5 రోజుల పాటు కిషోర బాలికలకు, మహిళలకు అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో మరియు అన్ని గ్రామాలలో అవగహన కల్పించడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమములో డాక్టర్ సంధ్యారాణి, ఆరోగ్య విద్యాభోధకుడు , హెల్త్ సూపర్వైజర్ ఏ మోహన్ రెడ్డి, ఏఎన్ఎం లు అరుణ, సరళ , టి బి కోఆర్డినేటర్ తిరుపతి, సరిత, శైలజ ఆశా కార్యకర్తలు మరియు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు...

## బీజేపీ నేతలకు కిషన్ క్లాస్..

హైదరాబాద్ : తెలంగాణలోని పలువురు బీజేపీ నేతలకు కేంద్రమంత్రి, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి క్లాస్ తీసుకున్నారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ముఖ్యనాయకులతో సమావేశమైన కిషన్ రెడ్డి.. ఎవరికి వాళ్లు ప్రెస్మీట్లు పెట్టి ఇష్టారీతిన మాట్లాడొద్దని సూచించారు. పార్టీ కార్యాలయంలో పార్టీ లైన్ ప్రకారమే మాట్లాడాలని స్పష్టం చేశారు. పార్టీ వేదికపై వ్యక్తిగత అజెండాతో నేతలకు మాట్లాడొద్దని సూచించారు. పార్టీ అజెండానే నేతలు, లీడర్ల అజెండాగా ఉండాలని.. ఈ విషయంలో మరో ఆలోచన ఉండకూడదని క్లారిటీ ఇచ్చారు. ఎవరికి వారు పార్టీ ఆఫీస్కు వచ్చి ప్రెస్మీట్లు పెట్టి వ్యక్తిగత దూషణలు చేయకూడదని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఇకపై పార్టీ కార్యాలయాన్ని వ్యక్తిగత అవసరాలకు వాడుకున్న వారిపై చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. ఇది తనతో పాటు అందరికీ వర్తిస్తుందని కిషన్ రెడ్డి తేల్చిచెప్పారు. బీజేపీ అంటే బాధ్యతగల పార్టీ అని.. సమాజంలోని అన్ని వర్గాలకు చెందిన పార్టీ అని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా పార్టీ ఆఫీస్ను ఆశ్రయిస్తున్నారని.. అలాంటి వారికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేసేలా నాయకుల తీరు ఉండాలని నేతలకు వివరించారుకాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లోని పరిణామాలపై బీజేపే నేతల వ్యాఖ్యలుకాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లోని పరిణామాలపై కొంతమంది బీజేపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు సరిగ్గా లేని కారణంగానే కిషన్ రెడ్డి నేతలకు ఈ రకమైన వార్నింగ్ ఇచ్చినట్టు చర్చ జరుగుతోంది. కాళేశ్వరం కమిషన్, కవిత లేఖ, కేటీఆర్కు ఏసీబీ నోటీసులతో పాటు కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాలపైనా కొందరు బీజేపీ నేతలు స్పందించారు. అయితే వాళ్ల కామెంట్స్ వ్యక్తిగతమా ? లేక పార్టీ వైఖరి ఇదేనా ? అని తెలియక కేడర్లో గందరగోళం నెలకొంది. ఇదే విషయాన్ని పలువురు నేతలు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా ఉన్న కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్టు తెలుస్తోందికొంతకాలంగా రాష్ట్రంలో కీలకమైన పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ అంశాలపై నేతలు ఎవరికి వాళ్లే వ్యక్తిగత అభిప్రాయాలు వెల్లడించకూడదని భావించిన బీజేపీ నాయకత్వం.. ఈ విషయంలో కఠినంగా ఉండాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. అందుకే పలువురు సీనియర్ నేతలు సహా అందరికీ ఇదే వర్తిస్తుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారని వార్తలు వినిపిస్తున్నాయి. మొత్తానికి పార్టీ నేతలకు కిషన్ రెడ్డి ఇచ్చిన వార్నింగ్తో నేతల తీరులో మార్పు వస్తుందా ? ఇకపై కీలక అంశాలపై బీజేపీ నేతలంతా ఒకే రకమైన వైఖరిని వెల్లడిస్తారా ? అన్నది చూడాలి

## ఆయుర్వేదిక్ ఆసుపత్రిని ప్రారంభించిన ఎంపి ఈటల

ఎల్బీ నగర్ : చంపాపేట్ లో నాగేశ్వర ఆయుర్వేదిక్ హాస్పిటల్ ను మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ప్రారంభించారు. మన ఇంట్లో ఉన్న పోపుల బాక్సే ఆయుర్వేదిక్ మెడిసిన్ లాగా పనిచేస్తుందని ఈటెల రాజేందర్ అన్నారు. ఆయుర్వేదంకు పుట్టిన ఇల్లు భారతదేశమని అన్నారు. మానవ ఆరోగ్యాన్ని కాపాడడంలో ఆయుర్వేదిక్ ముందుంటుందని తెలిపారు. క్యాన్సర్ రాకుండా నివారించడంలో ఇమ్యూనిటీ పెంచడంలో ఆయుర్వేదిక్ ముందుంటుందని తెలిపారు. కరోనా టైంలో అన్ని దేశాలు బెంబేలెత్తి కన్నీరు పెడుతుంటే ధైర్యంగా ఉన్న దేశం భారతదేశం అని అన్నారు. నాగేశ్వర ఆయుర్వేదిక్ హాస్పిటల్ ప్రాక్టికల్ గా ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు ఈటెల రాజేందర్. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ నాగేశ్వరరావు తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

## తూపాకులు అమ్ముతున్న ఇద్దరు అరెస్టు

మహేశ్వరం : ఉత్తరప్రదేశ్ లో తక్కువ ధరకు కంట్రీమేడ్ పిస్టల్స్ ను కొని హైదరాబాదులో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారికి ఎక్కువ ధరకు అమ్ముతున్న ఉత్తరప్రదేశ్ కు చెందిన ఇద్దరు వ్యక్తులు మహమ్మద్ జీషణ్ మరియు అమీర్ ను మహేశ్వరం జోన్ ఎస్ ఓ టి మరియు బాలాపూర్ పోలీసులు అరెస్టు చేసినట్లు రాచకొండ సీపీ సుదీర్ బాబు మీడియాకి వివరాలు వెల్లడించారు, నిందితులు ఇద్దరు యూపీ కి చెందిన వారు కాగా కొద్దిరోజుల క్రితం హైదరాబాద్ కి వచ్చి హెయిర్ కటింగ్ సెలూన్ లు నడుపుతున్నారు. చెడు అలవాట్లకు బానిసైన ప్రధాన నిందితుడు జీషన్, అమీర్ కు తన పథకాన్ని చెప్పి తన సొంత గ్రామంలో ఉన్న అర్షిఖాన్ తో ఒప్పందం కుదుర్చుకుని అక్రమంగా ఈ ఆయుధాలు సరఫరా చేస్తున్నారని తెలిపారు, నిందితుల వద్ద నుండి 5 కంట్రీ మేడ్ క్రిస్టల్స్, పదమూడు (8 ఎంఎం) లైవ్ రౌండ్స్,లైవ్ 12 గేజ్ షాట్ గన్ షెల్స్ 5 మరియు 2 మొబైల్స్ స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్ కి తరలిస్తున్నట్లు సిపి తెలిపారు...

## ఆన్ లైన్ బెట్టింగులకు బానిసై..

మేడ్చల్ : ఆన్లైన్ బెట్టింగ్ గేమ్ లకి బానిసై రాత్రి సమయాల్లో ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న పాత నేరస్థుడు మహబూబ్నగర్ కు చెందిన అల్లం శివ అనే వ్యక్తిని పహాడి షరీఫ్ పోలీసులు అరెస్టు చేసినట్లు రాచకొండ సిటీ సుధీర్ బాబు మీడియాకు తెలిపారు,నిందితుడు శివ పై ఈ ఐదు నెలల్లో పహాడి షరీఫ్, శంషాబాద్,హయత్ నగర్, ఎల్బీనగర్, పోలీస్ స్టేషన్ లలో ఏడు కేసులు నమోదు అయ్యాయన్నారు, నిందితుని వద్ద నుండి 20 లక్షల విలువైన బంగారు,వెండి ఆభరణాలు,రెండు బైక్ లు,నగదు స్వాధీనం చేసుకుని రిమాండ్ కి తరలిస్తున్నట్లు తెలిపారు సిపి సుదీర్ బాబు...

## రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్రం కట్టుబడి ఉంది

**వరి సహా 14 ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధర పెంపు రైతులకు గుడ్ న్యూస్ లాంటిది**

**బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**

కరీంనగర్ : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతుల సంక్షేమం , అభివృద్ధి కోసం కట్టుబడి పని చేస్తుందని , ఆ దిశలోనే 2014 నుండి పంటల మద్దతు ధరను గణనీయంగా పెంచుకుంటూ వస్తుందని, ప్రస్తుత ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధర పెంచుతూ కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకోవడం , రైతుల పెట్టుబడిపై 50శాతం లాభం ఉండేలా ధరలు పెంచడం రైతులకు గుడ్ న్యూస్ లాంటిదని బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధర పెంపు కోసం రూ.2.70 లక్షల కోట్లు కేటాయించిందని , క్వింటా వరి మద్దతు ధర రూ.69కి పెంచిరూ.2,369గా నిర్ణయించిందని తెలిపారు. 2025-26 ఖరీఫ్ సీజన్ కోసం 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలను పెంచుతూ (ఎమ్ ఎస్ పి) కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకొని ఆమోదం తెలియజేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. వరి సాధారణ, గ్రేడ్ ఏకి క్వింటా రూ.69 పెంపుతో పాటు జొన్నలు క్వింటా రూ. 328 ,సజ్జలు క్వింటా రూ.150,రాగులు క్వింటా రూ.596 మొక్కజొన్న క్వింటా రూ.175 ,కందిపప్పు క్వింటా రూ.450 పెసర్లు క్వింటా రూ.86 ,మినుములు క్వింటా రూ.400 ,వేరుసెనగ క్వింటా రూ.480 పొద్దుతిరుగు క్వింటా రూ.441 ,సోయాబీన్ క్వింటా రూ.436 ,కుసుములు క్వింటా రూ.579 ,ఒలిసెలు క్వింటా రూ.820 ,పత్తి క్వింటా రూ.589 లతో మద్దతు ధర పెరుగుదల జరిగిందన్నారు. సగటు ఉత్పత్తి వ్యయంపై ఒకటిన్నర రెట్లు మద్దతు ధర పెంపు జరిగిందని పేర్కొన్నారు.

## కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న గుర్తింపు యూనియన్లు.

కమాన్ పూర్ : సింగరేణి సంస్థలో గెలిచిన యూనియన్లు హామీలు నెరవేర్చకుండా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి ఆరోపించారు. ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి కక్ష సాధింపులకే పరిమితమైన యాని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి ఆన్నారు. సింగరేణి సంస్థ ఆర్జి 3 ఒసిపి 2 గేట్ మిటింగ్ లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కార్మికులకు ఎన్నో రకాల హామీలను ఆశ చూపి ఎన్నికలలో గెలిచి సంవత్సరం కావస్తున్న ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేని, విమరార్శించారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం లో పలుపురు చేరగా వారందరికీ యూనియన్ కండువాలు కప్పి సాధారంగా యూనియన్ లోకి ఆహ్వానించారు .ఈ సందర్భంగా రాజి రెడ్డి మాట్లాడుతూ ఇతర సంఘాలుకు సాధ్యం కాని ఎన్నో హక్కులను తాము సాదించామని తెలిపారు. మహిళలకు ఉద్యోగాలు, రూ.10లక్షల ఇంటి రుణం, తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్యం, 16 శాతం నుంచి 32 శాతంవరకు లాభాల వాటా ,క్వాటర్లకు ఏసీ సదుపాయం, 1% ఎలక్ట్రికల్ చార్జెస్ మినహాయింపు లాంటివి ఎన్నింటినో సాదించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో యూనియన్ ఆర్ జి త్రీ ఌ ఏపీఎ ఉపాధ్యక్షులు నాగేల్లి సాంభయ్య ,, దేవ శ్రీనివాస్, ఆన్ని విభాగాల కమిటీ సభ్యులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# ఒక్క గ్లాసు మీ జీవితాన్ని మార్చగలదు!


చాలా మంది ఉదయం నిద్రలేవగానే గోరువెచ్చని నీళ్లు తాగుతారు. ఈ అలవాటు చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఉదయాన్నే కాస్త వేడి నీటిని తాగడం వల్ల శరీరంలో అనేక మార్పులు జరుగుతాయని అంటున్నారు. నిజంగానే ఇలా పరగడుపునే గోరువెచ్చటి నీళ్లు తాగడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే షాక్ అవుతారు. ఉదయం నిద్ర లేవగానే ఒక గ్లాసు గోరువెచ్చని నీరు తాగడం వల్ల మీ కడుపు పూర్తిగా శుభ్రపడుతుంది. ఉదయం గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల జీర్ణవ్యవస్థకు చాలా మేలు జరుగుతుంది. ఇది అసిడిటీ వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఖాళీ కడుపుతో వేడి నీళ్లు తాగడం వల్ల రక్తనాళాలు చురుగ్గా మారి శరీరమంతటా రక్త సరఫరా వేగవంతమవుతుందని నిపుణులు అంటున్నారు. దీంతో శరీర భాగాల పనితీరు మరింత మెరుగుపడుతుంది. గుండె జబ్బులు రాకుండా ఉంటుంది. గోరు వెచ్చని నీళ్లు జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది. పేగు కండరాలను సడలించి, ప్రేగు కదలికలను సులభతరం చేస్తుంది. ఇది మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. శరీరం నిర్విషీకరణకు సహాయపడుతుంది. గోరువెచ్చని నీరు శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. చల్లటి నీళ్ల కంటే వేడి నీళ్లు ఆహారం తొందరగా జీర్ణం అయ్యేలా చేస్తాయని తెలిపారు. ఇంకా వేడి నీళ్లు శరీర ఉష్ణోగ్రతను పెంచుతాయని.. ఫలితంగా జీర్ణప్రక్రియ ఆరోగ్యంగా మారి అధిక కేలరీలను ఖర్చు చేస్తాయని వివరించారు. ఇదే కాకుండా కడుపు నిండిన భావనను కలిగించి.. ఆహారం తీసుకునే మోతాదును తగ్గిస్తాయన్నారు. శరీరం లోపలి నుండి శుభ్రపరచబడుతుంది. చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. ఉదయాన్నే వేడి నీళ్లు తీసుకోవడం వల్ల శరీరాన్ని హైడ్రేట్రెడ్?గా ఉంచుతుంది. దీంతో ముఖంపై మొటిమలు, ముడతలను తగ్గించి చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తుంది. కొంతమంది దీనికి నిమ్మకాయ, తేనె కలుపుకుని తాగుతారు. వేడి నీరు రక్త నాళాలను విస్తరిస్తుంది. ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఇది గుండె ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. గుండె కండరాలపై ఒత్తిడిని తగ్గిస్తుంది మరియు రక్తపోటును నియంత్రిస్తుంది. బరువు తగ్గాలనుకుంటే గోరువెచ్చని నీరు సహాయపడుతుంది. కేలరీలు వేగంగా ఖర్చవుతాయి. సైనస్ సమస్యకు చెక్ పెడుతుంది.

# చింతలన్నీ దూరం చేసే దివ్యౌషధం!



వసంతకాలంలో సహజంగా లభించే పుల్లపుల్లగా ఉండే చింతచిగురు వంటలకు ప్రత్యేకమైన రుచిని ఇస్తుంది. ఇది రుచితో పాటు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. శరీరానికి ఉపయోగకరమైన గుణాలు ఉండటంతో ఆయుర్వేదంలోనూ దీనికి ప్రత్యేక స్థానం ఉంది. ముఖ్యంగా కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడడంలో చింతచిగురు ఒక ప్రకృతి ప్రసాదంగా చెప్పవచ్చు. చింతచిగురు రసంలో ప్లాస్మోడియం ఫాల్సిపరం అనే సూక్ష్మజీవి పెరగకుండా అడ్డుకునే శక్తి ఉంటుంది. ఇదే సూక్ష్మజీవి మలేరియా అనే తీవ్రమైన వ్యాధికి కారణమవుతుంది. ఈ ఆకుల రసాన్ని తరచూ తాగడం ద్వారా మలేరియా రాకుండా ముందుగానే జాగ్రత్త తీసుకోవచ్చు.మధుమేహం ఉన్నవారు ఆహారంలో చింతచిగురు వాడితే.. శరీరంలోని గ్లూకోజ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. దీనిలో ఉండే సహజ పదార్థాలు ఇన్సులిన్ పని తీరును మెరుగుపరిచి రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచుతాయి.చింతచిగురు ఆకులు శరీరానికి శక్తినిచ్చే గుణాలు కలిగి ఉంటాయి. రక్తహీనత, శక్తి లోపం వల్ల వచ్చే కామెర్లకు ఇవి చాలా ఉపశమనం ఇస్తాయి. ఆకుల కషాయం లేదా రసం తాగడం వల్ల ఈ సమస్య నుండి ఉపశమనం పొందవచ్చు.చింతాకుల్లో విటమిన్ సి (ఆస్కార్బిక్ ఆసిడ్) ఎక్కువగా ఉంటుంది. ఇది స్కర్వీ అనే వ్యాధిని నివారించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా శరీరంలో విటమిన్ సి లోపం వల్ల వచ్చే మలినాలు, ఇన్ఫెక్షన్లను నివారించడంలో సహాయపడుతుంది.చింతచిగురు రసాన్ని గాయాలపై లేదా దద్దుర్లు, చర్మ ఇన్ఫెక్షన్లపై రాస్తే అవి త్వరగా నయం అవుతాయి. దీనిలో ఉండే యాంటీ సెప్టిక్ గుణాలు చర్మంపై రక్షణ కవచంలా పని చేస్తాయి.పాలిచ్చే తల్లులు చింతచిగురు రసం తీసుకుంటే.. పాల ఉత్పత్తి పెరుగుతుంది. అంతేకాదు పాల నాణ్యత మెరుగుపడుతుంది. శిశువు ఆరోగ్యంగా పెరగడానికి ఇది సహాయపడుతుంది.బహిష్టు సమయంలో వచ్చే నొప్పులు, ఇబ్బందులకు చింతచిగురు ఉపశమనం ఇస్తుంది. దీని ఆకులను ఆహారంగా తీసుకోవడం ద్వారా గర్భాశయ సంబంధిత నొప్పులు తగ్గుతాయి. చింతచిగురు కిడ్నీ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది మూత్ర మార్గాలను శుభ్రంగా ఉంచి మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడకుండా సహాయపడుతుంది. అలాగే శరీరంలో వాయు, పిత్తం, కఫం సమతుల్యతను ఉంచడంలో చింతాకులు తోడ్పడతాయి. చింతాకుల్లో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటం వల్ల.. కీళ్ల నొప్పులు, వాపు వంటి సమస్యలకు చింతచిగురు సహజ చికిత్సగా ఉపయోగపడుతుంది. వృద్ధాప్యంలో వచ్చే నొప్పులకు ఉపశమనం అందించగల శక్తి దీనిలో ఉంటుంది. చింతచిగురు మన వంటల్లో మాత్రమే కాకుండా.. ఆరోగ్యానికి మేలు చేసే ఔషధంగా కూడా ఉపయోగపడుతుంది. కిడ్నీల ఆరోగ్యాన్ని కాపాడాలనుకునే వారు, శరీరంలోని వ్యాధులను నివారించాలనుకునే వారు ఈ చింతచిగురును ఆహారంలో భాగంగా తీసుకుంటే చాలా ప్రయోజనాలు పొందవచ్చు.

# శనగలను నానపెట్టి తింటే ఇన్ని లాభాలా?



నానబెట్టిన నల్ల శనగలు ఆరోగ్యానికి అమృతం లాంటిది. మీరు ప్రతిరోజూ ఉదయం నానబెట్టిన శనగలు తింటే బోలెడన్నీ ప్రయోజనాలు పొందుతారని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే ఫైబర్, ప్రోటీన్, కాల్షియం, విటమిన్లు వంటి అనేక ఇతర పోషకాలు శరీరంలోని అనేక సమస్యలను తొలగించడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తాయి. ఫైబర్ అధికంగా ఉండే నల్ల శనగలు నానబెట్టి తినటం వల్ల జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది ప్రేగులు, కడుపులో పేరుకుపోయిన విష వ్యర్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. గ్యాస్, మలబద్ధకం,అ జీర్ణం వంటి జీర్ణ సమస్యలతో బాధపడుతుంటే ప్రతి ఉదయం నానబెట్టిన శనగలు తినడం అలవాటు చేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. నల్ల శనగలలో యాంటీఆక్సిడెంట్లు ఆంథోసైనిన్‌లు, ఫైటోన్యూట్రి యెంట్లు ఉంటాయి.. ఈ లక్షణాలు రక్త నాళాలను బలంగా, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. దీనితో పాటు, ఇందులో మెగ్నీషియం, ఫోలేట్ కూడా ఉంటాయి. ఇవి అనేక గుండె సంబంధిత వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి. ప్రతిరోజు ఉదయం నానబెట్టిన శనగలు తింటే, ఎక్కువసేపు ఆకలి వేయదు. ఎందుకంటే ఇందులో ప్రోటీన్, ఫైబర్ అధికంగా ఉంటాయి. కాబట్టి, నానబెట్టిన శనగలు తినటం వల్ల చాలా సేపు నిండినట్లు అనిపిస్తుంది. దీంతో మీరు అతిగా తినడం కూడా ఉంటారు. నానబెట్టిన శనగలు తింటే కంటి ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుంది. ఎందుకంటే ఇందులో బీటా కెరోటిన్ ఉంటుంది. ఈ మూలకం కంటి కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది. దీని రోజువారీ వినియోగం కంటి చూపును కూడా మెరుగుపరుస్తుంది. ఒక గ్రాము శనగలలో ఐరన్ పరిమాణం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తహీనత సమస్య నుండి మిమ్మల్ని కాపాడుతుంది. ఇనుము ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని పెంచుతుంది. తద్వారా హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. రక్తహీనతను తొలగిస్తుంది.

# రోజుకి రెండు ఖర్జూరాలు తింటే?



డ్రై ఫ్రూట్స్‌లో ఖర్జూరానికి ప్రత్యేక స్థానం ఉంది. ఎందుకంటే.. ఈ ఖర్జూరాల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.. ఖర్జూరాలు కమ్మటి రుచితో పాటు ఎన్నో లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఎప్పుడైనా శక్తి కోల్పోయినట్లు, నీరసంగా అనిపిస్తే ఒక్క ఖర్జూరం తిన్నా.. వెంటనే ఎనర్జీ వచ్చిన అనుభూతి కలుగుతుంది. ప్రతిరోజూ రెండు ఖర్జూరాలు తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని వైద్య నిపుణులు అంటున్నారు. ఖర్జూరంలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అవి ముఖ్యంగా ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం మరియు విటమిన్ %దీ%6 లలో సమృద్ధిగా ఉంటాయి. ఇందులో కొలెస్ట్రాల్, యాంటీ ఆక్సిడెంట్స్, ఫినాలిక్ యాసిడ్ చాలా తక్కువ. కెరోటినాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్ ఎక్కువగా ఉండడం వల్ల ఇది ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి, హృదయ నాళ వాపుని తగ్గిస్తుంది. ప్రతిరోజూ రెండు ఖర్జూరాలు తినడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. రోజూ ఖర్జూరం తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇందులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది ప్రేగు కదలికలని సులభం చేస్తుంది. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది. జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి చాలా మంచిది. కరిగే ఫైబర్ ఇందులో ఉండడం వల్ల కడుపులో మంచి బ్యాక్టీరియాని పెంచుతుంది. ఆరోగ్యకరమైన గట్ సూక్ష్మజీవులని నిర్వహిస్తుంది. రోజుకి రెండు ఖర్జూరాలను తినటం వల్ల అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఖర్జూరం తినటం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్లు మీ కణాలను ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. అంజీరా, బాదం వంటి ఇతర పండ్లతో పోలిస్తే, ఖర్జూరంలో అధిక యాంటీఆక్సిడెంట్ కంటెంట్ ఉంటుంది. రోజూ ఖర్జూరం తీసుకుంటే రక్తహీనత తగ్గుతుంది. ఖర్జూరాలని రోజూ తీసుకుంటే ఐరన్ కంటెంట్ పెరిగి రక్తహీనతని దూరం చేస్తాయి. కానీ, ఇతర ఆహారాలతో పోలిస్తే, ఖర్జూరాలు తక్కువ గ్లైసెమిక్ సూచికని కలిగి ఉంటాయి. రక్తంలో చక్కెర స్థాయిలు చాలా నెమ్మదిగా పెరుగుతాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులు కూడా దీన్ని తక్కువ పరిమాణంలోనే తీసుకోవచ్చు అంటున్నారు నిపుణులు. మెదడు పనితీరును మెరుగుపరచడంలో రోజూ ఖర్జూరం తినడం ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని వైద్యులు అంటున్నారు.

# పుచ్చకాయ తినడం వల్ల రక్తంలో షుగర్ లెవల్ పెరుగుతుందా?



పుచ్చపండు.. దీనిని ప్రతి ఒక్కరు ఇష్టపడతారు. ఇందులో నీటి శాతం అధికంగా ఉంటుంది. సమ్మర్ సీజన్‌లో ప్రతి ఒక్కరికి ఎంతో మంచిది. అయితే డయాబెటిస్ ఉన్నవారు ఈ పండును తినవచ్చా? ఒక వేళ తింటే రక్తంలో షుగర్ లెవల్స్ పెరుగుతా యా?

మధుమేహ వ్యాధిగ్రస్తులు తీపి పదార్థాలు తినకూడదని అందరికీ తెలుసు. ఎందుకంటే అవి చక్కెర స్థాయిలను పెంచుతాయి. అటువంటి పరిస్థితిలో మధుమేహంలో అనేక పండ్లు తినొద్దని వైద్యులు చెబుతుంటారు. ఎందుకంటే వాటిలో చక్కెర స్థాయిలను పెంచే సహజ చక్కెర ఫ్రక్టోజ్ ఉంటుంది. వేసవిలో శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో ప్రసిద్ధి చెందిన పుచ్చకాయను మధుమేహ వ్యాధిగ్రస్తులు తినాలా వద్దా అనే దానిపై చాలా గందరగోళం చాలా మందిలో ఉంటుంది. ఇక్కడ మీరు డయాబెటిస్‌లో పుచ్చకాయ వల్ల కలిగే ప్రయోజనాలు, హాని గురించి తెలుసుకోవచ్చు. అలాగే దానిని సరిగ్గా ఎలా తినాలో కూడా తెలుసుకోండి. సమతుల్య ఆహారంలో భాగంగా పుచ్చకాయ తీసుకుంటే చక్కెర స్థాయిలపై ఎటువంటి ప్రతికూల ప్రభావం ఉండదంటున్నారు నిపుణులు. డయాబెటిస్ ఉన్న రోగులలో గుండె జబ్బులు చాలా సాధారణం. నియంత్రిత పరిమాణంలో పుచ్చకాయ తినడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. పుచ్చకాయకు ఎరుపు రంగును ఇచ్చే లైకోపీన్ అనే భాగం శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ప్రకారం, లైకోపీన్ హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి పనిచేస్తుంది.

# బిజినెస్

## టాటా కెమికల్స్‌కు చంద్రశేఖరన్ రాజీనామా?




టాటా కెమికల్స్ బోర్డు నుంచి వైదొలగుతున్న ఎన్ చంద్రశేఖరన్ అనేక విషయాల్లో చరిత్ర సృష్టించారు. టాటా సన్స్ ఛైర్మన్‌గా ఆయన కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. టాటా కుటుంబం వెలుపలి వ్యక్తి టాటా సన్స్ ఛైర్మన్ కావడం ఇదే తొలిసారి. టాటా సన్స్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ టాటా కెమికల్స్ బోర్డు డైరెక్టర్, ఛైర్మన్ పదవి నుంచి వైదొలిగారు. ఆయన మే 29న ఆ పదవి నుంచి వైదొలగనున్నారు. తన ఇతర బాధ్యతలను పేర్కొంటూ చంద్రశేఖరన్ టాటా కెమికల్స్‌లో ఉన్నత పదవికి రాజీనామా చేశారు. కంపెనీ డైరెక్టర్ల బోర్డు ఆయన రాజీనామాను ధృవీకరించింది. "నా ప్రస్తుత, భవిష్యత్తు బాధ్యతలను దృష్టిలో ఉంచుకుని బోర్డు నుండి వైదొలగాలని నిర్ణయించుకున్నాను." టాటా కెమికల్స్ బోర్డు ఛైర్మన్‌గా నియమితుడవడం నా అదృష్టం. "నా పదవీకాలంలో నాకు లభించిన మద్దతు, భాగస్వామ్యానికి నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను" అని ఎన్ చంద్రశేఖరన్ బోర్డుకు రాసిన లేఖలో పేర్కొన్నారు. ఎన్ చంద్రశేఖరన్ రాజీనామా చేయడంతో టాటా కెమికల్స్ కొత్త ఛైర్మన్‌గా ఎస్ పద్మనాభన్ నియమితులయ్యారు. మే 29 చంద్రశేఖరన్ చివరి పని దినం. మే 30 నుండి కొత్త ఛైర్మన్‌గా ఎస్. పద్మనాభన్ బాధ్యతలు స్వీకరిస్తారు. ప్రస్తుతం టాటా కెమికల్స్ డైరెక్టర్ల బోర్డు సభ్యుడిగా ఉన్న ఎస్. పద్మనాభన్ మే 30న బోర్డు ఛైర్మన్ అవుతారు. ఆయన టాటా కెమికల్స్ ఛైర్మన్ అవుతారు. మే 28 నుండి అమల్లోకి వచ్చేలా మోదన్ సాహా నియామకాన్ని కంపెనీ ఆమోదించింది. టాటా కెమికల్స్ బోర్డు నుంచి వైదొలగుతున్న ఎన్ చంద్రశేఖరన్ అనేక విషయాల్లో చరిత్ర సృష్టించారు. టాటా సన్స్ ఛైర్మన్‌గా ఆయన కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. టాటా కుటుంబం వెలుపలి వ్యక్తి టాటా సన్స్ చైర్మన్ కావడం ఇదే తొలిసారి. టాటా సన్స్ అనేది టాటా గ్రూప్ నియంత్రణ సంస్థ. ఇది చాలా విస్తృతమైన వ్యాపారాలను కలిగి ఉంది. దీని అర్థం ఎన్ చంద్రశేఖరన్ మొత్తం టాటా గ్రూప్ కంపెనీలను నిర్వహించే స్థితిలో ఉన్నాడు. ఆయన 2017 నుండి ఆ ముఖ్యమైన పదవిలో ఉండటం నిజంగా గొప్ప విషయం.

## బిఎఎస్‌ఎఫ్ నుంచి రెండు కీటకనాశిని ఉత్పత్తులు




వ్యవసాయోత్పత్తుల గ్లోబల్ కంపెనీ బిఎఎస్‌ఎఫ్ కొత్తగా మేక్ ఇన్ ఇండియా రెండు కీటకనాశిని ఉత్పత్తులు వలెక్సియో, మిబెల్యాలను ఆవిష్కరించింది. బుధవారం హైదరాబాద్‌లో వీటిని బిఎఎస్‌ఎఫ్ అగ్రికల్చర్ సొల్యూషన్స్ గ్లోబల్ ప్రతినిదులు మార్కో గ్రోజ్డనోవిక్, అలెగ్జాండర్ గెర్డింగ్, మైఖెల్ హెయిన్, సిమోన్ బర్గ్, బిఎఎస్‌ఎఫ్ ఇండియా బిజినెస్ డైరెక్టర్ గిరిధర్ రనువా మార్కెట్లోకి విడుదల చేసింది. ఈ సందర్భంగా గిరిధర్ మాట్లాడుతూ.. ఇవి భారతీయ వరి రైతులకు మెరుగైన, అత్యధిక నాణ్యమైన దిగుబడులు సాధించడానికి మద్దతును అందిస్తాయన్నారు. వాలెక్సియో కీటకనాశనిని ప్రపంచంలోనే తొలిసారి భారతీయ వరి రైతులకు అందిస్తున్నామన్నారు. ఇది వరిలో దోమ పోటును నియంత్రిస్తుందన్నారు. ఎకరాకు సరిపోయే వలెక్సీయో 60మిల్లీలీటర్ల ప్యాక్ ధరను రూ.1755గా, 120ఎంఎల్ మిబెల్యా ధరను రూ.1,092గా నిర్ణయించామన్నారు. ఇవి జూన్ నుంచి మార్కెట్లో అందుబాటులోకి వస్తాయన్నారు. బిఎఎస్‌ఎఫ్ ఇండియా నుంచి బిఎఎస్‌ఎఫ్ అగ్రికల్చర్ సొల్యూషన్స్‌ను సంలీనం చేసి.. ఆ సంస్థను వచ్చే రెండేళ్లలో ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)కు తీసుకురానున్నామన్నారు.

# బయటపడ్డ వెయ్యి టన్నుల బంగారం



చైనా నక్క తోకను గట్టిగా తొక్కేసినట్లుంది. లేకపోతే.. 1000 టన్నుల బంగారు ఖనిజం లభించడం అంటే మాటలా? చైనాలో మరో భారీ బంగారు గని బయటపడటం ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారింది. చైనా హునాన్ ప్రావిన్స్‌లోని పింగ్జియాంగ్ కౌంటీలో ఈ భారీ బంగారు గని ఉన్నట్టు హునాన్ ప్రావిన్స్ జియోలాజికల్ బ్యూరో ప్రకటించింది. చైనా నక్క తోకను గట్టిగా తొక్కేసినట్లుంది. లేకపోతే.. 1000 టన్నుల బంగారు ఖనిజం లభించడం అంటే మాటలా? చైనాలో మరో భారీ బంగారు గని బయటపడటం ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారింది.

చైనా హునాన్ ప్రావిన్స్‌లోని పింగ్జియాంగ్ కౌంటీలో ఈ భారీ బంగారు గని ఉన్నట్టు హునాన్ ప్రావిన్స్ జియోలాజికల్ బ్యూరో ప్రకటించింది. ఇప్పటికే ప్రపంచంలో అతిపెద్ద గోల్డ్?సరఫరాదారుగా ఉన్న చైనాకు మరో జాక్?పాట్ తగిలినట్లైంది. భూమి లోపల 2 కిలోమీటర్ల లోతులో దీన్ని గుర్తించారు. డ్రిల్?చేసిన అనేక రాళ్లను పరిశీలిస్తే బంగారం ఆనవాళ్లు ఉన్నట్లు తేలింది. ఒకే చోట 1000 టన్నులు ఉందని చెబుతున్నారు. పైగా.. ఈ బంగారం ప్యూర్ క్వాలిటీతో ఉంది అంటున్నారు. ఇందులో నిజం ఉండోచ్చు. ఎందుకంటే.. బంగారం మిగతా లోహాలతో కలవదు. విడిగానే ఉంటుంది. అది దాని ప్రత్యేక లక్షణం. అందువల్ల భూమిలో బంగారం దొరికితే, అది ప్యూర్ గానే ఉంటుంది. ఈ బంగారం విలువ రూ.7 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ఇప్పటివరకు అతిపెద్ద బంగారు గని రికార్డు సౌత్?ఆఫ్రికాలోని 'సౌత్? డీప్? మైన్'? పేరు మీద ఉంది. ఈ గనిలో 930 టన్నుల బంగారు నిల్వలు ఉన్నాయి. చైనాలో గుర్తించిన మైన్?ఈ రికార్డును బద్దలుగొట్టింది. ఓ అంచనా ప్రకారం.. 3 కిలోమీటర్ల పరిధిలో ఈ బంగారం ఉందట. ఏ దేశానికైనా బంగారం అతిపెద్ద శక్తిగా పరిగణిస్తారు. ఒక దేశం ఎంత బంగారం కలిగి ఉంటే అంత శక్తివంతంగా ఉంటుంది. ఇప్పటికే చైనా- ప్రపంచంలోనే అతిపెద్ద బంగారం సరఫరాదారు. నిజంగా ఇక్కడ అంచనాలకు అనుగుణంగా బంగారం లభిస్తే.. ప్రపంచం గోల్డ్ మార్కెట్ డ్రాగన్ కంట్రీ శాసించడం ఖాయమని మార్కెట్ నిపుణుల అంచనా. ఈ బంగారు గని ఆ దేశ ఆర్థిక వృద్ధిని పెంచుతుందని అందరూ భావిస్తున్నారు. చైనాలో కనిపించిన ఈ బంగారాన్ని ఎప్పటి లోగా వెలికి తీస్తారో చెప్పలేదు. అయితే.. ఇది అంత ఈజీగా అయ్యే పని మాత్రం కాదు. 2 కిలోమీటర్ల లోతు నుంచి బంగారాన్ని పైకి తేవాలంటే.. సంవత్సరాలు పడుగుతోంది. పైగా భారీ ఖర్చు అవుతోంది.

# పారిశ్రామికోత్పత్తి వెలవెల



దేశ ఆర్థిక వ్యవస్థలో డిమాండ్ సన్నగిల్లుతోంది. ప్రజల ఆదాయాలు తగ్గుముఖం పట్టడం, వ్యయాలు పెరగడంతో ఫలితంగా పారిశ్రామిక ఉత్పత్తి భారీగా పడిపోతోంది. ముఖ్యంగా తయారీ, విద్యుత్, మైనింగ్ రంగాలు పడకేయడంతో ప్రస్తుత ఏడాది ఏప్రిల్‌లో దేశ పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపి) వృద్ధి 2.7 శాతానికి పతనమయ్యింది. ఇది ఎనిమిది నెలల కనిష్ట స్థాయి కావడం ఆందోళనకరం. గతేడాది ఇదే నెలలో ఐఐపి వృద్ధి 5.2 శాతంగా చోటు చేసుకుంది. దీంతో పోల్చితే దాదాపు సగం మేర పతనమయ్యిందని శుక్రవారం కేంద్ర గణంకాల శాఖ (ఎన్‌ఎస్‌ఒ) విడుదల చేసిన అధికారిక గణంకాలు స్పష్టం చేస్తోన్నాయి. ఎన్‌ఎస్‌ఒ రిపోర్ట్ ప్రకారం.. గడిచిన నెలలో తయారీ రంగం వృద్ధి 3.4 శాతానికి పరిమితమయ్యింది. ఈ రంగం 2024 ఇదే నెలలో 4.2 శాతం పెరుగుదలను సాధించింది. ఇదే సమయంలో గనుల రంగం 6.8 శాతం వృద్ధిని సాధించగా.. గడిచిన నెలలో 0.2 శాతానికి క్షీణించింది. మరోవైపు విద్యుత్ రంగం ఉత్పత్తి 1 శాతం మాత్రమే పెరిగింది. గతేడాది ఇదే నెలలో విద్యుత్ రంగం ఏకంగా 10.2 శాతం వృద్ధిని కనబర్చింది. 2025 ఏప్రిల్‌లో మిషనరీ, వాహనాలు, ఫ్యాక్టరీ, ముడి సరుకులు తదితర మూలధన వస్తువుల విభాగం మాత్రం 20.3 శాతం వృద్ధిని కనబర్చింది. గడిచిన నెలలో కాస్మోటిక్స్, ఆహారం, పానియా లు, ఇంధనం, వస్త్రాలు, పాదరక్షలు తదితర కన్స్యూమర్ నాన్ డ్యూరెబుల్ గూడ్స్ ఉత్పత్తి 1.7 శాతానికి పడిపోయింది. ఇలాంటి సాధారణ అవసరాలకు ఉపయోగించే వస్తువులను కూడా ప్రజలు కొనలేని స్థితికి తగ్గిపోతున్నారని స్పష్టం అవుతోంది. 2024 ఇదే నెలలో కన్స్యూమర్ నాన్ డ్యూరెబుల్స్ ఉత్పత్తి వృద్ధి 2.5 శాతంగా ఉంది. ఇదే నెలలో మౌలిక వసతులు, నిర్మాణ రంగం ఉత్పత్తుల వృద్ధి 8.5 శాతంగా ఉండగా.. 2025 ఏప్రిల్‌లో 4 శాతానికి పడిపోయింది. గడిచిన ఫిబ్రవరిలో ముడి చమురు, బొగ్గు, ఇనుము, వ్యవసాయ ఉత్పత్తులు తదితర వాటికి సంబంధించిన ప్రాథమిక వస్తువుల ఉత్పత్తి వృద్ధి 0.4 శాతానికి పడిపోయింది. ఇది అంతకుముందు ఏడాది ఫిబ్రవరిలో 7 శాతంగా నమోదయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రగతికి గీటురాయిగా భావించే పారిశ్రామికోత్పత్తి సూచీ పడిపోవడం.. మరోవైపు అమెరికా వాణిజ్య టారిఫ్ ప్రతికూల పరిణామాలు ఉపాధి, ఆదాయాలను దెబ్బతీయనుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# భారత్‌లో ఆస్ట్రేలియా పర్యటన



ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఆస్ట్రేలియా మహిళా క్రికెట్ జట్టు భారత్‌లో పర్యటించనుంది. ఈ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్‌ను బీసీసీఐ ఇవాళ విడుదల చేసింది. ఈ పర్యటనలో ఆసీస్ మహిళా టీమ్ భారత మహిళల క్రికెట్? జట్టుతో మూడు వన్డేలు ఆడనుంది. సెప్టెంబర్ 14, 17, 20 తేదీల్లో చెన్నై వేదికగా ఈ మ్యాచ్‌లు జరుగనున్నాయి. మధ్యాహ్నం 1:30 గంటలకు ఈ మ్యాచ్‌లు ప్రారంభమవుతాయి.

**ఆస్ట్రేలియా-ఏ, సౌతాఫ్రికా-ఏ జట్లు కూడా..!**

ఆస్ట్రేలియా మహిళా క్రికెట్ జట్టు భారత్‌లో పర్యటిస్తుండగానే ఆ దేశ పురుషుల ఏ టీమ్ కూడా భారత్‌లో పర్యటించనుంది. సెప్టెంబర్ 16- అక్టోబర్ 5 మధ్య తేదీల్లో ఆసీస్-ఏ టీమ్ భారత ఏ జట్టుతో రెండు అనధి?కారిక నాలుగు రోజుల టెస్ట్ మ్యాచ్‌లు, మూడు వన్డేలు ఆడుతుంది. టెస్ట్ మ్యాచ్‌లకు లక్నో ఆతిథ్యమివ్వనుండగా.. వన్డేలు కాన్పూర్‌లో జరుగనున్నాయి.

**భారత్‌లో ఆస్ట్రేలియా-ఏ మెన్స్ టీమ్ షెడ్యూల్..**


తొలి టెస్ట్: సెప్టెంబర్ 16-19 (లక్నో)
రెండో టెస్ట్: సెప్టెంబర్ 23-26 (లక్నో)
తొలి వన్డే: సెప్టెంబర్ 30 (కాన్పూర్)
రెండో వన్డే: అక్టోబర్ 3 (కాన్పూర్)
మూడో వన్డే: అక్టోబర్ 5 (కాన్పూర్)

ఆస్ట్రేలియా ఏ పురుషుల టీమ్ భారత్‌లో పర్యటిస్తుండగానే సౌతాఫ్రికా ఏ పురుషుల ఏ టీమ్ కూడా భారత్‌లో పర్యటిస్తుంది. ఆస్ట్రేలియా ఏ టీమ్ లాగే ఈ జట్టు కూడా భారత్ ఏ జట్టుతో రెండు నాలుగు రోజుల అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లు, మూడు వన్డేలు ఆడుతుంది. టెస్ట్ మ్యాచ్‌లు బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్‌లో జరుగనుండగా.. వన్డేలు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరుగనున్నాయి.

**భారత్‌లో సౌతాఫ్రికా-ఏ మెన్స్ టీమ్ షెడ్యూల్..**

తొలి టెస్ట్: అక్టోబర్ 30-నవంబర్ 2 (బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ గ్రౌండ్)
రెండో టెస్ట్: నవంబర్ 6-9 (బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ గ్రౌండ్)
తొలి వన్డే: నవంబర్ 13 (చిన్నస్వామి స్టేడియం?)
రెండో వన్డే: నవంబర్ 16 (చిన్నస్వామి స్టేడియం?)
మూడో వన్డే: నవంబర్ 19 (చిన్నస్వామి స్టేడియం?)

## చరిత్రకు అడుగు దూరంలో విరాట్ కోహ్లి



ఐపీఎల్-2025 సీజన్ తొలి క్వాలిఫయర్‌లో గురువారం ముల్లాన్‌పూర్ వేదికగా పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి. సమ ఉజ్జీలగా ఉన్న ఈ రెండు జట్ల మధ్య పోరు మరోసారి రసవత్తరంగా సాగే అవకాశం ఉంది. ఇప్పటికే లీగ్ స్టేజిలో ఇరు జట్ల మధ్య జరిగిన రెండు మ్యాచ్‌లు కూడా అభిమానులను మునివేళ్లపై నిల బెట్టాయి. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు అర్హత సాధిస్తోంది. ఇక హైవోల్టేజ్ మ్యాచ్‌కు ముందు ఆర్సీబీ స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లిని పలు అరుదైన రికార్డులు ఊరిస్తున్నాయి.

**చరిత్రకు అడుగు దూరంలో..**

ఈ మ్యాచ్‌లో కోహ్లి మరో 30 పరుగులు చేస్తే పంజాబ్ కింగ్స్‌పై అత్యధిక రన్స్ చేసిన ఆటగాడిగా రికార్డులకెక్కుతాడు. ఇప్పటివరకు పంజాబ్‌పై కోహ్లి 1104 పరుగులు చేశాడు. ప్రస్తుతం ఈ రికార్డు ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ డేవిడ్ వార్నర్ పేరిట ఉంది. వార్నర్ పంజాబ్ కింగ్స్‌పై 1034 పరుగులు చేశాడు. ఒక ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక అర్ధశతకాలు నమోదు చేసిన డేవిడ్ వార్నర్ రికార్డును సమం చేసేందుకు కోహ్లి అడుగుదూరంలో నిలిచాడు. ఈ మ్యాచ్‌లో విరాట్ హాఫ్ సెంచరీ సాధిస్తే వార్నర్ సరసన చేరుతాడు. కోహ్లి ఈ ఏడాది సీజన్‌లో ఇప్పటివరకు ఎనిమిది అర్ధ శతకాలు నమోదు చేశాడు. 2016 ఐపీఎల్ సీజన్‌లో వార్నర్ 9 ఫిఫ్టీలు సాధించాడు. కాగా ఈ ఏడాది సీజన్‌లో విరాట్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. తన అద్భుత ఇన్నింగ్స్‌లతో ఆర్సీబీ విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. కింగ్ కోహ్లి ఇప్పటివరకు 13 మ్యాచ్‌లు ఆడి 602 పరుగులు చేశాడు.

# స్పోర్ట్స్

## పదకొండేళ్ల తర్వాత ప్లేఆఫ్ చేరిన పంజాబ్ కింగ్స్.. ఆ జట్టు రికార్డులు ఎలా ఉన్నాయంటే..?



ఐపీఎల్‌లో భాగంగా రాయల్ చాలెంజర్ బెంగళూరుతో పంజాబ్ కింగ్స్ తలపడనున్నది. చండీగఢ్‌లోని ముల్లాపూర్‌లో నేడు జరిగే ఈ క్వాలిఫయర్-1 మ్యాచ్‌లో విజయం సాధించాలని పంజాబ్ కింగ్స్ జట్టు ఉత్సాహంతో ఉన్నది. ఈ సారి కెప్టెన్‌గా శ్రేయాస్ అయ్యర్, హెడ్‌కోచ్ రికీ పాంటింగ్ బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఇద్దరి నేతృత్వంలో జట్టు సీజన్‌లో ఎవరూ ఊహించని విధంగా అద్భుతంగా రాణించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచి ప్లేఆఫ్స్‌కు చేరింది. పంజాబ్ కింగ్స్ దాదాపు 11 సంవత్సరాల తర్వాత ప్లేఆఫ్‌కు చేరుకుంది. క్వాలిఫయర్-1 మ్యాచ్‌లో గెలిచి నేరుగా ఫైనల్‌కు చేరుకోవాలన్న కసితో ఉన్నది. ఐపీఎల్‌లో ప్లేఆఫ్స్‌లో పంజాబ్ రికార్డులు ఎలా ఉన్నాయో చూద్దాం. పంజాబ్ క్వాలిఫయర్-1లో ఒక్కసారే ఆడింది. ఆడిన ఒకే ఒక మ్యాచ్‌లో ఓడిపోయింది. 2014లో జార్జ్ బెయిలీ నాయకత్వంలో పంజాబ్ జట్టు క్వాలిఫయర్-1లో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో తలపడి.. పరాజయం పాలైంది. ఆ తర్వాత పంజాబ్ జట్టు క్వాలిఫయర్-2 గెలిచి.. ఫైనల్స్‌కు చేరినా.. కప్పు తృటిలో చేజారింది. పంజాబ్ ప్లేఆఫ్స్‌లో ఇప్పటి వరకు మూడు మ్యాచ్‌లు ఆడింది. ఇందులో ఆ జట్టు ఒకసారి మాత్రమే గెలవగలిగింది. మూడింటిలో ఓటమిని చవిచూసింది. 2008, 2014లో జరిగిన ఎలిమినేటర్‌లో పంజాబ్‌ను చెన్నై సూపర్ కింగ్స్ తొమ్మిది వికెట్ల తేడాతో ఓడించింది. తాజాగా పంజాబ్ కింగ్స్ అగ్రస్థానంలో నిలిచి ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. గత సీజన్‌లో కోల్‌కతాకు టైటిల్‌ను సాధించిన అయ్యర్.. ఈ సారి సైతం టైటిల్‌ను సాధించాలని ఉవ్విళ్లూరుతున్నాడు.

**ప్లేఆఫ్స్‌లో రాణించిన సాహా**

ప్లేఆఫ్స్‌లో పంజాబ్ తరపున వృద్ధిమాన్ సాహా అత్యధిక పరుగులు చేశాడు. మూడు ఇన్నింగ్స్‌లలో 156 పరుగులు చేశాడు. ఆ తర్వాత వీరేంద్ర సెహ్వాగ్ 131 పరుగులతో రెండోస్థానంలో నిలిచాడు. మనన్ వోహ్రా 127 పరుగులతో మూడోస్థానంలో కొనసాగుతున్నాడు. ప్లేఆఫ్స్‌లో పంజాబ్ తరపున కరణ్‌వీర్ సింగ్ అత్యధిక వికెట్లు పడగొట్టాడు. మూడు ఇన్నింగ్స్‌లలో ఏడు వికెట్లు పడగొట్టాడు. మిచెల్ జాన్సన్ ఐదు వికెట్లతో రెండవ స్థానంలో, అక్షర్ పటేల్ మూడు వికెట్లతో మూడవ స్థానంలో ఉన్నాడు.

**పంజాబ్ జట్టు..**

శ్రేయాస్ అయ్యర్ (కెప్టెన్), నేహల్ వధేరా, హర్నూర్ సింగ్, ముషీర్ ఖాన్, పీ అవినాష్, ప్రభసిమ్రాన్ సింగ్, విష్ణు వినోద్, జోష్ ఇంగ్లిస్, మార్కస్ స్టోయినిస్, ప్రవీణ్ దూబే, ప్రియాంష్ ఆర్య, అజ్మతుల్లా ఒమర్జాయ్, ఆరోన్ హార్డీ, మార్కో జాన్సెన్, హర్‌ప్రీత్ బ్రార్, సూర్యాంష్ షెడ్జే, శశాంక్ సింగ్, యుజ్వేంద్ర చాహల్, అర్ష్‌దీప్ సింగ్, జేవియర్ బార్ట్‌లెట్, కుల్దీప్ సేన్, విజయ్‌కుమార్ విశాక్, యష్ ఠాకూర్, మిచెల్ ఓవెన్, కైల్ జామిసన్.



# నార్త్ అబ్బాయి, సౌత్ అమ్మాయి ప్రేమ..

## ఇంట్రెస్టింగ్‌గా జాన్వీ కపూర్ 'పరమ్ సుందరి' టీజర్

బాలీవుడ్ నటులు జాన్వీ కపూర్, సిద్ధార్థ్ మల్హోత్రా కలిసి నటించిన రొమాంటిక్ కామెడీ చిత్రం 'పరమ్ సుందరి' ఫస్ట్ లుక్ టీజర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. దినేష్ విజన్ నిర్మిస్తున్న ఈ రొమాంటిక్ కామెడీ చిత్రాన్ని తుషార్ జలోటా ('దాస్వి' ఫేమ్) దర్శకత్వం వహించారు. ఈ చిత్రం నార్త్ ఇండియాకు చెందిన 'పరం' (సిద్ధార్థ్ మల్హోత్రా), సౌత్ ఇండియాకు చెందిన 'సుందరి' (జాన్వీ కపూర్) మధ్య ప్రేమకథగా సాగనుంది. వీరిద్దరి మధ్య సాంస్కృతిక భేదాలు, హాస్యభరితమైన సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ చిత్రంలో రాజీవ్ ఖండేల్వాల్, ఆకాష్ దహియా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'పరమ్ సుందరి' చిత్రం జూలై 25, 2025న థియేటర్లలో విడుదల కానుంది. ఈ టీజర్‌లో కేరళలోని అందమైన బ్యాక్‌వాటర్స్, హౌస్‌బోట్‌ల నేపథ్యం అద్భుతంగా ఉంది. సిద్ధార్థ్, జాన్వీ ఒక బైక్‌పై రొమాన్స్ చేస్తూ కనిపించారు. బ్యాక్‌గ్రౌండ్‌లో సోను నిగమ్ ఆలపించిన మధురమైన పాట హైలైట్‌గా నిలిచింది.



# 20 నిమిషాల పాత్రకి 20కోట్లట..

## పదేళ్ల క్రితం హీరో పాత్రకి అదే పారితోషికం

సినిమా రంగం ఎవరిని ఎప్పుడు నెత్తికి ఎక్కించుకుంటుందో ఎవరిని నేలకేసి కొడుతుందో అంచనా వేయడం అంత సులభం కాదు. అందుకు నిదర్శనంగా మన తెలుగు హీరోను చెప్పొచ్చు. వయసులో ఉన్నప్పుడు ఉరకలేసే ఉత్సాహంతో ఫైట్లూ, డ్యాన్సులూ వేసినా సమకాలికులైన హీరోలపై సాధించలేకపోయిన పైచేయిని..సక్సెస్‌నూ వృద్ధాప్యంలో సాధిస్తూ ఆశ్చర్యపరుస్తున్నాడు బాలకృష్ణ. ఇటవలి కాలంలో సీనియర్ నటుల్లో బాలకృష్ణ అందుకుంటున్న విజయాలు మరెవ్వరికీ సాధ్యం కావడం లేదనేది వాస్తవం. నిజానికి యుక్తవయసులో ఉండగా కూడా బాలయ్య ఇంత సందడి చేయలేదని చెప్పొచ్చు. వయసులో ఉండగా చేయలేకపోయిన యాడ్స్‌లో కూడా ఆయన ఇప్పుడు సత్తా చాటుతుండడం దీనికో నిదర్శనం. ఈ నేపథ్యంలో తాజాగా సినీరంగంలో హల్‌చల్ చేస్తున్న ఒక వార్త మరోసారి బాలకృష్ణ సరికొత్త స్టామినాను చాటి చెబుతోంది. అదేమిటంటే జైలర్ 2 సినిమాలో అతిధి పాత్రలో బాలకృష్ణ కనిపించబోతున్నాడని, అందుకు గాను అత్యధిక పారితోషికం అందుకుంటున్నారని.. కేవలం 20 నిమిషాల నిడివి ఉండే పాత్ర కోసం బాలకృష్ణ ఏకంగా రూ.20కోట్లకు పైనే రెమ్యునరేషన్ ఇవ్వడానికి జైలర్2 నిర్మాతలు ఓకే అన్నారని తెలుస్తోంది. ఈ సమాచారం ఒక్కసారిగా టాక్ ఆఫ్ ద ఇండస్ట్రీగా మారింది. ఒకప్పుడు అంటే దాదాపుగా ఒక పదేళ్ల క్రితం డిక్టేటర్ వంటి సినిమాల్లో నటించే సమయంలో బాలకృష్ణ మొత్తం సినిమాకి తీసుకున్న రెమ్యునరేషన్ కూడా దాదాపుగా అంతే ఉంటుందని సినిమా వర్గాలు చెబుతున్నాయి. ఒక సినిమా మొత్తం కనిపించే హీరోగా పదేళ్ల క్రితం తీసుకున్న పారితోషికాన్ని ఇప్పుడు కేవలం 20 నిమిషాల పాత్ర కోసం తీసుకుంటూ బాలకృష్ణ కొత్త రికార్డ్ సాధించారని చెప్పొచ్చు. మొదటి నుంచీ నిర్మాతలకు అందుబాటులో ఉండే హీరోగా బాలకృష్ణకు పేరుంది. జయాపజయాలతో సంబంధం లేకుండా పారితోషికం రూపంలో నిర్మాతల నెత్తిన భారం మోపే వాడు కాదని అందుకే ఎన్ని ఫ్లాపులొచ్చినా బాలకృష్ణ చేతిలో సినిమాలు లేని పరిస్థితి ఎప్పుడూ లేదని అంటుంటారు. అంతెందుకు ఆయన రెమ్యునరేషన్ అమాంతం పెరిగిన ఈ పదేళ్లలో చూసుకున్నా... బాలకృష్ణ కెరీర్‌లో విజయాలకన్నా అపజయాలే ఎక్కువ.




# నెక్స్ట్ లెవల్‌లో అజిత్‌కుమార్ ఏకే 64

కోలీవుడ్ స్టార్ యాక్టర్ అజిత్‌కుమార్ కు సంబంధించి ఎప్పుడూ ఏదో ఒక అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతూ ఉంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ స్టార్ యాక్టర్ నటిస్తున్న కొత్త ప్రాజెక్టు ఏకే 64 తాజాగా ఈ మూవీపై ఓ ఆసక్తికర వార్త తెరపైకి వచ్చి అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. ఈ చిత్రాన్ని టాలీవుడ్ టాప్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుందని తెలిసిందే. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించబోతున్న ఈ మూవీకి మ్యూజిక్ సెన్సేషన్ జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. తాజా వార్తల ప్రకారం ఏకే 64 ఈ ఏడాది అక్టోబర్‌లో సెట్స్‌పైకి వెళ్లనుంది. 2026 వేసవిలో విడుదల కానుంది. కాగా ఈ సినిమాను అధిక్ రవిచంద్రన్ మరో లెవల్‌కు తీసుకెళ్లేలా తెరకెక్కించబోతున్నాడట. ఈ చిత్రంలో పాపులర్ అందాల భామలు పూజా హెగ్డే, నయనతారను ఫీ మేల్ లీడ్ రోల్ కోసం తీసుకునే విషయాన్ని మేకర్స్ పరిశీలిస్తున్నట్టు ఇండస్ట్రీ సర్కిల్ క్రేజీ టాక్. ఇదే నిజమైతే సిల్వర్ స్క్రీన్‌పై ఈ సారి అజిత్‌కుమార్ ఎలా కనిపించబోతున్నాడని సస్పెన్స్ నెలకొంది. గుడ్ బ్యాడ్ అగ్లీ, విదాముయార్చి సినిమాల తర్వాత అజిత్‌కుమార్ నుంచి రాబోతున్న ప్రాజెక్ట్ కావడంతో ఏకే 64పై అంచనాలు భారీగానే ఉన్నాయి.

# విడుదల తేదీ ప్రకటించిన రవితేజ 'మాస్ జాతర'

మాస్ మహారాజా రవితేజ ఇటీవల కాలంలో సరైన విజయం కోసం ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. 'ధమాకా' తర్వాత ఆయనకు పెద్ద హిట్ దక్కలేదు. గతేడాది విడుదలైన ఈగల్, మిస్టర్ బచ్చన్ చిత్రాలు ఆశించిన విజయాన్ని సాధించలేకపోయాయి. ఈ నేపథ్యంలో, రవితేజ ఎలాగైనా హిట్ కొట్టాలనే కసితో ఉన్నారు. ఈ క్రమంలోనే ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర'. ఈ సినిమాకు భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. రవితేజ సరసన శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. వీరిద్దరూ గతంలో 'ధమాకా'తో ప్రేక్షకులను విశేషంగా అలరించారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'మనదే ఇదంతా' అనే ట్యాగ్ లైన్‌తో వస్తున్న ఈ సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని మేకర్స్ తాజాగా ప్రకటించారు. ఈ సినిమాను వినాయక చవితి కానుకగా.. ఆగష్టు 27న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమాలో రవితేజ క్లాసిక్ పాటలలో ఒకటైన ఇడియట్ సినిమాలోని చూపులతో గుచ్చి గుచ్చి చంపకే పాటను ఇందులో రీమిక్స్ చేస్తున్నట్లు సమాచారం. ఇక టైటిల్‌కు తగినట్లుగానే మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉండబోతుందని చిత్రబృందం వెల్లడించింది. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతాన్నందిస్తున్నారు.



# తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు



తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన గద్దర్ ఫిల్మ్ అవార్డులపై అల్లు అర్జున్ స్పందించారు. పుష్ప 2 చిత్రానికి ఉత్తమ నటుడిగా తనను ఎంపిక చేయడం గౌరవంగా ఉందన్నారు. ఈ గౌరవాన్ని కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. దర్శకుడు సుకుమార్, నిర్మాతలతో పాటు పుష్ప టీమ్ మొత్తానికి ఈ ఘనత దక్కుతుందని చెప్పారు. ఈ అవార్డును తన అభిమానులకు అంకితం చేస్తున్నట్లు అల్లు అర్జున్ ప్రకటించారు. అలాగే జూనియర్ ఎన్టీఆర్ కూడా గద్దర్ అవార్డులపై స్పందించారు. సినిమా వాళ్లకు తెలంగాణ ప్రభుత్వం ఈ ఏడాది నుంచి అవార్డులు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. దేవర చిత్రానికి గాను ఉత్తమ కొరియోగ్రాఫర్‌గా అవార్డు గెలుచుకున్న గణేష్‌తో పాటు విజేతలందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా, 2024 సంవత్సరానికి గాను తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులను గురువారం ప్రకటించింది. మొత్తం 11 కేటగిరీల్లో వీటిని వెల్లడించారు. 2024కు సంబంధించి అన్ని కేటగిరీల్లోనూ అవార్డుల వివరాలను గురువారం జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ వెల్లడించారు. బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో మూడు చిత్రాలకు అవార్డులు ప్రకటించారు. అందులో మొదటి చిత్రం కల్కి , రెండో చిత్రంగా పొట్టేల్, మూడో చిత్రంగా లక్కీ భాస్కర్ ఎంపికైంది. ఇక ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్(పుష్ప 2), ఉత్తమ నటిగా నివేధా థామస్ ( 35 చిన్న కథ కాదు) అవార్డుకు ఎంపికయ్యారు. జూన్ 14న ఈ అవార్డులను అందిస్తారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com